## ఫైబర్‌నెట్ బలోపేతం

- భారత్‌నెట్‌తో అనుసంధానం
- సిఎం చంద్రబాబు

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

# ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 344 | విజయవాడ, మంగళవారం 15 జులై 2025 | 8+8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 15 July 2025 | Rs

మరికొద్ది గంటల్లో భూమిపైకి శుభాంశు శుక్లా బృందం

6



## विशेष गहन पुनरीक्षण 2025

# क्या आप बिहार के मतदाता हैं?

## क्या आप अस्थाई रूप से राज्य से बाहर हैं?

भारत निर्वाचन आयोग Election Commission of India

**अगर आपके पास अभी मोबाइल फोन है, तो आप गणना प्रपत्र तुरंत भर सकते हैं।**

**ऑनलाइन गणना प्रपत्र आसानी से भरें।**

1. "Fill Enumeration Form Online" बटन पर क्लिक करें।
2. मोबाइल नंबर या ईपिक के माध्यम से OTP का प्रयोग कर लॉगिन करें।
3. स्क्रीन पर दिखाई देने वाले फॉर्म में अपनी विवरणी जैसे नाम, जन्मतिथि एवं अन्य जानकारी भरें।
4. एक सादे सफेद कागज़ पर अपने हस्ताक्षर या बाएं हाथ के अंगूठे का निशान बनाएं एवं मोबाइल से उसकी स्पष्ट फोटो खींचकर अपलोड करें।
5. घोषणा (Declaration) पढ़ें और बॉक्स में टिक करें।
6. Preview में सभी जानकारी जांच लें, फिर "Submit Enumeration Form......." बटन पर क्लिक करें।
7. गणना प्रपत्र सफलतापूर्वक जमा होने की सूचना SMS के माध्यम से मिल जाएगी।
8. उसके बाद, अपनी फोटो और दस्तावेज़ जमा करने के लिए दिए गए लिंक पर क्लिक करें।
9. आवश्यक दस्तावेजों की मोबाइल से फोटो लें और अपलोड करें।
10. आपकी फोटो और दस्तावेज़ भी सफलतापूर्वक जमा हो जाएंगे।

**कृपया QR Code Scan करें।**

https://voters.eci.gov.in/

**ऑफलाइन माध्यम**

अस्थायी रूप से स्थानांतरित (माइग्रेटेड) मौजूदा मतदाता वेबसाइट https://voters.eci.gov.in से पूर्व-भरा हुआ गणना प्रपत्र डाउनलोड कर सकते हैं।

ऐसे मतदाता गणना प्रपत्र को प्रिंट कर हस्ताक्षरित कर सकते हैं और 25 जुलाई 2025 से पहले अपने बीएलओ तक, अपने पारिवारिक सदस्यों के माध्यम से या किसी भी ऑनलाइन माध्यम (जैसे व्हाट्सऐप आदि) द्वारा भेज सकते हैं, ताकि उनका नाम प्रारूप वोटर लिस्ट में सम्मिलित किया जा सके।

CBC 52101/13/0003/2526

- यदि आप आवश्यक दस्तावेज उपलब्ध करा देते हैं तो निर्वाचक निबंधन पदाधिकारी (ERO) को आवेदन को प्रोसेस करने में आसानी रहेगी।
- यदि आप आवश्यक दस्तावेज उपलब्ध नहीं करा पाते हैं तो निर्वाचक निबंधन पदाधिकारी(ERO) द्वारा स्थानीय जाँच या अन्य दस्तावेज के साक्ष्य के आधार पर निर्णय लिया जा सकेगा।
- 2003 की मतदाता सूची दिए गए लिंक https://voters.eci.gov.in/bh_2003_eroll पर उपलब्ध है।

अधिक जानकारी के लिए
हेल्पलाइन नंबर 1950 पर कॉल करें

**मुख्य निर्वाचन पदाधिकारी, बिहार**

बिहार

1950

https://ceoelection.bihar.gov.in | Follow us on: BiharCEO CEOBihar Bihar_CEO | https://voters.eci.gov.in

## నీట్, జెఇఇ ర్యాంకర్లకు మంత్రి లోకేష్ అభినందన

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

నీట్ యుజి, జెఇఇ పరీక్షా ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సత్కరించారు. ఓపెన్ కేటగిరిలో 19వ ర్యాంకు సాధించిన విద్యార్థి డి కార్తీక్ రామ్ కిరిటీ కార్తీక్, 113వ ర్యాంకు సాధించిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్, జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో ఓపెన్ కేటగిరిలో 311వ ర్యాంకు, ఎస్‌సి కేటగిరిలో 2వ ర్యాంకు సాధించిన కంచుమర్తి ప్రణీత్‌ను మంత్రి లోకేష్‌ను సోమవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. మంత్రి ఈ సందర్భంగా వారిని శాలువాతో సోమవారం సత్కరించారు. జీవితం ఒక సవాల్ అని, అధైర్యపడకుండా దానిని స్వీకరించాలని ఈ సందర్భంగా అన్నారు. కలల సాధనకు నిరంతరం శ్రమించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ ఎస్ తిరుమలరావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్‌లకు పిఐసి కమిటీలు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో 351 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్) నాన్ అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి (పిఐసి) కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలు ఎన్నికలు జరిగే వరకూ లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ కొనసాగుతాయని పేర్కొన్నారు.

## వక్ఫ్ ఆస్తుల అద్దె సవరణకు ఆదేశం

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

వక్ఫ్ ఆస్తులకు సంబంధించి అద్దె సవరణను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశించారు. విజయవాడలో వక్ఫ్ బోర్డు కార్యాలయంలో రెంట్ రివ్యూ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. అద్దెలను సవరించేందుకు క్షేత్రస్థాయిలో, సాంకేతికంగా ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని బోర్డు అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బోర్డు సిఇఒ మొహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్‌ఇగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఇ రాధాకృష్ణమూర్తి

## తెలుగు గంగ ప్రాజెక్ట్ ఎస్‌ఇగా రాధాకృష్ణ మూర్తి

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్:**

తెలుగుగంగ, గాలేరు- నగరి ప్రాజెక్టుల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా డి రాధాకృష్ణ మూర్తి సోమవారం తిరుపతిలోని నీటి పారుదల శాఖ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన తెలుగుగంగ ప్రాజెక్ట్‌లో వెంకటగిరిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగోన్నతి జాబితాలో ఉన్న రాధాకృష్ణ మూర్తిని సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జగన్ వల్ల రోడ్డుపైకి రాజకీయాలు

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

మాజీ సిఎం జగన్ దుర్మార్గపు చర్యల వల్ల రాజకీయాలు రోడ్డున పడుతున్నాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వ్యవస్థలూ గాడిన పడ్డాయన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలు వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టాలని పేర్ని నాని చూస్తున్నారని పామర్రు టిడిపి ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజ విమర్శించారు. ఆయన మాటలుపై జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. వైసిపి హయాంలో భ్రష్టుపట్టిన విద్యా వ్యవస్థను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గాడిన పెడుతున్నారని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాన్నింటినీ రాజకీయ పునరావాస కేంద్రాలుగా జగన్ మార్చేశారని విమర్శించారు. ఆగస్టులోపు 16,324 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

## ఎపిటిడిసి హోటళ్ల ప్రైవేటీకరణ వద్దు : సిపిఐ

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

ఎపి పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధీనంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లను ప్రైవేటీకరించే ప్రతిపాదనలు విరమించుకోవాలని సిపిఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సోమవారం లేఖ రాశారు. లాభదాయకంగా నడుస్తున్న విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, నెల్లూరు, తిరుపతి, కడప, కర్నూలు డివిజన్‌లలో కొన్నింటిని ఆపరేషన్ అండ్ మెయింటేనెన్స్ కింద ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఎపిటిడిసిలోని పలు విభాగాల్లో దాదాపు 2 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరిలో అనేక మంది రెండు దశాబ్దాలకు పైగా సేవలందిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటీకరణ ప్రతిపాదన యోచనను కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఫైబర్‌నెట్ బలోపేతం

- భారత్‌నెట్‌తో అనుసంధానం
- సిఎం చంద్రబాబు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఫైబర్‌నెట్ ప్రాజెక్టును గత వైసిపి ప్రభుత్వం సర్వనాశనం చేసిందని, ప్రస్తుతం తిరిగి బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో సోమవారం ఫైబర్‌నెట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందన్నారు. దీంతో ఫైబర్‌నెట్ లక్ష్యం దెబ్బతిందన్నారు. 2019లో 8.70 లక్షల కనెక్షన్లు ఉండగా, వైసిపి ప్రభుత్వ హయాంలో కనెక్షన్ల సంఖ్య 4.50 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. తాము 130 మంది ఉద్యోగులతో సంస్థను నడిపి 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇవ్వగా, వైసిపి ప్రభుత్వ హయాంలో పార్టీ కార్యకర్తల కోసం 130 నుంచి 1350కు ఉద్యోగులను పెంచి దోచుకుందన్నారు. ఫైబర్‌నెట్‌లో నియామకాలపై విచారణ జరిపి అన్ని వివరాలు బయటకు తీసుకురావాలన్నారు. కనెక్షన్ల సంఖ్యను 10 లక్షలకు పెంచాలని అధికారులకు సిఎం సూచించారు.

ఎపి ఫైబర్‌నెట్‌ను భారత్‌నెట్‌కు అనుసంధానం చేయాలన్నారు. 2025 నుంచి 2035 వరకు రూ.1,900 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. చిత్తూరు, విశాఖ జిల్లాల్లోని 1,692 గ్రామ పంచాయతీల ఫైబర్‌నెట్‌వర్క్‌ను లీనియర్ నుంచి రింగ్ ఆర్కిటెక్చర్‌కు కనెక్టివిటీ కల్పిస్తారని, ఇందుకోసం రూ.430 కోట్లు కేంద్రం ఇస్తుందన్నారు. కార్యక్రమాల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఒక ప్రత్యేక వాహక సంస్థ (ఎస్‌పివి) ఏర్పాటు చేయాలని అధికారులకు సిఎం సూచించారు. వర్చువల్ క్లాస్ రూమ్‌వంటి సేవలను తిరిగి ప్రవేశపెట్టాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఫైబర్‌నెట్ వర్క్‌ను బలోపేతం చేయాలన్నారు. ఎపి ఫైబర్‌నెట్, భారత్ నెట్‌వర్క్ నిర్వహణ కోసం ఇపిసి కాంట్రాక్టర్‌ను నియమించాలని నిర్దేశించారు. ఇది ఎబిపి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలన్నారు. ఎపి ఫైబర్‌నెట్ సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాబోయే కేబినెట్ సమావేశంలో సమర్పించాలన్నారు. జూన్ 2024 నుంచి జూన్ 2025 వరకు రూ.192.5 కోట్ల పెట్టుబడి వ్యయం కింద రూ.66.76 కోట్లను నిర్వహణ వ్యయం కింద చెల్లింపులకు విడుదల చేశామని, భారత్ నెట్ ఫేజ్-2లో భాగంగా రూ.67.14 కోట్లు కేంద్రం నిధులు అందాల్సి ఉందని సిఎం తెలిపారు. గ్రామ పంచాయతీలకు నెట్ అనుసంధానంలో రాష్ట్రం దేశం మొత్తమ్మీద ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇప్పటి వరకు 12,946 గ్రామ పంచాయతీల్లో ఫైబర్‌నెట్ సౌకర్యం కల్పించామన్నారు.

# రోడ్డెక్కిన పొగాకు రైతులు

**తక్కువ ధర, నాణ్యత లేదని తిరస్కరించడంతో ఆగ్రహం**

**గడివేముల-నంద్యాల రహదారిపై బైఠాయింపు**

గడివేముల-నంద్యాల రహదారిపై ఆందోళన చేస్తున్న పొగాకు రైతులు

**ప్రజాశక్తి - గడివేముల (నంద్యాల)**

పొగాకు రైతులు రోడ్డెక్కారు. తక్కువ ధరకు కొనుగోలు చేయడం, నాణ్యత లేదనే పేరుతో బేళ్లను తిరస్కరించడంతో రైతులు ఆగ్రహించారు. నంద్యాల జిల్లా గడివేముల మండలం చిందుకూరు గ్రామం వద్ద ఉన్న జిపిఐ కంపెనీ మోసాన్ని నిరసిస్తూ గడివేముల-నంద్యాల ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. రాయలసీమలో మార్క్‌ఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, పొగాకును కొనుగోలు చేయాలని నినదించారు. సుమారు రెండున్నర గంటల పాటు రహదారిపై బైఠాయించడంతో భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మాట్లాడారు. నంద్యాల జిల్లా సంజామల, అవుకు, ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల నుంచి పలువురు రైతులు, కడప జిల్లా పెద్దముడియం మండలం, జమ్మలమడుగు మండలం నుంచి సుమారు 150 మంది రైతులు తమ సరుకును జిపిఐ కంపెనీ వద్దకు సోమవారం తీసుకువచ్చారని తెలిపారు. కంపెనీ వాళ్లు ముందస్తుగా రూ.18 వేలకు ఒప్పందం చేసుకున్నారని, తీరా సరుకును తీసుకువచ్చిన తర్వాత క్వింటాలు రూ. మూడువేల నుంచి నాలుగు వేలు ఇస్తామంటున్నారని తెలిపారు. నాణ్యత లేదనే పేరుతో కొన్ని బేళ్లను తిరస్కరించడంతో కంపెనీ మోసాన్ని నిరసిస్తూ రహదారిపై రైతులు బైఠాయించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నంద్యాల జిల్లాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి, మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆందోళనా స్థలానికి చేరుకుని గడివేముల తహశీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. జిపిఐ కంపెనీ మేనేజర్‌ను పిలిపించి ధర, కొనుగోలు విషయంపై చర్చించడంతో వ్యవహారం సద్దుమణిగింది. క్వింటాలు రూ.నాలుగు వేల నుంచి రూ.ఎనిమిది వేలకు కొనుగోళ్లు ప్రారంభించారు. పొగాకును తిరిగి ఇంటికి తీసుకువెళ్లలేక..తక్కువ ధరకే రైతులు విక్రయించారు. ఆందోళనలో ఆయా గ్రామస్తుల రైతులు పాల్గొన్నారు.

గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు జైలుకు తరలిస్తున్న పోలీసులు

## మాజీ మంత్రి కాకాణికి 14 రోజులు రిమాండ్

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ (తిరుపతి జిల్లా)**

అక్రమ మద్యం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. భారీ బందోబస్తు నడుమ సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు ఆయనను గూడూరు అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. గంటపాటు ఈ కేసుకు సంబంధించి వాదనలు విన్న న్యాయమూర్తి సులోచనారాణి 14 రోజులపాటు రిమాండ్ విధించారు.

కోర్టులో ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీనారాయణ, గోవర్ధన్ రెడ్డి తరపున న్యాయవాదులు రామిరెడ్డి రోజారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి వాదించారు. ఇప్పటికే ఆయనపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు, అక్రమ మైనింగ్ కేసులు ఉండగా నెల్లూరులోని జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. కోర్టులో హాజరుపరిచేందుకు గోవర్ధన్ రెడ్డిని తీసుకురావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్‌ను అమలు చేశారు. కోర్టు ఆవరణలో గోవర్ధన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్సీ మేరిగ మురళి, వైసిపి నాయకులను పోలీసులు కోర్టు బయటనే నిలిపివేశారు. కోర్టు తీర్పు అనంతరం ఆయనను నెల్లూరు జైలుకు తరలించారు.

# అశోక్ గజపతిరాజుకు అరుదైన గౌరవం

- ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా విజయం
- కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం

**ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి**

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి, విజయనగరానికి చెందిన పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం విడుదల చేశారు. అశోక్ గవర్నర్‌గా నియామకం కావడం పట్ల ఆయన అభిమానులు, జిల్లాకు చెందిన ఎంపి, ఎమ్మెల్యేలు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. విజయనగరం మహరాజు పివిజి రాజు కుమారుడైన అశోక్‌గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూళ్లలోనూ, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలోనూ చదువుకున్నారు. తండ్రి వారసత్వంతో జనతా పార్టీలో చేరి 1978లో మొట్టమొదటిసారిగా విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత టిడిపిలో చేరారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోనే పనిచేస్తున్నారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్‌టిఆర్, చంద్రబాబు మంత్రివర్గాల్లో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2014లో టిడిపి తరపున విజయనగరం లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. సిఎం చంద్రబాబుకు ముఖ్య అనుచరుడిగా, సుదీర్ఘకాలంగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో అదితి విజయలక్ష్మి 2024 ఎన్నికల్లో విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

**పదవుల కోసం ఏనాడూ పరితపించలేదు : అశోక్ గజపతిరాజు**



అశోక్ గజపతిరాజు

గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజు సోమవారం సాయంత్రం తన బంగ్లాలో మీడియాతో మాట్లాడారు. తానెప్పుడూ పదవుల కోసం పరితపించలేదన్నారు. పదవులు వచ్చిన తర్వాత బాధ్యతగా పని చేయడమే తన సిద్ధాంతమని చెప్పారు. గవర్నర్‌గా నా పేరును ప్రతిపాదించిన చంద్రబాబుకు, గవర్నర్‌గా ఎంపిక చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. గోవా పర్యాటకంగా బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రమని, స్వాతంత్ర్యం తర్వాత భారత్‌లో చేరిన రాష్ట్రాల్లో గోవా ఒకటని చెప్పారు.

రాజ్యాంగం ప్రకారమే ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. తెలుగువాడిగా నాపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రత్యక్ష రాజకీయాల్లో రిటైర్మెంట్ తీసుకున్నానని, ఎక్కడికి వెళ్లినా, ఎంతఎత్తుకు ఎదిగినా విజయనగరం పట్టణాన్ని మర్చిపోనని అన్నారు.

**రాష్ట్ర ప్రజలకు గర్వకారణం : చంద్రబాబు**

గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియామకం కావడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆయనకు అభినందనలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. ఆయనకు ఈ గౌరవం అందించిన రాష్ట్రపతికి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని, రాజ్యాంగం, చట్టాలు, వ్యవస్థలు కొందరి ప్రయోజనాలకే పనిచేస్తున్నాయని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. కూటమి పాలనలో మెజారిటీ ప్రజలకు అన్యాయం జరుగుతోందని, ప్రతిపక్షపార్టీల హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. నిరసన తెలిపే హక్కునూ లేకుండా చేస్తున్నారని, హింసతోనే కూటమి పాలన మొదలైందని విమర్శించారు. కృష్ణా జిల్లా జెడ్‌పి ఛైర్‌పర్సన్ హారికపై దాడి అన్యాయమని, దాడి జరుగుతుంటే పోలీసులు చోద్యం చూస్తూ ఉన్నారని, అయినా వైసిపి కార్యకర్తలు సంయమనం కోల్పోలేదని పేర్కొన్నారు.

అంగళ్ల తరహాలో చంద్రబాబులా రెచ్చగొట్టలేదన్నారు. జరుగుతున్న ఘటనలు, పరిణామాలకు ముఖ్యమంత్రి చంద్రబాబే జవాబుదారీ అని, ప్రస్తుతం పెట్టిన కేసులన్నీ తిరగదోడతామని తెలిపారు. దీనిలో ఎవరినీ వదిలేది లేదని, అధికారులు కూడా దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జగన్ పర్యటనలు జరుపుతున్నారని, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సందర్భంగా ఉప్పాల హారిక, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై దాడికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. నిందితులు టిడిపి వాళ్లయితే కేసులు మాఫీ చేస్తున్నారని వైసిపి లీగల్‌సెల్ అధ్యక్షులు ఎం మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకులపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

**న్యాయ పోరాటం చేస్తాం : పేర్ని**

రాష్ట్ర చరిత్రలో ఇలాంటి ప్రభుత్వాన్ని చూడలేదని, జడ్‌పి ఛైర్‌పర్సన్‌పై దాడిచేసి తిరిగి వారిపైనే కేసులు పెట్టారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. పోలీసులు, ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామన్నారు. మందు, గంజాయి తాగి వారిని ఉసిగొల్పారని, హారికపై దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అబద్ధాలు, మోసం, వంచన చేసి చంద్రబాబు ఓట్లు వేయించుకున్నారని మాజీ మంత్రి నారాయణస్వామి విమర్శించారు.

# హిసార్- తిరుపతి రైలులో మంటలు

- ఖాళీ బూడిదైన జనరల్ బోగి
- ఫైరింజన్ ఆలస్యంతో రాయలసీమ ఎక్స్‌ప్రెస్ జనరేటర్ బోగీకీమంటలు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన రైల్వే ఉన్నతాధికారులు
- అగ్నిప్రమాదంపై ఆరా తీసిన సిఎం, డిప్యూటీ సిఎం

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక శాఖ అధికారులు

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్**

హిసార్- తిరుపతి ఖాళీ జనరల్ బోగీలో సోమవారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఒక బోగి పూర్తిగా ఖాళీ బూడిద కాగా పక్కనే ఉన్న మరో రైలు బోగి స్వల్పంగా దగ్ధమైంది. ఖాళీ బోగీలు కావడంతో పెనుప్రమాదం తప్పింది. విషయం తెలిసిన వెంటనే తిరుపతి రైల్వేస్టేషన్ లైజాన్ అధికారి కుప్పాల సత్యనారాయణ, స్టేషన్ మేనేజర్ చిన్నపరెడ్డి, రైల్వే పోలీసులతోపాటు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మూడు గంటలపాటు శ్రమించి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. రైల్వేశాఖ హర్యానా రాష్ట్రం హిసార్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. హిసార్- తిరుపతి (04717) రైలు ఈనెల ఎనిమిది నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రతి సోమవారం ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు సోమవారం హిసార్ నుంచి తిరుపతి రైల్వేస్టేషన్‌కు ఉదయం 11:30 గంటలకు చేరుకుంది. ప్రయాణికులను దింపిన తర్వాత చింతల చేను సమీపంలోని రైల్వే యార్డు వద్ద ఉంచారు. తిరిగి సోమవారం రాత్రి 11:30 గంటలకు తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి హిసార్‌కు బయలుదేరాల్సి ఉంది. అయితే మధ్యాహ్నం 1.20 గంటలకు ఆఖరి బోగీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్థానికులు రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య ఆధ్వర్యంలో దాదాపు మూడు గంటలసేపు శ్రమించి మంటలను అదుపు చేశారు. అయితే ఫైర్ ఇంజన్ రావడం ఆలస్యం కావడంతో ఆ పక్కనే ఆగి ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు జనరేటర్ బోగీకి మంటలు వ్యాపించాయి. మిగిలిన బోగీలకు మంటలు వ్యాపించకుండా బోగీలను వేరు చేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇదే సమయంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అంతరాయం లేకుండా పక్కనున్న ట్రాక్‌పై పంపించారు. ఈ ప్రమాదంలో రైల్వే శాఖకు కోటి రూపాయలు మేర ఆస్తి నష్టం సంభవించినట్లు రైల్వే సేఫ్టీ అధికారులు అంచనా వేసి రైల్వే బోర్డుకు నివేదిక పంపారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఫోన్‌లో రైల్వే అధికారులను ఆరా తీశారు. రైలు దగ్ధం కావడానికి కారణాలపై రైల్వే సేఫ్టీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కరెంట్ షాట్ సర్క్యూట్ వల్ల జరిగిందా? లేదా మరేమైనా కారణాలు ఉన్నాయా అనే వివరాలపై ఆరా తీస్తున్నారు.

కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, ప్రజాసంఘాల నాయకులు

## కరేడు గ్రామసభ తీర్మానాన్ని అమలు చేయాలి

- కందుకూరు సబ్ కలెక్టరేట్ ఎదుట ఇండోసోల్ బాధితుల ధర్నా

**ప్రజాశక్తి-కందుకూరు (నెల్లూరు)**

కరేడు గ్రామసభ తీర్మానాన్ని గౌరవించి ఇండోసోల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా కందుకూర్ సబ్ కలెక్టరేట్ ఎదుట రైతు, వ్యవసాయ కార్మిక, రైతు కూలీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. 'ఇండోసోల్ మా కొద్దు - పంట పొలాలే మాకు ముద్దు' అంటూ ముక్త కంఠంతో నినదించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఎపి రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కరేడు గ్రామసభలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 85 శాతం ప్రజలు ఇండోసోల్‌కు భూములిచ్చేందుకు వ్యతిరేకించారన్నారు. ప్రజలందరూ ఇండోసోల్‌ను వ్యతిరేకిస్తుంటే ప్రభుత్వం మాత్రం మొండిగా భూములు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ మాట్లాడుతూ.. కరేడు ప్రజలకు మద్దతుగా సిపిఐ పోరాడుతుందని హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్‌ఎ గౌస్‌బాషా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ధర్నాలో సిఐటియు, ఐద్వా, ఐఎఫ్‌టియు, ఎఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు కూలీ సంఘం నాయకులు మాట్లాడారు. అనంతరం సబ్ కలెక్టర్ శ్రీపూజకు వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ...కరేడు గ్రామసభలో ప్రజలు తెలియజేసిన అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. ప్రభుత్వంతో చర్చించిన తర్వాత ఆ విషయాలను ప్రజలు, ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ మోహన్, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎల్ రాజశేఖర్, సామాజికవేత్త పాలేటి కోటేశ్వరరావు, సిపిఐ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ఐఎఫ్‌టియు, రైతు కూలీ సంఘం నాయకులు, కరేడు గ్రామస్తులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల సమ్మెకు
## పలు ప్రజా సంఘాల మద్దతు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు న్యాయసమ్మతమైన ఆందోళనకు ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య (ఎపియుసిఎఫ్) పూర్తి మద్దతు తెలుపుతుందని సమాఖ్య కన్వీనర్ సిహెచ్ బాబూరావు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు వేతనాల పెంపు, ఇతర న్యాయ సమ్మతమైన సమస్యలపై గత కొద్ది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారని తెలిపారు. సమ్మె వల్ల పలు పట్టణాలు, నగరాల్లో నీటి సరఫరా, వీధి దీపాలు, డ్రెయినేజీ ఇతర అత్యవసర పౌర సేవలకు అంతరాయం ఏర్పడిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి స్థితిలో మున్సిపల్ మంత్రి, ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించడం సరికాదన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని కార్మికుల న్యాయసమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని కోరారు. నిలిచిన పౌర సేవలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**'మున్సిపల్' సమ్మెకు అంగన్వాడీ యూనియన్ మద్దతు**

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెకు ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దతు తెలుపుతుందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి నుంచి కార్మికులు సమ్మె చేస్తున్నారని, ఇప్పటి వరకూ ప్రభుత్వానికి చలనం లేకపోవడం దుర్మార్గమన్నారు.

## గుండెపోటుతో హెచ్‌ఎం మృతి

- వరుస సమావేశాలతో పెరిగిన ఒత్తిడి
- శిక్షణ ఇస్తుండగానే కుప్పకూలిన వైనం

**ప్రజాశక్తి- నల్లజర్ల (తూర్పుగోదావరి)**

మూర్తి రాజు (ఫైల్ ఫొటో)

పని ఒత్తిడి తట్టుకోలేక ఉపాధ్యాయుడు గుండెపోటుకు గురై మృతి చెందారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ప్రకాష్‌రావుపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. ఉపాధ్యాయుల కథనం ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం అరట్లకట్ల ఉన్నత పాఠశాలలో గ్రేడ్-2 ప్రధాన ఉపాధ్యాయునిగా ఎస్‌విఆర్.మూర్తిరాజు పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన మెగా పేరెంట్స్ డే నిర్వహణకు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన హెచ్‌ఎంలకు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ప్రకాష్‌రావుపాలెంలోని వైస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై సోమవారం నుంచి నాలుగు రోజులపాటు శిక్షణ ఇస్తున్నారు. దీనికి మూర్తిరాజు రిసోర్స్ పర్సన్‌గా హాజరవ్వాలని ఆయనకు ఆదేశాలందాయి. తనకు ఈ కార్యక్రమం నుంచి మినహాయింపు ఇవ్వాలని అధికారులను కోరినా అనుమతి ఇవ్వలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యారు. శిక్షణ ఇస్తుండగానే గుండెపోటుకు గురై కుప్పకూలారు. సహచరులు ఆయన ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే మూర్తిరాజు మృతి చెందారు.

**ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగదు పిడిఎఫ్ ఎంఎల్‌సి గోపిమూర్తి**

ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలపై తీవ్ర పని ఒత్తిడి పెరిగిందని, ఇది తగదని పిడిఎఫ్ ఎంఎల్‌సి గోపి మూర్తి అన్నారు. హెచ్‌ఎం మూర్తి రాజు మృతిపై ఆయన స్పందించారు. ఒత్తిడి వల్లే మూర్తిరాజు మృతి చెందినట్టు స్పష్టమవుతోందన్నారు. బోధనేతర పనుల వల్ల ఉపాధ్యాయులపై పనిభారం పెరుగుతోందని తెలిపారు. వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. మూర్తిరాజు మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఇద్దరు విద్యార్థుల మధ్య కొట్లాట

- తొమ్మిదో తరగతి విద్యార్థి మృతి

**ప్రజాశక్తి- బొబ్బిలి (విజయనగరం జిల్లా)**



విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణంలో ఇద్దరు విద్యార్థులు కొట్టుకోవడంతో తొమ్మిదో తరగతి విద్యార్థి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... బొబ్బిలిలోని రావువారి వీధికి చెందిన సుందరాడ సంతోష్ కుమారుడు కార్తికేయ (14) పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు చెందిన కొంతమంది విద్యార్థులు ఆదివారం క్రికెట్ ఆడుతున్న సమయంలో ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం కోట ఆవరణలో కార్తికేయ, మరో విద్యార్థి కొట్టుకోవడంతో కార్తికేయ కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కార్తికేయ తండ్రి సంతోష్ క్షౌర వృత్తిదారుడు. తల్లి విజయ గృహిణి. వీరికి ఇద్దరు పిల్లలు. వారి కుమార్తె కీర్తి 8వ తరగతి చదువుతోంది. కుమారుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

**జడేజా పోరాడినా టీమిండియాకు తప్పని నిరాశ**

- లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓటమి
- 2-1 ఆధిక్యతలో ఇంగ్లండ్

8



PRAJASAKTI Regd.No. 15795/68

# ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 344 | విజయవాడ, మంగళవారం 15 జులై 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday15 July 2025 | Rs


## అటవీ శాఖలో 691 పోస్టుల భర్తీ

- ఎపిపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

అటవీశాఖలో 691 పోస్టులను భర్తీ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) నోటిఫికేషన్ విడుదల చేసింది. 256 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, 435 అసిస్టెంట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఎపిపిఎస్‌సి కార్యదర్శి పి రాజబాబు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రకటించిన పోస్టుల్లో ఒసి, ఎక్స్ సర్వీస్, ఇడబ్ల్యుఎస్ అభ్యర్థులకు కలిపి 40 శాతం, బిసిలకు 35 శాతం, ఎస్‌సి, ఎస్‌టిలకు కలిపి 30 శాతం చొప్పున కేటాయించింది. అభ్యర్థులు ఈ నెల 16 నుంచి ఆగస్టు 5 వరకు కమిషన్ వెబ్‌సైట్ psc.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవచ్చు. పోస్టుల భర్తీకి నిర్వహించే స్క్రీనింగ్, మెయిన్స్ పరీక్షల తేదీలను తరువాత వెల్లడిస్తామని పేర్కొంది.

# జిఎం విత్తనాలు తీసుకోవాల్సిందే

- భారత్‌పై ట్రంప్ తీవ్ర ఒత్తిడి
- టారిఫ్ చర్చల్లో ఇదే ప్రధాన డిమాండ్
- తలొగ్గితే తీవ్ర నష్టమంటున్న నిపుణులు
- ఇప్పటికే సానుకూలంగా స్పందించిందంటూ వార్తలు
- అదే జరిగితే రైతుల మెడపై కత్తి పెట్టడమే
- నేటి నుంచి సంప్రదింపులు ప్రారంభం

**ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్**

జన్యుమార్పిడి (జెనిటిక్ మాడిఫైడ్ (జిఎం)) విత్తనాలను భారత్ తీసుకోవాల్సిందేనని టారిఫ్ చర్చల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. ఈ ఒత్తిడికి కేంద్రం ఇప్పటికే తలొగ్గినట్లు వస్తున్న వార్తలు నిపుణుల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. అదే జరిగితే భారత వ్యవసాయరంగం పెను ప్రమాదంలో పడుతుందని, రైతుల మెడపై కత్తిపెట్టడమేనన్న అభిప్రాయాలు వినపడుతున్నాయి. నేటి (మంగళవారం) నుండి టారిఫ్‌లపై సంప్రదింపుల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ట్రంప్ ఒత్తిళ్లపై ఎటువంటి వైఖరి తీసుకుంటారు? అధికారికంగా కేంద్ర ప్రభుత్వం ఎలా స్పందించనుందన్న అంశాలు కీలకంగా మారాయి.

ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ, పోలాండ్, హంగరీ, భూటాన్, టర్కీ, సౌదీ అరెబియాతో పాటు అనేక యూరప్ దేశాలు జిఎం పంటల సాగు, దిగుమతులను నిషేధించాయి. ఆహారభద్రత, పర్యావరణ రక్షణ అంశాలను ఆ దేశాలు ఈ నిషేధానికి కారణంగా చూపాయి. ఈ నేపథ్యంలో తాత్కాలిక వాణిజ్య ఒప్పందం పేరిట జరుగుతున్న చర్చల ప్రక్రియలో అమెరికా జిఎం విత్తనాల అంశాన్ని ముందుకు తేనుందని సమాచారం. బహుళజాతి కంపెనీలు మనదేశంలో ఉన్న విస్తారమైన మార్కెటింగ్ అవకాశాలపై కన్ను వేయడమే దీనికి కారణమని చెబుతున్నారు. పేరుకి వ్యవసాయం సహా ఫార్మాస్యూటికల్, ఆటోమొబైల్స్, స్టీల్ రంగాల సుంకాలపై చర్చలని చెబుతున్నప్పటికీ భారత వ్యవసాయరంగంపైనే అమెరికా దృష్టి కేంద్రీకరించి ఉందని, దానిలో భాగంగానే మొక్కజొన్న, సోయాబీన్, గోధుమలు లాంటి జిఎం విత్తనాలను, పంటలను కూడా అనుమతించాలని అమెరికా పట్టుబడుతోంది. ఇప్పటి వరకు ఈ తరహా పంటలను నియంత్రించడంలో భాగంగా జన్యు ఇంజనీరింగ్ మూల్యాంకన కమిటీ (జిఇఎసి) కఠినమైన నిబంధనను అమలు చేస్తోంది. ట్రంప్ ఒత్తిడి నేపథ్యంలో వీటిని సడలించే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి.

**వాషింగ్టన్‌కు చేరిన భారత బృందం**

భారత-అమెరికా వాణిజ్య ఒప్పందం కోసం భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ బృందం సోమవారం వాషింగ్టన్ చేరుకుంది. డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల గడువు ఆగస్టు 1 సమీపిస్తోండటంతో టారిఫ్‌లపై స్పష్టత కోసం మిగతా 6లో

### రైతులపై తీవ్ర ఆర్థిక భారం..

జిఎం విత్తనాలు బేయర్, కోర్టెవా లాంటి అమెరికా బహుళజాతి కంపెనీల పేటెంట్‌ల కింద ఉంటాయి. ఈ కంపెనీలే విత్తన ధరను నిర్ణయిస్తాయి. అమెరికాలో 2000-2015 మధ్య విత్తన ధరలను ఏకంగా 700 శాతం పెంచాయి. ఇలాంటి చర్యలు భారత్‌లో చిన్న, సన్నకారు రైతుల నడ్డి విరుస్తాయి. ప్రతీ సీజన్‌లో కొత్త విత్తనాలనే కొనవలసి ఉంటుంది. దీంతో రైతులపై భారం పడనుంది. దీనికి ఉదాహరణ బిటి పత్తి విత్తనాలే. రైతులు ఖరీదైన పత్తి విత్తనాలు, పురుగుమందుల కోసం అప్పులు చేసి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్న ఘటనలను ఇప్పటికే చూస్తున్నాము.

### క్రమంగా అమెరికాకు దాసోహం..

జిఎం విత్తనాలు పేటెంట్‌ల ద్వారా అమెరికా కంపెనీల ఆధీనంలో ఉంటాయి. ఇవి భారత రైతుల నుండి విత్తన ధరలు, రాయల్టీల ద్వారా భారీ లాభాలు ఆర్జిస్తాయి. క్రమంగా భారత వ్యవసాయరంగంపైన ఆ కంపెనీలు, వాటి ద్వారా అమెరికా ఆధిపత్యం చెలాయించనుంది. 2024లో భారత్‌కు అమెరికా 1.5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.13వేల కోట్లు) విలువ చేసే వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసింది. జిఎం విత్తనాలకు అనుమతిస్తే ఈ మొత్తం భారీగా పెరగనుంది.

### అమెరికా ప్రధాన డిమాండ్లు..

- భారత్‌లో జిఎం విత్తనాలు, పంటలను అనుమతించాలి.
- యుఎస్ ఆటోమొబైల్, స్టీల్ రంగాలపై టారిఫ్‌లను తగ్గించాలి.
- ఔషధ రంగంలో నియంత్రణలను సరళీకరించాలి.
- బ్రిక్స్ దేశాలపై 10 శాతం అదనపు సుంకం విధింపు
- వాణిజ్య ఒప్పందాలను త్వరగా ఖరారు చేయాలని ఒత్తిడి.
- అమెరికా ఇతర ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని డిమాండ్.

సమావేశంలో మాట్లాడుతున్న బి.వి.రాఘవులు

# ఓటర్ల నమోదు పేరుతో పౌరసత్వ గుర్తింపు

- బిజెపికి అనుకూలంగా ఎన్నికల కమిషన్
- టారిఫ్‌ల పేరుతో అమెరికా ప్రపంచ పెత్తనం
- వ్యతిరేకిస్తేనే మనుగడ సాధ్యం
- విలేకరుల సమావేశంలో బి.వి.రాఘవులు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

బీహార్‌లో ఓటర్ల నమోదు పేరుతో ఎన్నికల కమిషన్ దొడ్డిదారిన పౌరసత్వ గుర్తింపు ప్రక్రియను చేపట్టిందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు విజయవాడ బాలోత్సవ భవన్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తోందని అన్నారు. సుప్రీం కోర్టులో కేసు ఉండగానే ఇతర రాష్ట్రాలకు బీహార్ తరహా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని లేఖలు పంపించిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు. తక్షణం ఇటువంటి చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బీహార్లో తాము చేపట్టిన ఎస్ఐఆర్‌లో నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ ప్రజలు ఉన్నట్లు తేలిందని ఎన్నికల కమిషన్ ప్రకటించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఓటర్ల నమోదు ప్రక్రియకు పరిమితం కాకుండా పౌరసత్వ గుర్తింపు చేపట్టినట్లు ప్రకటనలు చేయడం సరికాదని తెలిపారు. సుప్రీం కోర్టు సూచనలకు అనుగుణంగా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని అన్నారు 28వ తేదీ నాటి విచారణ ఏమవుతుందో తేలకముందే బీహార్ తరహా ఎస్ఐఆర్ చేపట్టాలని అన్ని రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ సూచించడం బిజెపి అనుకూల చర్య తప్ప మరొకటి కాదని చెప్పారు.. ఎన్నికల కమిషన్ హడావుడి రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం లేకుండా చేసే విధంగా ఉందని పేర్కొన్నారు.

**అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం**

మన దేశంపై ఒత్తిడి చేసి తనకు అనుగుణంగా మార్చుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని చెప్పారు. దీనిలో భాగంగానే సుంకాలకు సంబంధించి మరో దఫా చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం జన్యుపరమైన మిగతా 6లో

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు

- 3 రాష్ట్రాలకు గవర్నర్లు నియామకం
- బండారు దత్తాత్రేయకు ఉద్వాసన

అశోక్ గజపతిరాజు, కవిందర్ గుప్తా, ఆషింకుమార్ ఘోష్

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

గోవా గవర్నరుగా టిడిపి నేత పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితులయ్యారు. మూడు రాష్ట్రాలకు గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నరుగా ఆషింకుమార్ ఘోష్, గోవా గవర్నరుగా అశోక్ గజపతిరాజు, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నరుగా కవిందర్ గుప్తాను రాష్ట్రపతి నియమించారు. విజయనగరానికి చెందిన అశోక్ గజపతిరాజు టిడిపిలో ఉన్నారు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా పనిచేశారు. తాజాగా ఆయనను గోవా గవర్నర్‌గా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక హర్యానా గవర్నరుగా ఉన్న బండారు దత్తాత్రేయకు ఉద్వాసన పలికారు. కేంద్ర కార్మికశాఖ మంత్రిగా పని చేసిన ఆయనను తొలుత హిమాచల్‌ప్రదేశ్ గవర్నరుగా నియమించారు. ఆ తరువాత హర్యానా గవర్నరుగా నియమించారు. తాజాగా ఆయన స్థానంలో కొత్త గవర్నరుగా ఆషింకుమార్ ఘోష్‌ను నియమించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఆషింకుమార్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. లడఖ్ లెఫ్టినెంట్ గవర్నరు పదవికి బిడి మిశ్రా (రిటైర్డ్) చేసిన రాజీనామాను రాష్ట్రపతి ముర్ము ఆమోదించారని, ఆయన స్థానంలో కవిందర్ గుప్తాను నియమించినట్లు రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర హోదా, ఇతర రాజ్యాంగ రక్షణలను డిమాండ్ చేస్తూ లడఖ్ అపెక్స్ బాడీ ప్రకటించిన తాజా ఆందోళనల నేపథ్యంలో గుప్తా నియామకం జరిగింది.

రాష్ట్రానికి ప్రథమ పౌరుడిగా భావించే గవర్నరు పదవిని చేపట్టిన వారిలో తెలుగువారు చాలా మందే ఉన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాల రాజ్‌భవన్‌లో తెలుగువారు గవర్నర్లుగా ఆసీనులయ్యారు. అందులో తెలుగు రాష్ట్రాల్లో ముఖ్య మంత్రులుగా చేసిన ప్రముఖులు కూడా ఉన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకూ మొత్తం 20 మంది వివిధ రాష్ట్రాలకు గవర్నర్లుగా పనిచేశారు.

## సీనియర్ నటి సరోజాదేవి కన్నుమూత

**బెంగళూరు :** సీనియర్ నటి, అభినయ సరస్వతి బి.సరోజాదేవి(87) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యతో బాధపడుతున్న ఆమె చికిత్స నిమిత్తం యశ్వంతపుర మణిపాల్ ఆస్పత్రిలో చేరారు. అక్కడ పరిస్థితి విషమించి సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 1938 జనవరి 7వ తేదీన ఆమె బెంగళూరులో జన్మించారు. తండ్రి బైరప్ప పోలీస్ శాఖ ఉద్యోగిగా పని చేసేవారు. తల్లి గృహిణి. తండ్రి ప్రోద్బలంతో డ్యాన్స్ నేరుకున్న ఆమె సినిమాలంటే ఎంతో ఆసక్తి చూపేవారు. కన్నడ చిత్రం 'మహాకవి కాళిదాసు'తో ఆమె నటిగా తెరంగేట్రం చేశారు. తెలుగులో 'పాండురంగ మహత్యం' సరోజాదేవి తొలి చిత్రం. ఎన్‌టిఆర్, ఎఎన్ఆర్, ఎంజిఆర్‌ల వంటి దిగ్గజ నటులతో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. తెలుగు, తమిళ, కన్నడ సినిమాలతో అభిమానులను సొంతం చేసుకొన్నారు.

మరిన్ని జీవిత విశేషాలు 8లో..

# నాణ్యమైన మద్యమే అమ్మండి

- సమీక్షలో చంద్రబాబు ఆదేశం
- నూతన పాలసీతో ఆదాయం పెరిగిందని వెల్లడి
- పర్యాటకం కోసం మైక్రో బ్రూవరీలకు అనుమతి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో నాణ్యమైన మద్యమే అమ్మాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎక్సైజ్ శాఖపై సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నూతన మద్యం పాలసీతో రాష్ట్ర ఆదాయం పెరిగిందని చెప్పారు. గతంలో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ఆదాయాన్ని ప్రస్తుతం రికవరీ చేయగలిగామన్నారు. ప్రజారోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీలేదన్నారు. గతంలో అనామక మద్యం

బ్రాండ్లు విచ్చలవిడిగా అమ్మారని,

నూతన పాలసీ అమలుతో ఆ విక్రయాలు పూర్తిగా తగ్గాయని ఈ సందర్భంగా అధికారులు సిఎంకు వివరించారు. గతంలో మార్కెట్‌లో 68 శాతం మేర అనామక బ్రాండ్లకు చెందిన మద్యమే అందుబాటులో ఉండేదని వారు చెప్పారు. గతంతో పోలిస్తే రూ.10 నుంచి 100 వరకూ ధరలు తగ్గినట్లు సిఎం దృష్టికి తీసుకువెళ్లారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో టాప్ 30 బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. పర్మిట్ రూమ్‌లు లేకపోవడం వల్ల ఎక్కడపడితే అక్కడ మద్యం తాగుతున్నారని, దీని వల్ల ఇది సమస్యలకు కారణమవుతుందని అధికారులు వివరించారు. పర్మిట్ రూములకు అనుమతి ఇచ్చి అక్కడి వరకే అనుమతి ఇస్తే ఫలితముంటుందని తెలిపారు. అనంతరం సిఎం మాట్లాడుతూ పేదల జేబులు కొల్లగొట్టేలా ప్రభుత్వం వ్యవహరించకూడదని అన్నారు.

ఆ ఉద్దేశంతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం ధరలు తగ్గించినట్లు చెప్పారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోనూ మైక్రో బ్రూవరీలను అనుమతించాలని ఆదేశాలు ఇచ్చాచు. ఎక్సైజ్ శాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. డిస్టలరీల నుంచి బేవరేజెస్ కార్పొరేషన్, దుకాణాల వరకూ వాహనాల కదలికలపై రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిపిఎస్ పరికరాలతో మానిటర్ చేయాలన్నారు. ఆన్‌లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని, డిజిటల్ పేమెంట్ల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని పేర్కొన్నారు. డేటా అనలటిక్స్‌తో ఎప్పటికప్పుడు దుకాణాల్లోని స్టాక్స్‌పై అంచనాకు రావాలని పేరొర్కన్నారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోర్టుల రంగంలో పిపిపి

- 2047 నాటికి పది వేల మిలియన్ టన్నుల కార్గో
- బిమ్స్‌టెక్ పోర్ట్సుకాన్‌క్లేవ్‌లో కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్

కాన్‌క్లేవ్‌లో మాట్లాడుతున్న మంత్రి శర్బానంద సోనోవాల్, వేదికపై శాంతను ఠాకూర్ తదితరులు

**ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో**

దేశంలోని మేజర్ పోర్టుల్లో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంతో భవిష్యత్తులో అనేక సంస్కరణలను పోర్టుల రంగంలో తీసుకురానున్నామని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ వెల్లడించారు. సంస్కరణలతో బంగాళాఖాతం తీరం చుట్టూ వాణిజ్య కారిడార్ అభివృద్ధితోపాటు ఈ దేశాల్లో టూరిజం ప్రగతికి, క్రూయిజ్ షిప్‌ల రాకపోకలకు అనువైన వాతావరణం ఏర్పడబోతుందన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ 14 మేజర్ పోర్టుల ద్వారా ప్రస్తుతం ఏటా 1600 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరుగుతోందని, 2047 నాటికి దీన్ని పది వేల మిలియన్ టన్నులకు తీసుకెళ్లనున్నామని తెలిపారు. విశాఖలోని నోవోటల్ హోటల్‌లో బిమ్స్‌టెక్ (బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్) దేశాల కాన్‌క్లేవ్ సోమవారం ప్రారంభమైంది. ఇండియా, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన సోనోవాల్ ఈ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ కాన్‌క్లేవ్‌లో బే ఆఫ్ బెంగాల్ (బంగాళాఖాతం) సముద్ర తీర పరిసర దేశాల వాణిజ్యం అభివృద్ధిపై ప్రధాన చర్చ జరగనుందని తెలిపారు. సముద్రంపై ఆర్థిక సహకారం అందించుకుంటూ, వాణిజ్య అవసరాల్లో వ్యూహాత్మక పాత్రను బిమ్స్‌టెక్ దేశాలు పోషించబోతున్నాయన్నారు. బంగాళాఖాతం అంతటికీ ఈ ఏడు దేశాలకు ఒకే వాణిజ్య కారిడార్ ఉండే విధానాన్ని కేంద్రం తీసుకుందని తెలిపారు. మారిటైం ట్రాన్స్‌పోర్ట్ కో-ఆపరేషన్‌పై ఏడు దేశాల మధ్య వాణిజ్యం బలోపేతానికి సంతకాలు జరిగాయని, త్వరలో అమలవుతాయని తెలిపారు. భారత్ మిషన్ 'క్రూయిజ్ టూరిజాన్ని' ప్రమోట్ చేస్తోందన్నారు. బిమ్స్‌టెక్ దేశాల వాణిజ్యాన్ని సౌత్ ఆసియా, సౌత్ ఈస్ట్ ఆసియాకు సైతం విస్తరించే ప్రణాళిక ఉందన్నారు.

**దక్షిణ, ఆగ్నేయ దేశాల మధ్య పెరగనున్న అనుసంధానం : కేంద్ర మంత్రి శాంతను ఠాకూర్**

కాన్‌క్లేవ్‌లో తొలిరోజు పాల్గొన్న కేంద్ర పోర్టులు, షిప్పింగ్ సహాయ మంత్రి శాంతను ఠాకూర్ మాట్లాడుతూ బిమ్స్‌టెక్ ద్వారా దక్షిణ, ఆగ్నేయ ఆసియాల మధ్య అనుసంధానం పెరగనుందని తెలిపారు. ఇది గ్లోబల్ సప్లయి చైన్‌లను మిగతా 6లో

## ఉక్రెయిన్‌కు పేట్రియాటిక్ క్షిపణులు

- ఉద్రిక్తతలు పెంచనున్న అమెరికా నిర్ణయం

**వాషింగ్టన్ :** ఉక్రెయిన్‌కు శక్తివంతమైన పేట్రీయాటిక్ క్షిపణులు అందిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. సోమవారం నాడు మేరీల్యాండ్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కీవ్‌కి ఆయుధాలు (పేట్రీయాటిక్ క్షిపణులు) పంపిస్తామని స్పష్టంచేశారు. వీటి ఖర్చు యూరోపియన్ యూనియన్ భరిస్తుందని పేర్కొన్నారు. గత కొంతకాలంగా ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఆగ్రహంగా ఉన్నారు. "ఆయన చక్కగా మాట్లాడుతాడు సాయంత్రం అయితే బాంబులు వేస్తాడు. ఆయన ప్రవర్తన నాకు నచ్చట్లేదని " ట్రంప్ వ్యాఖ్యానించారు. కీవ్ పై రష్యా జరిపిన దాడులను ఖండించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో సమావేశం కానున్నారు. ఉక్రెయిన్‌కు ఆయుధాలు నిలిపేస్తామని ప్రకటించిన కొద్ది రోజులకే ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఇది ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచనుంది. ట్రంప్ ఒక వైపు నోబెల్ శాంతి బహుమతికోసం తాపత్రయపడుతూ మరోవైపు ఆయుధాలు సరఫరా చేయడం గమనార్హం.

# రేపు రండి.. చర్చిద్దాం

## తెలుగు రాష్ట్రాల సిఎంలకు జలశక్తి మంత్రిత్వశాఖ లేఖ

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో/న్యూఢిల్లీ బ్యూరో**

నదీ జలాల వివాదాలపై చర్చించేందుకు 16వ తేదీన (బుధవారం) ఢిల్లీకి రావాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించింది. ఈ మేరకు జలశక్తిశాఖ జాయింట్ సెక్రటరీ ప్రదీప్‌కుమార్ అగర్వాల్ పంపిన లేఖ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి అందింది. ఈ లేఖలోనే తెలంగాణ ముఖ్యమంత్రికి కూడా ఆహ్వానం పంపుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలోగా ఎజెండా కూడా పంపాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్రం కోరింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్.పాటిల్ అధ్యక్షతన ఆపెక్స్ కమిటీ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో కృష్ణా, గోదావరి నదీ బేసిన్‌ల వివాదాలను చర్చిస్తామని లేఖలో పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రులతోపాటు అధికారులు ఎవరెవరు వస్తారనే విషయాలను వెంటనే తెలియజేయాలని కోరింది. కృష్ణా నదీ జలాలు, గోదావరిపై బనకచర్ల ప్రాజెక్టు ఆమోదంపై తదితర అంశాలపై ఉభయ రాష్ట్రాల మధ్య చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే నీటి సమస్యను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని తేల్చుకోవాలని కేంద్రం సూచించిందని, సాధ్యం కాకపోతే తామే కూర్చోబెడతామని చెప్పిందని ఇటీవల ప్రజాశక్తి ప్రచురించిన సంగతి తెలిసిందే. అదే అంశాన్ని కేంద్రం సోమవారం స్పష్టం చేసింది. ఇద్దరు ముఖ్యమంత్రులు వస్తే కూర్చుని చర్చిస్తామని కేంద్ర జలశక్తిశాఖ మంత్రి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఢిల్లీలోని శ్రమశక్తి భవన్ మొదటి అంతస్తులో ఈ భేటీ జరగనుంది.


**రోడ్డెక్కిన పొగాకు రైతులు**

- తక్కువ ధర, నాణ్యత లేదని తిరస్కరించడంతో ఆగ్రహం 2

**జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలి : సిపిఎం** 6

సంపాదకీయం

# పూర్తిస్థాయి సమీక్షతోనే..

**దే**శీయ విమానయాన రంగాన్ని ఒక కుదుపు కుదిపిన అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా బోయింగ్ 787 ప్రమాదంపై వెలువడిన ప్రాథమిక నివేదిక ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రమాదం జరిగిన దాదాపు నెల తరువాత వెలువడిన ఈ నివేదికలో పేర్కొన్న అంశాలపై జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భిన్నాభిప్రాయాలు వెలువడుతున్నాయి. విచారణ పూర్తి కాకుండానే నివేదికను బహిర్గతం చేయడం, అందులో పైలట్ల తప్పు ఉందనిపించేలా కొన్ని వ్యాఖ్యలు ఉండటం పట్ల పైలట్ల సంఘం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. వివాదం తీవ్రమౌతుండటంతో ఇదే తుది నివేదిక కాదని, దీని ఆధారంగా ఎటువంటి నిర్ధారణకు రావద్దని, వ్యాఖ్యలు చేయవద్దని పౌర విమానయాన శాఖ కోరింది. గత నెల 12వ తేదీన జరిగిన ఈ ప్రమాదంలో 260 మంది మరణించిన సంగతి తెలిసిందే. దేశీయ విమానయాన చరిత్రలో జరిగిన అతి ఘోర ప్రమాదాల్లో ఒకటిగా ఈ దుర్ఘటన నిలిచింది.

విమానం గాల్లోకి ఎగిరిన కొద్ది నిమిషాల్లోనే ఇంజన్లకు ఇంధన సరఫరా ఒక్కసారిగా ఆగిపోవడం, మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలపై కుప్ప కూలిపోవడం వంటి అంశాలు అత్యంత తీవ్రమైనవని, వీటిని సాధారణ సాంకేతిక లోపాలుగా పరిగణించడానికి ఎమాత్రం వీలులేదని నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ఏర్పాటు చేసిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) ఇచ్చిన ప్రాథమిక నివేదిక ప్రాధాన్యత సంతరించుకుంది. కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైనట్టుగా పేర్కొన్న పైలట్ల సంభాషణ ప్రమాద సమయంలో నెలకొన్న గందరగోళ, భయానక పరిస్థితిని కళ్లకు కడుతోంది. ఈ నివేదికతో ఇంధన కాలుష్యం, పక్షులు ఢీకొనడం వంటి అంశాలు ఈ ప్రమాదానికి కారణం కాదని తేలినట్లు భావిస్తున్నారు. 15 పేజీల ఈ నివేదికలో ఇంజిన్ 1, ఇంజిన్ 2 యొక్క ఇంధన నియంత్రణ స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒక దాని తరువాత ఒకటి 'రన్' నుండి 'కట్‌ఆఫ్' స్థాయికి మారినట్లు (స్విచ్‌లు ఆఫ్ కావడంతో ఇంధన సరఫరా నిలిచిందని) పేర్కొనడం కలకలం రేపుతోంది. '3,505 మీటర్ల పొడవైన రన్‌వే నుండి ఎగరడం ప్రారంభించిన వెంటనే స్విచ్‌లు కట్ ఆఫ్‌కి మారాయి. దీంతో ఇంధన కొరత ఏర్పడింది' అని వివరించారు. ఈ సందర్భంగా పైలట్ల మధ్య చోటుచేసుకున్న సంభాషణను కూడా ప్రస్తావించారు. స్విచ్‌లు ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్ ప్రశ్నిస్తుండగా, మరొకరు తాను ఆపలేదని చెబుతున్న విషయం వాయిస్ రికార్డర్‌లో నమోదైంది. దీని ఆధారంగానే పైలట్లమీద సామాజిక మాధ్యమాల్లోనూ, ఇతరత్రా వస్తున్న ఆరోపణలపై పైలట్ల సంఘం స్పందించాల్సి వచ్చింది. ఇన్వెస్టిగేషన్ బ్యూరోలో పైలట్ల ప్రతినిధులు ఒక్కరు కూడా లేకపోవడాన్ని ఆ సంఘం తప్పు పట్టింది. అదే సమయంలో లాభాలను తమ ఖాతాల్లో వేసుకుని లోపాలను సిబ్బందిపై తోసివేసే పెట్టుబడిదారి వ్యవస్థ సహజ లక్షణాన్ని విస్మరించలేం. నిజానికి నివేదిక ప్రకారమే పైలట్ల సంభాషణ పూర్తిగా రికార్డు కాలేదు. ఇంత భయానక సంక్షోభ సమయంలోనూ ఇంజిన్లను పాక్షికంగా పనిచేసేటట్లు పైలట్లు చేయగలిగారని, అయితే, ఆ వెంటనే 'మే డే' పిలుపు ఇచ్చారని నివేదికలో పేర్కొనడం గమనార్హం. విమాన ఇంధన నాణ్యత, బరువు నిర్దేశించిన పరిమితుల్లోనే ఉన్నాయని పేర్కొనడం, పైలట్లు అనుభవజ్ఞులు కావడంతో ఈ పెను విషాదానికి దారి తీసిన అసలు కారణం ఏమిటో ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ పరిస్థితే దేశీయ విమాన యాన భద్రతా వ్యవస్థలో దాగి ఉన్న లోపాలపై ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతోంది.

అత్యంత సంక్లిష్టమైన రంగాల్లో ఒకటైన విమానయాన రంగంలో ఏర్పడే చిన్న లోపం కూడా ప్రాణాంతకంగా మారుతుంది. ఇలాంటి సమయంలో విచారణ పూర్తికాకముందే పైలట్లపై, సాంకేతిక సిబ్బందిపైనా నిందారోపణలు చేయడం ఏమాత్రం సబబుకాదు. తప్పు వ్యవస్థల వల్ల జరిగిందో, వ్యక్తుల వల్ల జరిగిందో తేల్చాల్సిన బాధ్యత విచారణ సంఘానిది! ఆధునిక విమాన యానం అనేక అంతర్గత సాంకేతిక వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. వీటిలో ఏ చిన్నలోపం ఏర్పడినా అది పెను ప్రమాదానికి దారి తీస్తుంది. తాజా ప్రమాదంలో పైలట్లు చివరి వరకు ప్రమాదాన్ని నివారించడానికి చేసిన కృషిని గమనించాలి. ఈ ఘటనను ఒక పాఠంగా తీసుకుని విమానరంగ భద్రతా ప్రమాణాలను, నిర్వహణా విధానాలను, సిబ్బంది శిక్షణా ప్రమాణాలను, అత్యవసర చర్యల ప్రణాళికలను పూర్తిస్థాయిలో సమీక్షించాలి. ప్రైవేటీకరణకు ముందు, తరువాత ఎయిర్ ఇండియాలో చోటుచేసుకున్న మార్పులనూ విశ్లేషించాలి. ఆ సమీక్ష ప్రాతిపదికన భద్రత, నిబద్ధత లక్ష్యాలుగా విమానయాన రంగాన్ని పునర్‌నిర్మించాలి.

మహనీయుల మాట

**ప్రశ్నించడం మానేస్తే బానిసత్వానికి అలవాటు పడినట్లే.**

**- బి.ఆర్.అంబేద్కర్,**
**భారత రాజ్యాంగ నిర్మాత.**

B.R.Ambedkar

విశ్లేషణ

# జన, కుల గణనలో కీలకాంశాలు

> **న్యాయం కోసం జరిపే పోరాటంలో కుల సమాచారం ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. అసమానతల నిజ స్వభావాన్ని బహిర్గతం చేయడానికి, ప్రస్తుత విధానాల వైఫల్యాన్ని బయటపెట్టడానికి, కుల ఆధారిత రాజకీయాలను ఎండగట్టడానికి ఇది సాయపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కులాల వారీగా జనాభా లెక్కలు సేకరిస్తే కులాలకు అతీతంగా నిర్మాణాత్మక మార్పుల కోసం పోరాడే విస్తృత ఉద్యమం ఊపిరి పోసుకుంటుంది. నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, గృహ నిర్మాణం, భూసంస్కరణలు, ఉపాధి హామీలు, ప్రభుత్వ సేవల కల్పనలో సార్వత్రిక ప్రవేశం లభిస్తుంది.**

**సు**దీర్ఘ జాప్యం, అనిశ్చితి అనంతరం ఎట్టకేలకు 2027లో జాతీయ జనాభా లెక్కల సేకరణ కోసం భారత రిజిస్ట్రార్ జనరల్ నోటిఫికేషన్ జారీ చేశారు. రాబోయే ఈ జనగణనలో ప్రధాన మార్పు ఏమిటంటే కులగణనను చేర్చాలని నిర్ణయించడం. కులగణనను అధికార బిజెపి, దాని సైద్ధాంతిక మాతృసంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) చాలా కాలంగా వ్యతిరేకిస్తున్నాయి. సామాజిక న్యాయం కోసమే ఈ చర్య తీసుకోవడం జరిగిందని ఇప్పుడు బిజెపి ప్రతినిధి చెబుతున్నప్పటికీ ఈ నిర్ణయం వెనుక సూత్రబద్ధమైన నిబద్ధత కంటే రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని అర్థమవుతోంది.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా జనాభా లెక్కల సేకరణ ఆలస్యమైనప్పటికీ ఆ తర్వాత దానిని చేపట్టడంలో బిజెపి పెద్దగా ఆసక్తి చూపలేదు. బహుశా నియోజకవర్గాల పునర్విభజనను త్వరగా జరపాలని భావించి ఉండవచ్చు. రాజ్యాంగం ప్రకారం 2026 తర్వాత చేపట్టే తొలి జనగణన ఆధారంగా పునర్విభజన ప్రక్రియను నిర్వహించాల్సి ఉంటుంది. 2026కు ముందు జనాభా లెక్కల సేకరణ జరిపితే పునర్విభజనను చేపట్టడం సాధ్యపడదు. ఇప్పుడు 2027లో జనగణన జరపాలని నిర్ణయించినందున వెంటనే పునర్విభజన కసరత్తుకు శ్రీకారం చుట్టబోతున్నారు.

బి.వి. రాఘవులు

కులగణన చేపట్టాలన్న డిమాండ్లను బిజెపి నిరంతరం వ్యతిరేకిస్తూనే ఉంది. కులాల వారీగా లెక్కల సేకరణను వ్యతిరేకించాలని తాము విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్లు 2021లో లోక్‌సభకు కేంద్రం తెలియజేసింది. సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో కూడా ఇదే వైఖరిని పునరుద్ఘాటించింది. ప్రధానమంత్రి స్వయంగా లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023లో చేసిన ప్రసంగంలో కుల విభజనను తక్కువ చేసి మాట్లాడారు. భారతదేశంలో కేవలం నాలుగు కులాలు...మహిళలు, యువత, రైతులు, పేదలు...మాత్రమే ఉన్నాయని ఆయన ప్రకటించారు.

కులగణన విషయంలో బిజెపి దీర్ఘకాలిక వ్యతిరేకత దాని భావజాలంలోనే ఉంది. కులగణనను సంఘ్‌పరివార్ ఎప్పుడూ అనుమానంగానే చూస్తోంది. అది హిందూ సమాజంలోని తీవ్ర అసమానతలను బయటపెడుతుందని, తాము హిందూత్వ ద్వారా కోరుకున్న ఐక్యతను దెబ్బతీస్తుందని భయపడింది. అయితే వాస్తవానికి కుల గణాంకాలు అట్టడుగు వర్గాల స్వరాన్ని పెంచుతాయని, వనరులను మరింత సమానంగా పంపిణీ చేయాలని ఆ వర్గాలు డిమాండ్ చేస్తాయని, బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ మత సమీకరణ వ్యూహాన్ని సవాలు చేస్తాయని సంఘ్‌పరివార్ ఆందోళన చెందుతోంది.

### రాజకీయ యూటర్న్

అయినప్పటికీ బిజెపి తన వైఖరిని మార్చుకుంది. 2024 ఎన్నికలలో ఎదురైన పరాజయాలు, ఓబీసీ ఓటర్లలో పడిపోతున్న మద్దతును దృష్టిలో పెట్టుకొని 2027 జనగణనలో కులాల వారీ సమాచారాన్ని సేకరిస్తామని ప్రకటించింది. ఇది రాజకీయ ప్రేరేపిత మార్పుగా కన్పిస్తోంది. కులగణనను ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నాయని విమర్శిస్తున్న బిజెపి, వారి ప్రభావాన్ని తటస్థం చేసేందుకు వాటి డిమాండ్‌నే అందిపుచ్చుకుంది. ఆర్‌ఎస్‌ఎస్ సైతం సానుకూల వైఖరి ప్రదర్శించింది. ఎన్నికల ప్రయోజనాల కోసం ఉపయోగించనంత వరకూ కులాల సమాచారాన్ని సంక్షేమ ప్రయోజనాల కోసం వాడుకోవచ్చునని ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన ప్రముఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

చాలా కాలంగా కుల ఆధారిత సమాచారం అందుబాటులో లేకపోవడానికి కాంగ్రెస్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆ పార్టీ కులగణనను నిర్వహించలేదు లేదా మండల్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయలేదు. 2011లో సామాజిక-ఆర్థిక కులగణన (ఎస్.ఇ.సి.సి)ను

> **కుల సమాచారం ఉపయుక్తమైనదే అయినప్పటికీ అది అన్నింటికీ మందు కాదు. కుల సమాచారం అందుబాటులో ఉన్నచోట కూడా ఎస్సీ, ఎస్టీలలో అసమానతలు వేళ్లూనుకుపోయి ఉన్నాయి. కేవలం కులగణన ద్వారా న్యాయం చేకూరదు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడడంలో మన నిబద్ధతను అనవసరమైన భ్రమలు బలహీనపరుస్తాయి. ముఖ్యంగా మోడీ ప్రభుత్వ హయాంలో నయా ఉదారవాద విధానాలు సంక్షేమ కార్యక్రమాలను బలహీనపరిచాయి. ప్రైవేటీకరణను ప్రోత్సహించాయి. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాయి. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన పథకాలను నీరుకార్చాయి. ఈ వ్యవస్థీకృత సమస్యలను సవాలు చేయని పక్షంలో కులగణన మాత్రమే పేదలు, అణగారిన వర్గాల జీవితాలను మార్చదు.**

చేపట్టింది కానీ దానిని ఉద్దేశపూర్వకంగానే సార్వత్రిక గణన నుండి వేరుచేసింది. ఆ తర్వాత కచ్చితత్వం లోపించిందంటూ కులగణనను పక్కన పెట్టింది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎస్.ఇ.సి.సి డేటాను పూర్తిగా పక్కన పెట్టింది. దీంతో ఈ ప్రక్రియ కోసం ఖర్చు చేసిన రూ.5,000 కోట్ల ప్రజాధనం వృథా అయింది.

భారతదేశంలో కులగణనకు సుదీర్ఘమైన, విభిన్నమైన చరిత్ర ఉంది. 1881 నుండి 1941 వరకూ జనాభా లెక్కల సేకరణలో కులాల సమాచారాన్ని కూడా తీసుకునే వారు. స్వాతంత్ర్యానంతరం దీనికి స్వస్తి చెప్పారు. ఇకపై జనాభా లెక్కల సేకరణలో కుల ప్రస్తావన ఉండబోదని 1950లో వల్లభ్‌భాయ్ పటేల్ ప్రకటించారు. కుల సమాచార సేకరణను తిరిగి ప్రారంభించాలని 1953లో కాకా కాలేల్కర్ నేతృత్వంలోని వెనుకబడిన తరగతుల మొదటి కమిషన్, ఆ తర్వాత 1980లో మండల్ కమిషన్ ప్రభుత్వాన్ని కోరాయి. కచ్చితమైన సంఖ్య లేనిపక్షంలో రిజర్వేషన్లు, సంక్షేమ విధానాలు లోపభూయిష్టంగా ఉంటాయని వాదించాయి. అయినప్పటికీ ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఈ సిఫార్సులను పట్టించుకోలేదు. రాబోయే జనగణనలో కులాల సమాచారాన్ని సేకరించాలని 2021లో వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ మరోసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జాతీయ స్థాయిలో కులాల సమాచారం లేకపోవడంతో అనేక రాష్ట్రాలు సొంతగా కుల సర్వేలు ప్రారంభించాయి. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి 1968లో కేరళలో ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సమగ్ర, శాస్త్రీయ పద్ధతిలో కుల వివరాల సేకరణ కోసం కులాలు, వర్గాలపై సామాజిక-ఆర్థిక సర్వే చేపట్టింది. రాష్ట్ర జనాభాలో ఓబీసీలు, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 63 శాతానికి పైగా ఉన్నారని 2023లో బీహార్‌లో నిర్వహించిన కుల సర్వే తేల్చింది. దీంతో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 50 నుండి 65 శాతానికి పెంచింది. అయితే కోర్టు వివాదం కారణంగా దాని అమలు ఆగిపోయింది. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం 2024లో కుల సర్వే నిర్వహించి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లును ఆమోదించింది. రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూలులో చేర్చడం కోసం దానిని పంపింది. కర్ణాటక సైతం తన సామాజిక-ఆర్థిక, విద్యా సర్వే ద్వారా చర్యలు చేపట్టింది. అయితే రాజకీయ అనిశ్చితులు, డేటా చెల్లుబాటుపై ఆందోళనల నేపథ్యంలో ఆ నివేదికను ఇంకా ప్రచురించలేదు.

రాష్ట్రాలవారీగా జరిగిన కుల సర్వేలు, వివిధ వర్గాల నుంచి పెరుగుతున్న డిమాండ్లు, వాటి తక్షణ రాజకీయ ప్రయోజనాల రీత్యా కులాల వారీగా లెక్కలు సేకరించడానికి బిజెపి అంగీకరించాల్సి వచ్చింది.

2027 జనగణన రెండు దశలుగా జరుగుతుంది. 2026 అక్టోబరులో ప్రారంభమయ్యే తొలి దశలో మంచు కురిసే ప్రాంతాలలో జనగణన చేపడతారు. 2027 మార్చి 1న రెండో దశ ప్రారంభమవుతుంది. దీనిలో దేశంలోని మిగిలిన ప్రాంతాలలో జనాభా లెక్కలను సేకరిస్తారు. జనగణనలో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది గృహాలను లెక్కించడం, గృహాల గణన. ఆ తర్వాత జనాభా లెక్కలు సేకరిస్తారు. మొదటిసారిగా జనగణనను పూర్తిగా డిజిటలీకరణ చేస్తున్నారు. మొబైల్ యాప్స్, స్వీయ గణన, రియల్-టైమ్ పర్యవేక్షణను అందులో చేరుస్తారు. జనాభా లెక్కల సేకరణ దశలో కుల సమాచారాన్ని తీసుకుంటారు. గణన పూర్తయిన పది రోజులలో ప్రాథమిక సమాచారాన్ని విడుదల చేస్తారు. అనంతరం ఆరు నెలలలో సవివరమైన విభజన డేటా విడుదలవుతుంది. ఈ కాలక్రమాన్ని పాటించినట్లయితే మొత్తం పునర్విభజన ప్రక్రియను 2029 ఎన్నికల లోగానే పూర్తి చేయవచ్చు. అయితే తన తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ మొత్తం ప్రక్రియను బిజెపి మార్చే అవకాశం కూడా ఉంది.

### రాజకీయ చిక్కుముడులు, సవాళ్లు

జనగణనలో కులాన్ని చేర్చడం వల్ల వివిధ కులాల సంఖ్య, వాటి సామాజిక ఆర్థిక స్థితిగతులకు సంబంధించి విశ్వసనీయమైన సమాచారం లభిస్తుంది. రిజర్వేషన్ల పెంపు, ఓబీసీల ఉప-వర్గీకరణ, రిజర్వేషన్లపై ప్రస్తుతం అమలులో ఉన్న 50 శాతం పరిమితి తొలగింపు డిమాండ్లను బలపరచడానికి ఇది దోహదపడవచ్చు. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన (ఇ.డబ్ల్యు.ఎస్) వారికి పది శాతం కోటా వెనుక ఉన్న హేతుబద్ధతను ధృవీకరించడానికి లేదా తిరస్కరించడానికి కూడా ఈ డేటా ఉపకరిస్తుంది. ఓబీసీల క్రీమీలేయర్ ప్రమాణాలను పరిశీలించవచ్చు. ఈ డేటా కొత్త సమాచారాన్ని వెల్లడిస్తే ఎస్సీలకు కూడా విస్తరింపజేయాలన్న డిమాండ్ ఊపందుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రైవేటు రంగానికి దీనిని విస్తరించాలనే అభిప్రాయం కులగణనతో బలపడుతుంది. విశ్వసనీయ కుల సమాచారం అందుబాటులో ఉన్న పక్షంలో న్యాయస్థానాలు విధానపరమైన ప్రాతిపదికన కాకుండా మెరిట్ ఆధారంగా తీర్పు చెప్పాల్సి వస్తుంది.

అయితే అనేక సవాళ్లు కూడా ఎదురవుతాయి. వివిధ ప్రాంతాలు, భాషలు, పేర్లకు సంబంధించిన సంప్రదాయాలలో వేలాది కులాలు, ఉప కులాల సమాచారాన్ని సేకరించడం ఒక గొప్ప పని. ప్రామాణికమైన వర్గీకరణ వ్యవస్థ లేకుండా సమాచారాన్ని సేకరిస్తే అది అస్థిరంగా, నిరుపయోగంగా ఉంటుంది. అధికంగా లెక్కించడం, తక్కువగా లెక్కించడం, తప్పుడు వర్గీకరణకు సంబంధించిన సవాళ్లు కూడా ఉంటాయి.

జనగణన రిజర్వేషన్లతో పాటు ఇతర ముఖ్యమైన రాజకీయ అంశాలను కూడా ప్రభావితం చేస్తుంది. ప్రధానంగా ఆందోళన కలిగించే అంశం నియోజకవర్గాల పునర్విభజన. 1976 నుండి ఈ ప్రక్రియ జరగడం లేదు. అయితే 2026 జనగణన ఆధారంగా దీనిని చేపట్టబోతున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కూడా జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే జరుగుతుంది.

అదీకాక ఇక్కడ ఒక భయాందోళన కూడా వ్యక్తమవుతోంది. జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్.పి.ఆర్)ను తాజా పరచడం కోసం దీనిని ఉపయోగించవచ్చునని, ఆ తర్వాత దానిని వివాదాస్పద జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్.ఆర్.సి) కోసం కూడా ఉపయోగిస్తారని అనుమానిస్తున్నారు. పైగా అధికార పార్టీ విభజన ఎజెండాను ముందుకు తీసుకుపోవడానికి గణన ప్రక్రియను దుర్వినియోగం చేయవచ్చునని కూడా భయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనగణనతో పాటు ఎన్.పి.ఆర్‌ను తాజా పరచరాదన్న డిమాండ్ బలపడుతోంది.

జనగణన సమాచారాన్ని విస్తృతంగా ఉపయోగించవచ్చు. దానిని సక్రమంగా ఉపయోగించుకుంటే విధాన రూపకల్పనకు, ప్రభుత్వ వనరుల పంపిణీకి మార్గదర్శనం చేయడానికి దోహదపడుతుంది. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల పర్యవేక్షణకు మంత్రిత్వ శాఖలకు ఈ సమాచారం తప్పనిసరి. వలసలు, ఉపాధి, సామాజిక చలనశీల ధోరణులను అర్థం చేసుకోవడానికి విధాన నిర్ణేతలకు సాయపడుతుంది.

కుల సమాచారం ఉపయుక్తమైనదే అయినప్పటికీ అది అన్నింటికీ మందు కాదు. కుల సమాచారం అందుబాటులో ఉన్నచోట కూడా ఎస్సీ, ఎస్టీలలో అసమానతలు వేళ్లూనుకుపోయి ఉన్నాయి. కేవలం కులగణన ద్వారా న్యాయం చేకూరదు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడడంలో మన నిబద్ధతను అనవసరమైన భ్రమలు బలహీనపరుస్తాయి. ముఖ్యంగా మోడీ ప్రభుత్వ హయాంలో నయా ఉదారవాద విధానాలు సంక్షేమ కార్యక్రమాలను బలహీనపరిచాయి. ప్రైవేటీకరణను ప్రోత్సహించాయి. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాయి. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన పథకాలను నీరుకార్చాయి. ఈ వ్యవస్థీకృత సమస్యలను సవాలు చేయని పక్షంలో కులగణన మాత్రమే పేదలు, అణగారిన వర్గాల జీవితాలను మార్చదు.

అయినా న్యాయం కోసం జరిపే పోరాటంలో కుల సమాచారం ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. అసమానతల నిజ స్వభావాన్ని బహిర్గతం చేయడానికి, ప్రస్తుత విధానాల వైఫల్యాన్ని బయటపెట్టడానికి, కుల ఆధారిత రాజకీయాలను ఎండగట్టడానికి ఇది సాయపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కులాల వారీగా జనాభా లెక్కలు సేకరిస్తే కులాలకు అతీతంగా నిర్మాణాత్మక మార్పుల కోసం పోరాడే విస్తృత ఉద్యమం ఊపిరి పోసుకుంటుంది. నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, గృహ నిర్మాణం, భూసంస్కరణలు, ఉపాధి హామీలు, ప్రభుత్వ సేవల కల్పనలో సార్వత్రిక ప్రవేశం లభిస్తుంది.

**(వ్యాసకర్త సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు)**

వ్యాఖ్య

# ఎన్నికల సంఘానికి అపరిమిత అధికారాలు లేవు

> **బీహార్ ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేట్టడానికి ఎన్నికల సంఘం 2025 జూన్ 24న ఇచ్చిన ఆదేశాలలో...ఈ తేదీని 2025 జులై 1 అని ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 21(2) (బి) కింద పేర్కొన్నది. అయితే ఈ సెక్షను కింద ఆదేశాలు ఇవ్వాలంటే ఓటర్ల జాబితా సవరణకు నిర్ధారిత తేది 2025 జనవరి 1 కావాలి. కాబట్టి జూన్ 24న ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలలో పేర్కొన్న నిర్ధారిత తేది (2025 జులై 1) చట్టం ప్రకారం చెల్లనేరదు. అంతేకాదు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించడానికి అసలు ఆ పదజాలమే చట్టంలో లేదు. ఎన్నికల సంఘం ఏదైనా నియోజక వర్గంలో పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టవచ్చుగానీ ఏకంగా ఒక రాష్ట్రం మొత్తం మీద అలాంటి సవరణ చేపట్టే అధికారం ఎన్నికల సంఘానికి లేదు.**

**ఈ** ఏడాది నవంబరులో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఎన్నికల జాబితాకు ప్రత్యేక సమగ్ర సవరణను (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. బీహార్‌లో లక్షలాది మంది ప్రజానీకాన్ని వారు భారతీయ పౌరులు కాదనే సాకున ఓటింగ్‌లో పాల్గొనడానికి అవకాశం లేకుండా చేసే దుష్ట తలంపుతో ఎన్నికల సంఘం ఈ చర్యకు ఉపక్రమించిందని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఆరోపించాయి. ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ తాము చేపట్టిన చర్యను సరైనదిగా సమర్థించుకున్నది. ఎన్నికల సంఘం చర్యను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక వ్యాజ్యాలు పడ్డాయి. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఒకసారి సవరించిన ఓటర్ల జాబితాను తిరిగి సవరించాలని గత ఎన్నికల సంఘం నిర్ణయించడం వెనుక ఉన్న వివాదాన్ని అలా ఉంచితే అసలు ఎన్నికల సంఘానికి ఈ విధంగా నిర్ణయించే చట్టబద్ధమైన అధికారాలు ఉన్నాయా లేదా అన్న అంశానికి మాత్రమే పరిమితమై నేను వివరించదలుచుకున్నాను.



పి.డి.టి. ఆచారి

### అనర్హతకు గల కారణాలు

శాసనసభ, పార్లమెంటు ఎన్నికలు సార్వజనీన వయోజన ఓటింగ్ హక్కు ద్వారా నిర్వహించాలని మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 స్పష్టం చేస్తున్నది. ఏదైనా ప్రత్యేక కారణాలతో అనర్హుడిగా ప్రకటిస్తే తప్ప వయోజనులందరికి ఓటు హక్కు ఉంటుందని మన రాజ్యాంగం వివరిస్తుంది. ఓటరుగా గుర్తింపబడటానికి రెండు కీలక అర్హతలు ఉండాలని ఆర్టికల్ 326 నిర్దేశిస్తుంది-సదరు వ్యక్తి భారతీయ పౌరుడై, 18 ఏళ్ళ వయసు కలిగి ఉండాలి. అలాగే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 ఓటరుగా నమోదు చేయించుకోవడానికి ఎవరు అనర్హులో స్పష్టం చేస్తుంది. కోర్టు సాధికారికంగా ఎవరికైతే మతిస్థిమితం లేదని ప్రకటిస్తుందో అలాంటి వారు ఓటరుగా నమోదు చేయించుకోవడానికి అనర్హులని ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950లోని సెక్షన్ 11ఎ వివరిస్తుంది. అలాగే ఓటరుగా నమోదు చేయంచుకోవడానికి కావాల్సిన అర్హతలు ఏమిటో సెక్షన్ 19 స్పష్టం చేస్తున్నది. ఆ వ్యక్తి వయసు 18 సంవత్సరాలకు తగ్గకుండా ఉండి, అతను సదరు నియోజకవర్గపు సాధారణ నివాసి అయిఉండాలని ప్రజా ప్రాతినిధ్య చట్టం నిర్దేశిస్తున్నది. సదరు నియోజక వర్గంలో నివాస గృహం ఉన్నంత మాత్రాన ఒక వ్యక్తి సాధారణ నివాసి అయిపోడనీ, అలాగే వ్యక్తి తాత్కాలికంగా తన సాధారణ నివాస ప్రాంతంలో లేకపోవడం మూలంగా అతను సాధారణ నివాసి కాకుండా పోడనీ ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని సెక్షన్ 20 వివరిస్తుంది.

పార్లమెంటుకు, శాసనసభలకు అలాగే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ఎన్నికలు నిర్వహించే విశేషాధికారం ఎన్నికల సంఘానికి వున్నది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఎన్నికల సంఘానికి అటువంటి విశేషాధికారాలు కల్పించింది. అందుకే ఎన్నికల సంఘాన్ని 'అధికార రిజర్వాయర్'గా సుప్రీంకోర్టు అభివర్ణించింది. ఎన్నికలను స్వేచ్ఛగా, సమ రీతిన నిర్వహించడం రాజ్యాంగం పునాది నిర్మాణంలో కీలకమైన అంశం. ఈ కర్తవ్య నిర్వహణ కోసమే ఎన్నికల సంఘానికి తగిన అధికారాలు కల్పించబడ్డాయి.

అయితే మన రాజ్యాంగం ఏ రాజ్యాంగపరమైన సంస్థలకు కూడా అపరిమితమైన అధికారాలు కల్పించలేదు. ఈ కారణంగానే ఎన్నికల సంఘం తన పరిధిలో ఉన్న అధికారాలన్నిటినీ వినియోగించుకోవచ్చు కానీ తన విచక్షణాధికార పరిధిలో లేని అంశాల్లో చట్టానికి లోబడి వ్యవహరించాల్సి ఉంటుందని గతంలోనే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మొహిందర్ సింగ్ గిల్ వర్సెస్ ప్రధాన ఎన్నికల కమిషనర్ కేసులో (1978) సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఈ విధంగా స్పష్టం చేసింది-"పార్లమెంటు కానీ, ఏదైనా రాష్ట్ర శాసనసభగానీ ఎన్నికలకు సంబంధించి న్యాయబద్ధమైన చట్టమేదైనా చేసి ఉంటే ఎన్నికల సంఘం ఆ చట్టానికి లోబడి తన విధులు నిర్వహించాలే తప్ప, ఆ చట్టాన్ని ఉల్లంఘించరాదు. అయితే చట్టం స్పష్టీకరించని అంశాల విషయంలో ఎన్నికలను స్వేచ్ఛగా సమ రీతిన నిర్వహించడానికిగాను విన్నికల సంఘం రాజ్యాంగంలోని 324వ ఆర్టికల్‌ను అనుసరించి విశేషాధికారాలు వినియోగించుకోవచ్చు.

### అర్హతల తేదీ

ఎన్నికల జాబితాను సవరించడానికి ఎన్నికల సంఘానికి ప్రజాప్రాతినిధ్య చట్టం ఎటువంటి అధికారాలు కల్పించిందో ఇప్పుడు మనం చూద్దాం. 1950 నాటి ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 21 ఎన్నికల జాబితా రూపకల్పనకు, సవరణలకు ఎన్నికల సంఘానికి కొన్ని అధికారాలను కల్పించింది. ఎన్నికల జాబితా సవరణకు సంబంధించి నాలుగు దశలను సూచించింది. 1.లోక్‌సభ, శాసనసభ ఎన్నికలకు ముందు, 2. ప్రతి ఉప ఎన్నిక సందర్భంగా, 3. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏ ఏడాదిలో అయినా, 4. ఏదేని నియోజకవర్గంలో పూర్తిగా కానీ, పాక్షికంగా గానీ ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలి అనుకుంటే అందుకు తగిన కారణాలను ఎన్నికల సంఘం స్పష్టం చేస్తూ చేపట్టవచ్చు. పైన పేర్కొన్న వాటిలో నాల్గవ అంశంలో పేర్కొన్న సవరణకు మినహా మిగిలిన మూడు అంశాల ఆధారంగా సవరణ చేపట్టాలంటే సెక్షన్ 14ను అనుసరించి నిర్ధారిత తేదీ జనవరి 1గా ఉండాలి. నాల్గవ అశం మేరకు సవరణ చేపట్టడానికి అలాంటి నియమిత నిర్ధారిత తేదీ ప్రస్తావన లేదు.

బీహార్ ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేట్టడానికి ఎన్నికల సంఘం 2025 జూన్ 24న ఇచ్చిన ఆదేశాలలో...ఈ తేదీని 2025 జులై 1 అని ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 21(2) (బి) కింద పేర్కొన్నది. అయితే ఈ సెక్షను కింద ఆదేశాలు ఇవ్వాలంటే ఓటర్ల జాబితా సవరణకు నిర్ధారిత తేది 2025 జనవరి 1 కావాలి. కాబట్టి జూన్ 24న ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలలో పేర్కొన్న నిర్ధారిత తేది (2025 జులై 1) చట్టం ప్రకారం చెల్లనేరదు. అంతేకాదు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించడానికి అసలు ఆ పదజాలమే చట్టంలో లేదు. ఎన్నికల సంఘం ఏదైనా నియోజక వర్గంలో పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టవచ్చుగానీ ఏకంగా ఒక రాష్ట్రం మొత్తం మీద అలాంటి సవరణ చేపట్టే అధికారం ఎన్నికల సంఘానికి లేదు.

అంటే ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని అనుసరించి బీహార్‌లో ఎన్నికల జాబితాకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే అధికారం కేంద్ర ఎన్నికల సంఘానికి లేదని స్పష్టమవుతున్నది. చట్టంలో సెక్షన్ 21ని అనుసరించి మాకు అలాంటి అధికారం ఉందని ఎన్నికల సంఘం చెప్పుకుంటూ వస్తున్నది. నిజమే, ఆ సెక్షను ప్రకారం అలాంటి అధికారం ఒక నియోజకవర్గానికి పూర్తిగానో, పాక్షికంగానో మాత్రమే చేపట్టడానికి పరిమితమని ఎన్నికల సంఘం మరిచిపోతున్నది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 324ను అనుసరించి ఎన్నికల సంఘానికి విశేష అధికారాలు ఉన్నప్పటికీ అవి చట్టానికి లోబడి, సహజ న్యాయ సూత్రాలకు కట్టుబడి ఉండాలని గతంలోనే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పౌరసత్వాన్ని నిరూపించే ఆధారాలు సమర్పించలేని కారణాన ఓటర్ల రిజిస్ట్రేషన్ అధికారులకు గంపగుత్తగా ఓటరు నమోదు అభ్యర్థనా పత్రాలను తిరస్కరించే అధికారం లేదు. ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి పౌరులు తమకు అనువైన సమాచారం అందిస్తే చాలని రూల్ నెంబర్ 8 స్పష్టం చేస్తున్నది. ఎన్నికల సంఘం ఈ చట్టబద్ధమైన నియమాలను ఎంత మాత్రం అతిక్రమించజాలదు.

**/ వ్యాసకర్త లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ /**
**('హిందూ' సౌజన్యంతో)**

# కొనసాగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

బాపట్లలో వంటావార్పు చేస్తున్న కార్మికులు

**ప్రజాశక్తి - యంత్రాంగం**

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు ఆందోళనను కొనసాగిస్తున్నారు. జిఒ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాపట్లలో మున్సిపల్ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... కార్మికుల సమస్యలను సిఎం చంద్రబాబుకు రెండు పర్యాయాలు విన్నవించినా ఫలితం లేకపోవడంతో కార్మికులు సమ్మె బాట పట్టారని తెలిపారు. ఈ నెల 16 న రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు కూడా సమ్మె సైరన్ మోగించనున్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో 17 రోజుల పాటు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేసిన సందర్భంగా జీతాల పెంపు కోసం ఓ కమిటీ నియమించిందని తెలిపారు. ఆ కమిటీ నివేదికను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపారని వివరించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విషయాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. ఏలూరు జిల్లా నూజివీడు పురపాలక సంఘ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జివిఎంసి వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. జిఒ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విజయవాడ ఇబ్రహీంపట్నం నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద దీక్ష చేపట్టారు.

# స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రతిఘటించండి

- ఇంటింటి ప్రచారం చేపట్టిన సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి - యంత్రాంగం**

స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలందరూ ఐక్యంగా ప్రతిఘటించాలని సిపిఎం నాయకులు కోరారు. స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకిస్తూ విజయవాడలో సిపిఎం 58వ వార్డు గుల్లల పాలెంలో సిపిఎం ఆధ్వర్యాన పాదయాత్ర చేపట్టారు. 28వ వార్డులో ఇంటింటికి స్టిక్కర్లు అతికించారు. ఏడో వార్డు కణగర్లలో సిపిఎం ఆధ్వర్యాన ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. స్మార్ట్ మీటర్లు బిగించవద్దని, ప్రజలపై భారాలు పెంచొద్దని పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన అనకాపల్లి గవరపాలెంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. విజయవాడ మధురానగర్‌లో విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. స్మార్ట్ మీటర్లు బిగించొద్దని, బిగించిన వాటిని తొలగించాలని, అదనపు సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని కోరుతూ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.రామలింగేశ్వరరావుకు వినతిపత్రాలు అందజేశారు. కంచికచర్లలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఏలూరు గోస్పాద క్షేత్రం వద్ద ఉన్న జిల్లా విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే ఐక్యపోరాటాల ద్వారా పోరాట అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. కర్నూలు విద్యుత్‌సౌధ వద్ద ధర్నా చేశారు. వినియోగదారులు అనుమతి ఇచ్చిన తర్వాతే మీటర్లను బిగిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# యుద్ధాల నివారణలో ఐక్యరాజ్యసమితి మౌనం

- ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్
- 6, 7 తేదీల్లో హిరోషిమా డే సందర్భంగా నిరసనలు

**ప్రజాశక్తి - విజయవాడ**

యుద్ధాల నివారణలో ఐక్యరాజ్యసమితి మౌనంగా ఉందని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) రాష్ట్ర అధ్యక్షులు కాగితాల రాజశేఖర్ అన్నారు. పాలస్తీనాలో ఇజ్రాయిల్ మారణహోమం, రష్యా - ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం దాదాపు మూడేళ్లుగా సాగుతున్నాయని, ఈ మారణహోమంలో అమెరికన్ సామ్రాజ్యవాద దేశాల కుట్రలున్నాయని విమర్శించారు. ఇస్కఫ్ రాష్ట్ర సమితి సమావేశం సోమవారం విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 1945లో హిరోషిమా, నాగసాకి పట్టణాల మీద అణు బాంబులు వేసిన దుర్ఘటనలో లక్షలాది మంది మరణించారని, అలాంటి ఘోరమైన మారణకాండ నేడు గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ యుద్ధాల నివారణ, పర్యావరణ పరిరక్షణ, వివిధ దేశాల మధ్య శాంతి స్నేహ సాంస్కృతిక సంబంధాలు కోసం ఇస్కఫ్ ప్రపంచ వ్యాపితంగా కృషి చేస్తోందని వివరించారు. ప్రధాన కార్యదర్శి ఎస్ నరసింహులు, టి శ్రీహరిరావు మాట్లాడుతూ ఆగస్టు 6, 9 హిరోషిమా డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, సభలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో బొల్లిముంత కృష్ణ, సత్యాంజనేయులు, మల్లా మాధవరావు, ఆర్ పిచ్చయ్య, మోతుకూరి అరుణ కుమార్, బుద్ధవరపు వెంకట్రావు, పరుచూరి అజయ్ కుమార్, జెవి ప్రభాకర్, మహబూబ్ ఆజం పాల్గొన్నారు.

# రైతులు వ్యతిరేకిస్తున్నా.. ముందుకే

- భూసేకరణ దిశగా ప్రభుత్వం అడుగులు
- కందుకూరు, కావలి కేంద్రాలుగా యూనిట్లు
- నేడు కరేడుకు మహిళా సంఘాల ఐక్య వేదిక

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రైతులు పారిశ్రామిక అవసరాలకు తమ భూములిచ్చేందుకు వ్యతిరేకిస్తున్నా ఈ విషయంలో ప్రభుత్వం ముందుకే వెళ్లాలని నిర్ణయించింది. ఆందోళనలు జరిగే ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా కొంత సంయమనం పాటించైనా సరే అనుకున్న లక్ష్యం దిశగా ముందుకెళ్లేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. రైతులతో సంప్రదింపులు, అవగాహన శిబిరాలు ఏర్పాటుచేసి వారిని బుజ్జగించైనా సరే భూసేకరణ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. నెల్లూరు జిల్లా కరేడులో ఇండోర్‌సోల్ సోలార్ ప్రాజెక్టుకు వేలాది ఎకరాల భూములను భూసేకరణ ద్వారా కట్టబెట్టేందుకు పావులు కదపడంతో రైతుల్లో ఆందోళన ప్రారంభమైంది. వారికి అండగా ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా వామపక్షాలు నిలిచాయి. ఈ నెల 15న మహిళా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రతినిధుల బృందం కరేడు ప్రాంతాన్ని సందర్శించనుంది. కొనసాగుతున్న రైతుల ఆందోళనలను పట్టించుకోకుండా రామాయపట్నం ఇండస్ట్రియల్ క్లస్టర్ ఎస్టాబ్లిస్‌మెంట్ యూనిట్‌కు స్పెషల్ కలెక్టర్, మరో ఐదుగురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను కందుకూరు, కావలి కేంద్రాలుగా నియమిస్తూ జిఓ 123ని ప్రభుత్వం విడుదల చేసింది. కావలి కేంద్రంగా పనిచేసే స్పెషల్ కలెక్టర్ ఆఫీస్‌కు 10 మంది సిబ్బందిని కేటాయించారు. ఇందులో స్పెషల్ కలెక్టర్ (ఎస్‌డిజిసి కేడర్) తహశీల్దార్లు ఇద్దరు, సీనియర్ అసిస్టెంట్లు ఇద్దరు, జూనియర్ అసిస్టెంట్లు ఇద్దరు, ఒక డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయరు ఒకరు, ఆఫీస్ సబార్డినేట్స్ ఇద్దరిని నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉద్యోగులందరినీ రెవెన్యూశాఖ నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోనున్నారు. మిగిలిన ఐదు యూనిట్లకు సంబంధించి డిప్యూటీ కలెక్టర్ల ఆఫీస్‌లకు ఐదుగురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఐదుగురు డిప్యూటీ తహశీల్దార్లు, ఐదుగురు సీనియర్ అసిస్టెంట్లు, ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లు, ఐదుగురు మండల సర్వేయర్లు, 10 మంది గ్రామ సర్వేయర్లు, 10 మంది ఆఫీస్ సబార్డినేట్స్‌ను ప్రభుత్వం నియమించనుంది. భూసేకరణ ప్రక్రియ మొత్తం రెండేళ్ల కాల వ్యవధిలో పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే అమరావతిలో రెండో దశ భూసేకరణ ప్రక్రియ రైతులతో అవగాహన కుదిరిన తర్వాతే ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొందరపాటు చర్యలు వద్దని అధికార యంత్రాంగానికి సూచించినట్లు సమాచారం.

# వేధింపులు ఆపేలా చర్యలు తీసుకోండి

- ఆర్టీసీ ఎమ్‌డికి కండక్టర్ల వినతి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

తమ ప్రతిష్ట దెబ్బతినేలా ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు గత కొన్ని రోజులుగా వేధింపులకు గురిచేస్తున్నారని కాకినాడ జిల్లా కాకినాడ ఆర్టీసీ డిపోకు చెందిన మహిళా కండక్టర్లు ఆవేదన వ్యక్తంచేశారు. విజయవాడ ఆర్టీసీ భవన్‌లో మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావును సోమవారం కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. కాకినాడ డిపోలో ఒక అధికారి మహిళా కండక్టర్లను వేధింపులకు గురిచేస్తున్నట్లుగా ఆకాశ రామన్న పేరుతో ఉత్తరం వచ్చిందనే పేరుతో విజయనగరం విజిలెన్స్ ఎస్‌ఐ విచారణకు ఈనెల 8, 9 తేదీల్లో వచ్చారు. ఆమె తమతోపాటు మరికొందరితో మాట్లాడి వాంగ్మూలాన్ని తీసుకున్నారనీ, చాలా అసభ్య పదజాలంతో మాట్లాడటమే కాకుండా బెదిరింపులకు దిగారని వాపోయారు. రహస్య విచారణ అని చెప్పి డిపోలో బహిరంగంగా అందరిముందూ ఇష్టానుసారంగా మాట్లాడారని వాపోయారు. విజిలెన్స్ ఎస్‌ఐ దుందుడుకు చర్యలతో తమ కుటుంబాలు ఇబ్బందులు పడతాయని పేర్కొన్నారు. దీనికి ఎమ్‌డి స్పందిస్తూ త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.


**BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BENGALURU (SCCH-16)**

**MVC. No. 7356/2024**

**Balla Lavanya** and others ...Petitioners

V/s

**G. Sudhakar Babu** and another ...Respondents

**Respondent No.1 : G. Sudhakar Babu**
S/o Krishna Rao, Major, R/at. B3-48, Sri Sai Nilayam, Kodalivari Street, Vijayawada Rural, Andhrapradesh-500049.

**PAPER PUBLICATION**

That the petitioners in the above petition, filed the above petition against the respondents for the relief of Road traffic accident on 13-09-2024 at about 3-10 PM near at Mogili ghat, Bangarupalem on Chittor-Palamaner NH-69 Road, Chittor District, Andhrapradesh for an amount of Rs. 80,00,000/- and Respondent No.1 is the RC owner of the Tata Goods carriage container lorry bearing its Regn.No. AP-15-TB-7777 and the Respondent No. 1 avoiding the court summons, hence your presence is very much necessary for disposal of the above petition and for proper adjudication of the subject matter of the petition. Hence if any objections on your part, about this petition, then you shall appear before this hon'ble court **on 18.08.2025 at about 11-00 A.M.** either in person or through your counsel. If not, the court will be proceed as per law and pleased to pass suitable order in your absence.

Given under my seal and signature on this 11.07.2025 at Bengaluru.

**By Order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru.**

Advocate for Petitioner :
**Manjunatha .S.K,** Advocate, Mulbagal.

FORM NO. 14 [See Regulation 33(2)]

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/136/2023 20.06.2025

Central Bank of India, Guntur Branch, Guntur
Versus
M/S. Anjaneya Traders & Others

To,
**(CD 1 M/S. Anjaneya Traders Represented By Its Partner Smt Kallam Lakshmi Devi,** Sri Kallam Ram Brahmareddy DNo 26-19-178/2, A.T.Agraharam, 2nd Lane, Guntur City.
**(CD 2) Smt. Kallam Lakshmi Devi**, W/O Perireddy, D.NO.26-19-180, A.T. Agraharam, 2nd Lane, Guntur City.
**(CD-3) Shri Kallam Ram Brahmareddy,** S/O Perireddy, R/o 26-19-180, A.T.Agraharam, 2ndLane, Guntur City.
**(CD-4) Smt. Manukonda Chaitanya,** W/O Srinivasareddy, Manukondavaripalem, Chilakaluripeta Mandalam, Guntur District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **Debts Recovery Tribunal, Visakhapatnam** in **0A/671/2018** an amount of **Rs. 1,34,91,686** (Rupees One Crore Thirty Four Lakhs Ninety One Thousand Six Hundred Eighty Six Only) along with pendentellite and future interest @ 12.5% p.a Compound Interest Monthly w.e.f. 05/05/2018 till realization and costs of **Rs 1,72,005** (Rupees One Lakh Seventy Two Thousands Five Only) till realization has become due against you (Jointly and severally/Fully /Lim ited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordence with the Recovery of Debts Due to Banks and Financial Instituition Act 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid, you will be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

**16(1)** Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money

**16 (2)** Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal , **Visakhapatnam** on this day **20th June 2025**)

**(Avasarala Anil) RECOVERY OFFICER-I**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

**గవర్నర్‌పేట బ్రాంచి-01451**
డి.నెం.27-18-85, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002.

**డిమాండ్ నోటీసు**

**NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST**

**ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-అబ్లిగెంట్(లు)/హామీదారు(లు): శ్రీ భీనపోయిన శివ నరేష్ కుమార్ (ఋణగ్రహీత)**, తండ్రి: పుల్లారావు, ఫ్లాట్ నెం: 201, మొదటి అంతస్తు, "శ్రీ కార్తికేయ రెసిడెన్సీ", డోర్ నెం: 4-70 సమీపంలో, గొల్లపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520012.

| నేచర్ ఆఫ్ లిమిట్ | మంజూరు చేయబడిన మొత్తం (రూ. లక్షల్లో) | ది. 07-07-2025 నాటికి బకాయి మొత్తం (రూ.) |
|---|---|---|
| Housing loan (Loan Account No: 014516650000030) | రూ. 18,80,000/- | రూ. 18,54,582/- |
| Mortgage Term Loan (Loan Account No : 014516680000009) | రూ. 5,00,000/- | రూ. 4,94,936/- |
| Flood Loan (Loan Account No : 014516590000204) | రూ. 50,000/- | రూ. 50,422/- |

**దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: ఎ-షెడ్యూల్:** కృష్ణాజిల్లా, ప్రస్తుత ఎన్.టి.ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామం & పంచాయతీ పరిధిలోని ఆర్.ఎస్. నెం: 559/1, ఫ్లాట్ నెం: 42 లోని ఆస్తికి హద్దులు: **తూర్పు:** వీరమాచనేని సీతారావమ్మ గారి ఆస్తి ప్లాట్ నెం. 41 - 60.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం: 51 లోని ఆస్తి - 30.0 అడుగులు, **పడమర:** యానమండ్ర సుబ్బలక్ష్మి గారి ఆస్తి ప్లాట్ నెం: 43 - 60.0 అడుగులు, **ఉత్తరం:** 33.0 అడుగుల వెడల్పు రోడ్డు - 30.0 అడుగులు. పైన పేర్కొన్న నాలుగు హద్దుల మధ్య 200.00 చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలం మరియు ఇందులో నిర్దిష్టంగా లేని ఉమ్మడి వాటా 22.0 చ.గ.లు లేదా 18.39 చ.మీ.లు స్థలం. ...

తేది: 08-07-2025 అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BENGALURU (SCCH-16)**

**MVC. No. 7357/2024**

**Usharani .M** and others ...Petitioners

V/s

**G. Sudhakar Babu** and another ...Respondents

**Respondent No.1 : G. Sudhakar Babu**
S/o Krishna Rao, Major, R/at. B3-48, Sri Sai Nilayam, Kodalivari Street, Vijayawada Rural, Andhrapradesh-500049.

**PAPER PUBLICATION**

That the petitioners in the above petition, filed the above petition against the respondents for the relief of Road traffic accident on 13-09-2024 at about 3-10 PM near at Mogili ghat, Bangarupalem on Chittor-Palamaner NH-69 Road, Chittor District, Andhrapradesh for an amount of Rs. 1,00,00,000/- and Respondent No.1 is the RC owner of the Tata Goods carriage container lorry bearing its Regn.No. AP-15-TB-7777 and the Respondent No. 1 avoiding the court summons, hence your presence is very much necessary for disposal of the above petition and for proper adjudication of the subject matter of the petition. Hence if any objections on your part, about this petition, then you shall appear before this hon'ble court **on 18.08.2025 at about 11-00 A.M.** either in person or through your counsel. If not, the court will be proceed as per law and pleased to pass suitable order in your absence.

Given under my seal and signature on this 11.07.2025 at Bengaluru.

**By Order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru.**

Advocate for Petitioner :
**Manjunatha .S.K,** Advocate, Mulbagal.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: AT VIJAYAWADA**

**S.O.P. No. 12 of 2024**

**BETWEEN:**
1. **Shaik Asha,** W/o late Shaik Mastan Valli
2. **Shaik Himambi,** D/o Late Shaik Mastan Valli
3. **Shaik Naagul Meera,** S/o Late Shaik Mastan Valli

All are Residents of Door No.36-21, Sramika Nagar, Kondapalli, Vijayawada, Andhra Pradesh

......... **Petitioners**

**AND**
1. **Executive H.R,** Godrej Agrovet Ltd, Rs.No: 276, R. Apparao Pet Road, Kanumoulu (Village), near Hanuman Junction, Bapulapadu Mandalam, Krishna Dist.
2. **The Manager, Axis Bank,** Kondapalli Branch, Krishna District, Andhra Pradesh.

......... **Respondents**

Please take notice that the petitioner filed the above petition before the above said Hon'ble Court and the matter is posted to **Dt.23-07-2025 for your appearance.**

Hence you are hereby **required to appear before the Hon'ble Court on 23-07-2025 in person or through Advocate** failing which the matter will be decided in your absence.

**// By Order of the Hon'ble Court Dt.04.07.2025 //**

**S.A. Jilani, Advocate**
**D.No.18-8-20,**
**Gousia Masjid Complex,**
**Vijayawada.**
**Mobile: 9951686949**

Vijayawada
Dt. 12.07.2025

**ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్** — IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు**

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

| క్ర. సం | లోను అకౌంట్ నెం | లోను రకం | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు | సెక్షన్ 13(2) నోటీసు తేది | సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | 53055406 | ఆస్తి పై రుణం | 1. దేవేంద్ర రావు గెడల, 2. గేదల కృష్ణ | 30.06.2025 | INR 2,95,614.97/- |
| **ఆస్తి చిరునామా :** కృష్ణాజిల్లా, కనుమోలు సబ్ రిజిస్ట్రీ, బాపులపాడు మండలం, చిరివాడ గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.154-1 లోని డో.నం.2-22 దానిపై ఆర్‌సిసి భవనం విస్తీర్ణం 227.1/2 చ.గ.లు. మరియు **హద్దులు : తూర్పు : కురిటి గాంధీ గోడ, పడమర : గెడల సత్యనారాయణ, ఉత్తరం : పంచాయతీ బజారు, దక్షిణం : కురిటి శ్రీనివాసరావు సైట్.** | | | | | |
| 2 | 37729639 | ఆస్తి పై రుణం | 1. గూటి గోపయ్య, 2. గూటి ధనలక్ష్మి | 31.05.2025 | INR 2,61,085.88/- |
| **ఆస్తి చిరునామా :** ఆంధ్రప్రదేశ్-521175, కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట మండలం, గండ్రాయి గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.140 లోని మూల్యాంకనం నం.198 తో బేరింగ్ డో.నం.2-92 ఇల్లు మరియు స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 0.05 సెంట్లు. అనగా.. 242 చ.గ.లు. ప్లింత్ ఏరియా 700 చ.అ.లు. మరియు **హద్దులు : తూర్పు : సి సి రోడ్డు, పడమర : కనపర్తి కొండలు ఇల్లు, ఉత్తరం : రాచకొండ అప్పారావు ఇల్లు, దక్షిణం : పల్లెబోయిన బాల వెంకయ్య ఇల్లు.** | | | | | |
| 3 | 140449535 | ఆస్తి పై రుణం | 1. కోవూరి ప్రసాద్, 2. కొవ్వూరి జ్యోతి | 18.06.2025 | INR 7,28,346.84/- |
| **ఆస్తి చిరునామా :** ఆంధ్రప్రదేశ్-522412, పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్‌జిల్లా, సత్తెనపల్లి ఉపజిల్లా, ముప్పాళ్ల మండలం, తొండపి గ్రామ పంచాయతీ, తొండపి గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ మూల్యాంకనం నం.379, డో.నం.204, డో.నం.3-27 సైట్ విస్తీర్ణం 118 చ.గ.లు. లేదా 99.12 చ.మీ.లు. ఆ ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవన నిర్మాణంలో సైట్ 600 చ.అ.లు. సైట్ బయట ఎ.లు. 53.20 సెంట్లు. మరియు **హద్దులు : తూర్పు : కోవూరి ఆంజనేయులు ఇల్లు 60 అ.లు., పడమర : కోవూరి సోమయ్య ఇల్లు 60 అ.లు., ఉత్తరం : చల్లా సాంబయ్య ఇల్లు 17.8 అ.లు., దక్షిణం : పంచాయతీ రోడ్డు 17.8 అ.లు.** | | | | | |
| 4 | 62788555 & 37918199 | ఆస్తి పై రుణం | 1. రెడ్డి చిన్న నాగరాజు, 2. రెడ్డి నాగలక్ష్మి | 30.06.2025 | INR 2,68,133.82/- |
| ఆంధ్రప్రదేశ్-521311, కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, ఉంగుటూరు మండలం, ఇందుపల్లి గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.190/1 లో డో.నం.1-25 సైట్ విస్తీర్ణం ఎ.లు. 0.09 సెంట్లు. తో ఆర్‌సిసి భవనం మరియు **హద్దులు : తూర్పు : రెడ్డి పార్వతి సైట్, పడమర : గద్దె రామానుజమ్మ సైట్, ఉత్తరం : రైల్వే రోడ్డు, దక్షిణం : రెడ్డి పెద నాగరాజు సైట్.** | | | | | |

మీకు తెలియజేయవలసినది ఏమనగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) కు బకాయిలను చెల్లించవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒకవేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైతే, దిగువసంతకాదారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ...

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
తేది : 15.07.2025
ప్రదేశం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్

YES BANK
**యస్ బ్యాంక్ లిమిటెడ్**
బ్రాంచ్ ఆఫీస్ : నెం.1-8-387, HUDA లేన్, అగ్రిస్సీ ప్లాజా, 2వ అంతస్తు, Opp ఎస్.పి.రోడ్డు, సికింద్రాబాద్-500003. తెలంగాణ.

**స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (క్రింద) (స్థిరాస్తి కొరకు)**

...

లోన్ ఖాతా నెం. MIC012401840630
13(2) నోటీసు తేది: 13-03-2025
స్వాధీనత తేది: 11-07-2025

... **అర్ & బి రోడ్డు, దక్షిణం:** అకునూరు ఆంజనేయులునాయుడు గారి ఆస్తి, **తూర్పు:** గూడూరు బాల రామారావు గారి ఆస్తి, **పడమర:** గూడూరు తారక నాగ వెంకట రామచంద్రరావు గారి ఆస్తి.

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన అన్ని బకాయిలు, కాస్ట్స్, చార్జీలు మరియు వ్యయాలను కలుపుకొని సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా అయిన అన్నిరకాల ఖర్చులను కలుపుకొని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయిని ఒకవేళ బహిరంగ ప్రకటన/టెండర్/ప్రయివేట్ ఒప్పందంకు సంబంధించిన నోటీసు ప్రకటన తేదీ కంటే ముందుగా ఒకవేళ బకాయిలను తిరిగి చెల్లించినట్టయితే సెక్యూర్డ్ ఆస్తిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించడం జరగదు లేదా బదిలీ చేయబడదు మరియు ఆ సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి బకాయిలను రాబట్టుకునే క్రమంలో ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవని తెలియజేయడమైనది.

తేది: 11.07.2025, స్థలం: విజయవాడ — సం/- (అధీకృత అధికారి), YES బ్యాంక్ లిమిటెడ్

motilal oswal
**మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : మోతిలాల్ ఓస్వల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400 025, ఇ మెయిల్ : hfquery@motilaloswal.com, సిఐఎన్ నంబరు : U65923MH2013PLC248741

**స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి/ల కొరకు)**

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

ఏదైతే దిగువసంతకందారు అయిన మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు యొక్క రసీదు తేది నుండి 60 రోజులలోగా పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీత/లు పిలుస్తూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది.
రుణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనం చేసుకోవడమైంది.

| క్ర. సం. | లోన్ ఒప్పందం నం./ రుణగ్రహీత/ సహ రుణగ్రహీత/ హామీదారుని పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి | స్వాధీనం చేసుకున్న తేది | స్థిరాస్తి వివరణ ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ కలిగి ఉన్న |
|---|---|---|---|---|
| 1. | LXMOVIJAYW5222-230644074 రుణగ్రహీత : ప్రసాద్ బేతపుడి, సహ రుణగ్రహీత : రామ సుందరి బేతపుడి | 07-11-2024 for Rs. 18,55,995/- | 09-Jul-25 | "శ్రీ లక్ష్మీ ఎన్‌క్లేవ్" రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2, ఎల్.పి.నం.19/1997, ప్లాట్ నం.23, ఆర్.ఎస్.నం.95/1, గొల్లపుడి గ్రామ పంచాయతీ విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా 0 0 లాన్‌కో టౌన్ షిప్ వద్ద 521225, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నం.22, పడమర : ప్లాట్ నం.24, ఉత్తరం : ఎ-33 వెడల్పు రోడ్డు, దక్షిణం : ఇతరుల ఆస్తి సరిహద్దు. |
| 2. | LXGUN00417-180067409 రుణగ్రహీత : ఆదినారాయణ పొతూరి, సహ రుణగ్రహీత : లక్ష్మి కట్టెర | 17-03-2025 for Rs. 10,53,867/- | 11-Jul-25 | డో.నం.149-5-34వ మింజుమల్ మూల్యాంకనం నం.564, గొల్లపుడి గ్రామ కంతం, శ్రీ సీతా రామ స్వామి గుడి వద్ద గొల్లపుడి గ్రామ పంఆచయతీ ముప్పాళ్లు మండలం గుంటూరు జిల్లా 0 0 522408, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. సరిహద్దులు : తూర్పు : బజారు 16, పడమర : గోపు జగన్నాథం మరియు ఇతరులకు చెందిన సైట్ 16, ఉత్తరం : గోపు నరసింహారావుకు చెందిన సైట్ 47, దక్షిణం : ప్రతి నాగభూషణంకు చెందిన సైట్ 46'6". |

ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని పేర్కొనడమైనది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

ప్రదేశం : విజయవాడ
తేది : 15.07.2025
సం/- అధీకృత అధికారి
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్** — IDFC FIRST Bank
**(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)**
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

**అనుబంధం- IV (రూల్ 8(1) స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)**

ఏదైతే, దిగువసంతకందారు అయిన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. చెల్లింపు మరియు రియలైజేషన్ వరకు డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు క్రింద జోడించబడిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాని తిరిగి చెల్లించమని రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలను పిలువడమైనది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.

| లోన్ అకౌంట్ నంబరు | రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ హామీదారుల పేరు | తనఖా ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీసు తేది | డిమాండ్ నోటీసు బకాయి మొత్తం (రూ.లో) | స్వాధీనం తీసుకున్న తేది మరియు విధానం |
|---|---|---|---|---|---|
| 64543706 | 1. అచ్చి రంగారావు, 2. అచ్చి వెంకటేశ్వరమ్మ | ఆంధ్రప్రదేశ్-521211, కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, ఆగిరిపల్లి మండలం, ఏదులగూడెం గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.192/1 లో ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం 847 చ.గ.లు. ఆర్‌సిసి భవనం మరియు **హద్దులు : తూర్పు** : ముసునూరు వెంకట మోహనరావు ఆస్తి, **పడమర** : పంచాయతీ రోడ్డు, **ఉత్తరం** : పార్టీ పంచాయతీ కార్యాలయం మరియు పార్టీ పంచాయతీ రోడ్డు, **దక్షిణం** : ఏలప్రోలు మురళీకృష్ణారావు మరియు బొబ్బ ప్రభాకరరావు ఆస్తి. | 16.04.2025 | Rs. 18,03,997.53/- | 07.07.2025 స్వాధీనత |
| 114930082 | 1. గుడవల్లి రమేష్, 2. గుడవల్లి వీరమ్మ | కృష్ణాజిల్లా, కవుతారం సబ్ రిజిస్ట్రీ, గుడ్లవల్లేరు మండలం, దొకిపర్రు గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.443/1, డో.నం.5-105-1 సైట్ విస్తీర్ణం 154 చ.గ.లు. తో ఆర్‌సిసి భవనం ఇల్లు మరియు **హద్దులు : తూర్పు** : గుడవల్లి రమేష్ సైట్, **పడమర** : గుడవల్లి రాజు సైట్, **ఉత్తరం** : బజారు, **దక్షిణం** : పెదపుడి కోటేశ్వరరావు సైట్. | 29.03.2025 | Rs. 6,97,172.07/- | 07.07.2025 స్వాధీనత |

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు చెల్లింపు/ రియలైజేషన్ వరకు డిమాండ్ నోటీసు తేది నుండి తదురి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి డిమాండ్ నోటీసు లో పేర్కొన్న మొత్తంతో చెల్లించి జరుపవలెను.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
తేది : 07.07.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

# జమ్ము కాశ్మీర్ సిఎం తోసివేత

- ఎల్‌జి యంత్రాంగం దౌర్జన్యం
- ఆంక్షలను ధిక్కరించి... అమరవీరులకు ఘన నివాళి !
- అడ్డంకుల కంటే ఉన్నతంగా మా సంకల్పం : సిఎం ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తమ ఆధీనంలోని లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా... అమరవీరులకు నివాళులర్పించేందుకు వెళ్లిన జమ్ముకాశ్మీర్ సిఎంపై దౌర్జన్యానికి పాల్పడింది. అమరవీరుల దినోత్సవమైన ఆదివారం నేతలందరినీ గృహ నిర్బంధం చేసిన లెఫ్టినెంట్ గవర్నర్ యంత్రాంగం సోమవారం కూడా శ్మశాన వాటిక వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, నివాళులర్పించేందుకు ఎవరూ వెళ్లకుండా అడ్డుకుంది. లెఫ్టినెంట్ గవర్నర్ పాలనా యంత్రాంగం వైఖరిని ధిక్కరించి జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తన సీనియర్ మంత్రులు, ఎంఎల్‌ఎలతో కలిసి సోమవారం శ్రీనగరంలోని మజర్-ఇ-షుహదా చేరుకున్నారు. డోగ్రా పాలకుడికి వ్యతిరేకంగా 1931 జులై 13న తిరుగుబాటు చేసిన 22మంది పౌరులను ఊచకోత కోసిన ప్రాంతమైన ఖ్వాజా బజార్‌లోని నక్ష్‌బండ్ సాహిబ్ సమాధి వద్దకు అబ్దుల్లా నడుచుకుంటూ వెళ్లారు. సమాధి ప్రవేశమార్గాన్ని భద్రతా బలగాలు మూసివేయడంతో ముఖ్యమంత్రి ఆ ఆవరణ గోడ ఎక్కి దూకి లోపలకు వెళ్లారు. అక్కడ ముఖ్యమంత్రి నివాళులు అర్పించకుండా నిలువరించేందుకు పోలీసు అధికారి ఒకరు ప్రయత్నించారు. నెట్టివేసేందుకు ప్రయత్నించినా, నివాళులర్పించే వరకూ వెనక్కివెళ్లేది లేదని సిఎం, మంత్రులు స్పష్టం చేశారు. అనంతరం అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా కూడా పార్టీ నేతలతో కలిసి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సెక్యూరిటీ చెక్‌పాయింట్లను దాటుకునేందుకు గానూ సీనియర్ కేబినెట్ మంత్రి సకీనా ఇట్టూ కూడా ద్విచక్ర వాహనంపై ఆ ప్రదేశానికి చేరుకున్నారు.

నక్ష్‌బండ్ సాహిబ్ సమాధి వద్ద నివాళి అర్పించడానికి గోడ దూకి లోపలికి వెళుతున్న జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా

### నా నేరం ఏమిటి? : సిఎం ఆగ్రహం

"ఈ చట్ట పరిరక్షకులు నన్ను తోసేశారు, పెనుగులాటల్లో పక్కకు నెట్టేశారు. నా నేరం ఏమిటి? 1931 జులై 13నాటి అమరవీరుల సమాధుల వద్దకు నివాళులు అర్పించాలనుకోవడమేనా? యూనిఫారంలో వున్న వారు కొన్నిసార్లు చట్టాన్ని కూడా మరిచిపోతుంటారు. నన్నెవ్వరూ ఆపలేరు, నన్నెవరూ కొట్టలేరు, వారు అడ్డంకులు ఏర్పాటు చేశారు, కానీ మా సంకల్పం అంతకంటే ఉన్నతంగా వుంది. " అని సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. "శాంతి భద్రతలను పరిరక్షించడమే మా బాధ్యత అని చెప్పుకునేవారు నివాళి అర్పించడానికి మమ్మల్ని అనుమతించకపోవడం దురదృష్టకరం, అక్కడకు వెళ్లాలని కంట్రోల్ రూమ్‌కు చెప్పగానే బంకర్ వెహికల్‌ను ఆదివారం అర్ధరాత్రి వరకు మా నివాసం బయట పార్క్ చేసి వుంచారు. ఈ రోజు కూడా వాహనాలు అడ్డుపెట్టి మమ్మల్ని అడ్డుకోవాలని చూశారు. జులై 13న ఆ ఆంక్షలు వుంటే, ఈ రోజున ఏ చట్టం కింద నన్ను ఆపారు? " అంటూ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

'ఇది స్వేచ్ఛాయుతమైన దేశం. కానీ ఎల్‌జి యంత్రాంగం మాత్రం మేం వారి బానిసలమని అనుకుంటారు., కానీ మేం ప్రజలకు సేవకులమని' అన్నారు. తమ పార్టీ పతాకాన్ని చించివేయడానికి కూడా వారు ప్రయత్నించారని అన్నారు. ఈరోజు ఆపితే రేపు వస్తాం, లేదా వచ్చే నెల వస్తాం, అంతేకానీ వారు మమ్మలను ఆపలేరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఎన్‌సి ఎంఎల్‌ఎ తన్వీర్ సాదిక్ మాట్లాడుతూ, ఎన్నికైన ప్రభుత్వాన్ని ఎన్నికవని ప్రభుత్వం నిర్బంధించడం భారతదేశ చరిత్రలో ఇదే మొదటిసారని వ్యాఖ్యానించారు. జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం లేదని ప్రపంచానికి చాటి చెప్పాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అబ్దుల్లాకు జరిగిన ఘటన దిగ్భ్రాంతికరం, సిగ్గుచేటైన విషయమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ట్వీట్ చేశారు.

### ఏకపక్షంగా అమరవీరుల దినోత్సవ సెలవు రద్దు చేసిన కేంద్రం

ఆనాడు చనిపోయింది అమరవీరులు కాదు, అల్లరి మూక అంటూ బిజెపి ప్రభుత్వం అమరవీరుల దినోత్సవం రోజున గల సెలవును రద్దు చేసింది. 2019లో జమ్ము కాశ్మీర్ ప్రత్యేక హోదాను కేంద్రం రద్దు చేసిన తర్వాత నుండి అధికారిక సెలవు దినాల జాబితాలో జులై 13ని తొలగించారు. అమరవీరులకు నివాళి అర్పించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఆదివారం అధికార పార్టీతోసహా వివిధ పార్టీల నేతలు వెళ్లనివ్వకుండా లెఫ్టినెంట్ గవర్నర్ యంత్రాంగం అడ్డుకుంది.

## జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలి

- సిపిఎం

**న్యూఢిల్లీ :** శ్రీనగర్‌లో అమరవీరులకు నివాళులర్పించేందుకు నక్ష్‌బాండ్ సాహిబ్ సమాధి వద్దకు వెళ్లిన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాపై పోలీసులు దాడి చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. 1931 జులై 13న డోగ్రా ఆర్మీ 22మందిని చంపివేసింది. వారికి నివాళులు అర్పించేందుకు ముఖ్యమంత్రి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అలాగే అమరవీరులకు నివాళులు అర్పించేందుకు ఆదివారం వెళ్లనివ్వకుండా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు, ఎంఎల్ఎ మహ్మద్ యూసుఫ్ తరిగామితో సహా వివిధ రాజకీయ నేతలను గృహ నిర్బంధం చేయడాన్ని కూడా పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది.

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తన సొంత ఆదేశాలను, తిరోగమన వైఖరులను అమలు చేయడానికి ప్రయత్నిస్తోంది. అమరవీరుల దినోత్సవం నాడు గల సెలవును రద్దు చేయడమే అందుకు ఉదాహరణ. మరోవైపు స్వాతంత్ర సమరయోధుల హత్యకు బాధ్యుడైన మహారాజా జయంతిని సెలవుదినంగా ప్రకటించింది. ప్రజలచే ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాన్ని సజావుగా పనిచేయనివ్వకుండా కేంద్రప్రభుత్వం నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ విఘాతం కలిగిస్తున్నారని పొలిట్‌బ్యూరో ఆ ప్రకటనలో పేర్కొంది. జమ్మూ కాశ్మీర్ ప్రజల మనోభావాలతో ఆడుకోవడాన్ని ఆపేయాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. అమరవీరుల దినోత్సవం నాడు సెలవు దినాన్ని పునరుద్ధరించాలని, జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను గౌరవించి, పరిరక్షించాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రిపై, రాజకీయ నేతలపై, రాష్ట్ర ప్రజలపై దాడి చేసినందుకు లెఫ్టినెంట్ గవర్నర్ క్షమాపణ చెప్పాలని కోరింది.

## 9 రాష్ట్రాలకు సిజెలు నియామకం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి (సిజె)గా అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు సిజెగా సేవలందిస్తోన్న జస్టిస్ అపరేష్ కుమార్ బదిలీపై తెలంగాణ హైకోర్టుకు రానున్నారు. ఈ మేరకు సోమవారం దేశంలోని 5 రాష్ట్రాలకు సిజెల నియామకం, నాలుగు రాష్ట్రాలకు సిజెల బదిలీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. తాజాగా మొత్తం 9 రాష్ట్రాలకు సిజెల నియామకం/బదిలీలకు సంబంధించి సుప్రీంకోర్టు కొలిజీయం సిఫార్సులను రాజ్యాంగం కల్పించిన అధికారాలతో రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రాం మేఘావాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. సిజెల నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జస్టిస్ మనీంద్ర మోహన్ శ్రీవాస్తవను రాజస్థాన్ నుంచి మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను త్రిపుర నుంచి తెలంగాణ హైకోర్టుకు, జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావును ఝార్ఖండ్ నుంచి త్రిపుర, జస్టిస్ కెఆర్ శ్రీరామ్‌ను మద్రాస్ నుంచి రాజస్థాన్‌కు బదిలీ అయ్యారు. అలాగే మధ్యప్రదేశ్ యాక్టింగ్ సిజెగా ఉన్న జస్టిస్ సంజీవ్ సచ్ దేవ్ ఆ రాష్ట్రానికి సిజెగా, ఢిల్లీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ విభు బక్రూను కర్ణాటక సిజెగా, పాట్నా హైకోర్టు యాక్టింగ్ సిజె జస్టిస్ అశుతోష్ కుమార్‌ను గౌహతి సిజెగా, పాట్నా జడ్జ్ జస్టిస్ విపుల్ మనుభాయ్ పంటోలిని పాట్నా సిజెగా, హిమాచల్‌ప్రదేశ్ జడ్జ్ జస్టిస్ టిఎస్ చౌహాన్‌ను ఝార్ఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్

- మొత్తం 10 మంది బదిలీ

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

ఎపి హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన మద్రాస్ హైకోర్టు జడ్జిగా ఉన్నారు. అక్కడి నుంచి రాష్ట్రానికి బదిలీ చేయాలన్న సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సును రాష్ట్రపతి ఆమోదించారు. జస్టిస్ బట్టు దేవానంద్ గతంలోనూ రాష్ట్ర హైకోర్టు జడ్జిగా పని చేశారు. ఈయన ఆంధ్రా యూనివర్సిటీ లా కాలేజ్ నుంచి బిఎల్ పూర్తి చేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తు జస్టిస్ సంజయ్ పాల్‌ను కోల్‌కతా హైకోర్టుకు, జస్టిస్ తడకమల్ల వినోద్ కుమార్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు.

## మరికొద్ది గంటల్లో భూమిపైకి శుభాంశు శుక్లా బృందం



**కాలిఫోర్నియా :** యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాముల బృందం మరికొద్ది గంటల్లో భూమికి తిరిగిరానుంది. ఐఎస్ఎస్ నుండి డ్రాగన్ అంతరిక్ష నౌక విడివడడం (అన్‌డాకింగ్) విజయవంతంగా పూర్తయింది. చివరి నిముషంలో చేపట్టాల్సిన తుది సోదాలు, తనిఖీలు అన్నీ పూర్తి చేసుకుని మధ్యాహ్నం 2.37గంటల సమయంలో డ్రాగన్ హేచ్ మూసుకుపోయింది. అంతకుముందే మొత్తంగా నలుగురు వ్యోమగాములు డ్రాగన్‌లోకి ప్రవేశించారు. సుమారుగా 22గంటల పాటు ప్రయాణించిన అనంతరం మంగళవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో కాలిఫోర్నియా తీరంలో డ్రాగన్ దిగుతుందని భావిస్తున్నారు. అనంతరం వ్యోమగాములందరినీ వారం రోజుల పాటు క్వారంటైన్‌కు తరలిస్తారు. జూన్ 25న ఫ్లోరిడా నుండి డ్రాగన్ స్పేస్ కేప్సూల్‌లో ఐఎస్ఎస్‌కు చేరుకోవడంతో ఈ బృందం ప్రయాణం ఆరంభమైంది. ఐఎస్ఎస్‌లో వున్న సమయంలో శుక్లా భారత్‌కు సంబంధించిన ఏడు మైక్రో గ్రావిటీ ప్రయోగాలు నిర్వహించారు. రోదసీలో వ్యోమగాముల మానసిక ఆరోగ్యంపై కూడా అధ్యయనం చేశారు. రోదసీలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు జరిగే నష్టంపై కూడా శుక్లా అధ్యయనం చేశారు. దీర్ఘకాలం పాటు రోదసీలో వుండేందుకు, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రయోగాలకు కీలకమైన డేటాను అందించేందుకు ఈ ప్రయోగాలు ఉద్దేశించబడ్డాయి. ఆదివారం యాక్సియం సిబ్బందికి నాసా ఎక్స్‌పెడిషన్ బృందం సాంప్రదాయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆ కార్యక్రమంలో శుక్లా మాట్లాడుతూ, ప్రపంచంలోని భిన్న ప్రాంతాలకు చెందిన వారందరం ఒక ఉమ్మడి లక్ష్యం కోసం పనిచేసినప్పుడు మానవాళి ఏం చేయగలదో అన్నది అర్ధమవుతుందని, నిజంగా ఇది అత్యద్భుతమైన విషయమని వ్యాఖ్యానించారు.

## ఎల్‌ఐసి సిఇఒగా ఆర్ దొరైస్వామి బాధ్యతల స్వీకరణ

**ముంబయి :** దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసి నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ), మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆర్ దొరైస్వామి నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఎండి, సిఇఒగా ఉన్న సత్ పాల్ భాను నుంచి సోమవారం దొరైస్వామి బాధ్యతలను స్వీకరించారు. ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం.. దొరైస్వామి మూడు సంవత్సరాల పాటు లేదా అతను 62 సంవత్సరాల వయస్సు (28ఆగస్టు 2028) వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ హోదాలో కొనసాగుతారు. 39 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన ఆయన 17వ బ్యాచ్‌కు చెందిన డైరెక్ట్ రిక్రూట్ ఆఫీసర్. ఎల్‌ఐసిలో ఆపరేషన్స్, మార్కెటింగ్, టెక్నాలజీ, అకడమిక్స్‌లో విస్తృత నైపుణ్యం కలిగి ఉన్నారు. గతంలో మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎల్‌ఐసి మార్కెటింగ్, బ్యాంకాస్యూరెన్స్, గ్రూప్ బిజినెస్, కస్టమర్ రిలేషన్స్, ఫైనాన్స్, అప్లయన్స్ విభాగాలను చూశారు.

## రాష్ట్రానికి 10 అవార్డులు

- మంత్రి సవిత

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

వన్ డిస్టిక్, వన్ ప్రొడక్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌కు 10 అవార్డులు లభించాయని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ మంత్రి పియూష్ గోయల్ నేతృత్వంలో బుధవారం నాడిక్కడ 'వన్ డిస్టిక్, వన్ ప్రొడక్ట్' అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, పలు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో 29 అవార్డులు ఇస్తే అందులో 10 రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఏడు జిల్లాలకు వివిధ కేటగిరిలో అవార్డులు వచ్చాయన్నారు. వన్ డిస్టిక్, వన్ ప్రొడక్ట్ అవార్డుల్లో రాష్ట్రానికి గోల్డ్ అవార్డు దక్కిందన్నారు. అవార్డుల్లో ప్రధానంగా హస్తకళలు, హ్యాండ్ లూమ్స్‌కు పెద్దపీట వేశారని అన్నారు. గుంటూరు మిర్చి, శ్రీకాకుళం జీడి పప్పు, విజయనగరం బొబ్బిలి వీణ, తూర్పుగోదావరి పెద్దాపురం సిల్క్, బాపట్ల చీరాల సిల్క్ శారీస్, తిరుపతి వెంకటగిరి శారీస్‌కు అవార్డులు వచ్చాయని తెలిపారు.

## రహస్య రికార్డింగ్స్‌ను సాక్ష్యంగా స్వీకరించొచ్చు

- భార్యాభర్తల కేసులో 'సుప్రీం' తీర్పు

**న్యూఢిల్లీ :** వివాహ సంబంధాల విషయాలపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య జరిగిన రహస్య సంభాషణను సైతం కోర్టులో సాక్ష్యంగా స్వీకరించవచ్చని స్పష్టం చేసింది. పంజాబ్-హర్యానా హైకోర్టు నిర్ణయాన్ని తోసిపుచ్చింది. పంజాబ్‌లోని భటిండాకు చెందిన దంపతులు 1955 హిందూ వివాహ చట్టంలోని సెక్షన్-13 కింద విడాకుల కోసం ఫ్యామిలీ కోర్టుకెక్కారు. విచారణ సమయంలో భార్య తనను క్రూరంగా హింసిస్తుందంటూ భర్త ఆరోపించాడు. నిరూపించేందుకు కాల్ రికార్డింగ్స్ సీడీని ఫ్యామిలీ కోర్టుకు సాక్ష్యంగా చూపించాడు. భార్య వాదనల మేరకు సీక్రెట్ రికార్డింగ్స్‌ను గోప్యతా ఉల్లంఘనగా పరిగణించిన హైకోర్టు.. ఫ్యామిలీ కోర్టులో ఆధారంగా అనుమతించకూడదంటూ తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పుపై విచారించింది. రహస్య రికార్డింగ్స్‌ను సైతం ఆధారాలుగా స్వీకరించవచ్చని తీర్పును వెలువరించింది.

# విద్వేష ప్రసంగాలపై చర్యలు తీసుకోండి

- భావ ప్రకటనా స్వేచ్ఛను హరించొద్దు
- కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం
- పౌరుల్లో సోదరభావం ద్వేషాన్ని తగ్గిస్తుంది

**ప్రజాశక్తి -న్యూఢిల్లీ బ్యూరో**

దేశంలో ద్వేషపూరిత ప్రసంగాలపై చర్యలు తీసుకోవాలని కేంద్రం, రాష్ట్రాలను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆ ప్రసంగాల నియంత్రణకు చర్యలు కూడా చేపట్టాలని సూచించింది. అలా అని పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛ పవిత్రతను హరించకూడదని స్పష్టం చేసింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్టా పనోలీపై ఫిర్యాదు చేసిన వజాహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ద్వేషపూరిత ప్రసంగం అదుపు లేకుండా వ్యాప్తి చెందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్యాన్ని, సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ అవసరాన్ని నొక్కి చెప్పింది. పౌరులలో సోదరభావం పెరిగితే ద్వేషం తగ్గుతుందని స్పష్టం చేసింది. పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛ అనే రాజ్యాంగ హక్కులను కాపాడుతూ, అటువంటి కంటెంట్‌ను నియంత్రించడానికి మార్గాలను కనుగొనాలని కేంద్రం, రాష్ట్రాలను కోరింది. 'విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు

అర్థం కావట్లేదు? ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలి. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అలాంటి ప్రసంగాలను ఎందుకు అసభ్యకరంగా, సరికానిదిగా భావించడం లేదు? పౌరుల మధ్య సోదరభావం ఉండాలి. అప్పుడే ద్వేషమంతా తొలగిపోతుంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందే' అని ధర్మాసనం పేర్కొంది.

'ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలి' అని ధర్మాసనం అభిప్రాయపడింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా, విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలను సుప్రీంకోర్టు కోరింది. వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కు అని, కానీ అది దుర్వినియోగం కావడం పెరుగుతోందని ధర్మాసనం పేర్కొంది. ప్రజల వాక్, వ్యక్తీకరణ ప్రాథమిక హక్కును ఆస్వాదించాలనుకుంటే, అది సహేతుకమైన పరిమితులతో ఉండాలని జస్టిస్ నాగరత్న అన్నారు. దాంతో పాటు విలువైన స్వేచ్ఛను ఆస్వాదించడానికి స్వీయ నియంత్రణ కూడా ఉండాలని పేర్కొన్నారు. పౌరులు తమను తాము ఎందుకు నియంత్రించుకోలేరని ప్రశ్నించారు. వారు ఈ హక్కు విలువను అర్థం చేసుకుని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. అలా చేయడంలో విఫలం అయితే, రాష్ట్రం జోక్యం అనివార్యమవుతుందని, అది ఎవరూ కోరుకోరని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రాథమిక విధుల్లో ఒకటి, కాబట్టి అది ఉల్లంఘనకు గురికాకూడదని స్పష్టం చేసింది.

### ఒకే వ్యక్తిపై బోలెడు ఎఫ్ఐఆర్‌లు ఎందుకు?

ఈ కేసుపై జూన్ 24న చేసిన విచారణ సందర్భంగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విశ్వనాథన్, ఎన్. కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం కేంద్రంతో సహా అసోం, ఢిల్లీ, హర్యానా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఏకీకతం చేయాలని కోరుతూ వజాహత్ ఖాన్ చేసిన పిటిషన్‌పై స్పందించాలని కోరింది.

## కేరళ నర్సును రక్షించడానికి ప్రయత్నిస్తున్నాం

- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

**న్యూఢిల్లీ :** యెమెన్‌లో ఉరిశిక్ష విధించబడిన కేరళ నర్సు నిమిష ప్రియ ప్రాణాలను రక్షించడానికి సాధ్యమైనంత మేర ప్రయత్నం చేస్తున్నామని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు కేంద్ర తరుపున హాజరైన భారత అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి ఈ విషయాన్ని తెలిపారు. నిమిష ప్రియ ఉరిశిక్షను నిలిపివేయడానికి కేంద్రం అవిశ్రాంతంగా కృషి చేస్తోం దన్నారు. ఈ నెల 16న నిమిష ప్రియకు ఉరిశిక్ష అమలు చేయనున్నారనే వార్తల నేపథ్యంలో 'నిమిష ప్రియ - ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' సంస్థ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సోమవారం ఈ పిటిషన్ విచారణలో 'నిమిష ప్రియకు ఉరిశిక్ష నిలిపివేయాలని స్థానిక ప్రాసిక్యూటర్‌కు ఆదివారం ఒక కమ్యూనికేషన్ కూడా పంపించాం' అని అటార్నీ జనరల్ తెలిపారు. దీంతో తదుపరి విచారణను ఈ నెల 18కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

**ప్రధాని జోక్యం చేసుకోవాలి : పినరయి విజయన్ విజ్ఞప్తి**

యెమెన్ జైలులో ఉన్న కేరళ నర్సు నిమిష ప్రియ విడుదల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోక్యం చేసుకుని, ఆమె ప్రాణాలను కాపాడాలని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు లేఖ రాశారు. నిమిష ప్రియ నిర్దోషిగా తిరిగి రావడానికి కృషి చేస్తున్న వారందరికీ కేరళ ప్రభుత్వం అండగా నిలుస్తుందని సోమవారం ఎక్స్ పోస్టులో పినరయి విజయన్ పేర్కొన్నారు. ఆదివారం కేరళ సిఎం ప్రధాని మోడీకి లేఖ రాశారు. ఇదే కేసు విషయంపై మార్చి 24,2025వ తేదీన విదేశాంగ మంత్రికి రాసిన లేఖను జత చేశారు. ఈ నెల 16న ఆమెను ఉరితీయనున్నట్లు మీడియా ద్వారా తెలిసిందని, సానుభూతి అర్హమైన కేసు కింద నిమిష ప్రియ కేసును పరిగణనలోకి తీసుకుని ఆమె ప్రాణాలను కాపాడడానికి సంబంధిత అధికారుల ద్వారా జోక్యం చేసుకోవాలని ప్రధానికి రాసిన లేఖలో విజయన్ విజ్ఞప్తి చేశారు.

## ఇంధన స్విచ్ లాకింగ్ వ్యవస్థలను తనిఖీ చేయండి

- డిజిసిఎ ఆదేశాలు

**న్యూఢిల్లీ :** ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడం వల్లే అహ్మదాబాద్ ప్రమాదం సంభవించిందన్న నివేదిక నేపథ్యంలో ఈ నెల 21 లోపున బోయింగ్ 737, 787 విమానాల్లో ఇంధన స్విచ్ లాకింగ్ వ్యవస్థలను తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలని విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) సోమవారం ఆదేశాలు జారీ చేసింది. 'అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) జారీ చేసిన 'స్పెషల్ ఎయిర్‌వర్తీనెస్ ఇన్‌ఫర్మేషన్ బులెటిన్స్ (ఎస్ఎఐబి) ప్రకారం ప్రస్తుతం వివిధ అంతర్జాతీయ, దేశీయ విమానయాన సంస్థలు తనిఖీలు ప్రారంభించినట్లు సమాచారం వచ్చిందని తెలిపింది.

## జిఎం విత్తనాలు తీసుకోవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు రోజుల పాటు ఈ సంప్రదింపులు జరగనున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం, సుంకాలు, వాణిజ్య అడ్డంకులపై చర్చించడం ఈ సమావేశాల లక్ష్యమని అధికారులు చెబుతున్నారు.

### ఏమిటి ప్రమాదం?

అమెరికా జిఎం పంటలతో మట్టి, జీవవైవిధ్యం దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. పురుగుమందుల ప్రభావం, దీర్ఘకాలిక వ్యాధులపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి, యుఎస్ పేటెంట్ల కారణంగా రైతులు తమ స్వేచ్ఛను కోల్పోనున్నారు. భారత సాంప్రదాయ వ్యవసాయం ప్రమాదంలో పడనుంది. సేంద్రీయ వ్యవసాయం పూర్తిగా దెబ్బతిననుంది. భారత్‌లోని మొక్కజొన్న, సోయాబీన్ తదితర సాంప్రదాయ విత్తనాలు, పంటలు పూర్తిగా కనుమరుగు అవుతాయి. విత్తనాల కోసం యుఎస్ కంపెనీలపై ఆధారపడేలా చేస్తాయి. ఈ విత్తనాల కారణంగా అమెరికాలోని రైతులు ఇప్పటికే తమ సాంప్రదాయ నైపుణ్యాలను కోల్పోయారు. మన దేశంలోనే అదే ప్రమాదం జరిగే అవకాశం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన స్థానిక విత్తనాలను భద్రపరచడం, సేంద్రీయ వ్యవసాయం కనుమరుగు కావడంతో తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### భూ, నీరు విషతూల్యం

జిఎం పంటలు ఎక్కువ రసాయనాల (హెర్బి సైడ్‌లు) వాడకాన్ని కలిగి ఉంటాయి. అమెరికాలో గ్లైఫోసేట్ వాడకం 28 శాతం పెరిగి భూసారం భారీగా తగ్గిపోయింది. జిఎం పంటల జన్యు కాలుష్యం వల్ల స్థానిక పంటలు దెబ్బతింటాయి. అమెరికాలో మందులను తట్టుకునే కలుపు మొక్కలు భారీగా ఎదిగాయి. దీంతో మరింతగా విషపూరిత రసాయనాలను ఉపయోగించాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి భారత్‌లోనూ ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. గ్లైఫోసేట్ వంటి రసాయనాలు క్యాన్సర్‌తో ముడిపడి ఉన్నాయని పలు అధ్యాయనాలు ఇప్పటికే గగ్గోలు పెడుతున్నాయి,. ఎక్కువ రసాయనాలు వాడటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చర్మ వ్యాధులు, శ్వాసకోస సమస్యలు పెరుగుతాయి. క్యాన్సర్, ఊబకాయం, మధుమేహం, వంధ్యత్వం వంటి సమస్యలకు దారితీయవచ్చు. స్థూలంగా ప్రజా ఆరోగ్యం దెబ్బతిననుంది. జన్యు కాలుష్యం సేంద్రీయ పంటలను కలుషితం చేస్తుందని అమెరికా అనుభవాలే చెబుతున్నాయి.

## ఓటర్ల నమోదు పేరుతో పౌరసత్వ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

మార్పులు చేసిన విత్తనాలను దేశంలోకి అనుమతించడం లేదని, గోధుమలు, మొక్కజొన్నలు, సోయాను జిఎం పంటలతో సహా జిఎం విత్తనాలను దిగుమతి చేసుకో వాలని అమెరికా ఒత్తిడి చేస్తోందని చెప్పారు. కేంద్రం తలొగ్గినట్లు వార్తలు వస్తున్నాయని, అదే జరిగితే రైతాంగానికి మరణ శాసనం అవుతుందని పేర్కొ న్నారు. డైరీ ఉత్పత్తుల దిగుమతి వల్ల ఎనిమిది కోట్ల మంది పాల ఉత్పత్తిదారులు దెబ్బతింటారని చెప్పారు. స్టీలు, అటోమొబైల్, ఫార్మాకు ఆంక్షలు పెడుతు న్నారని తెలిపారు. మల్టీ ప్రొడక్ట్ రిటైల్‌లోకి కార్పొరేట్ కంపెనీలు వస్తే దేశంలో వ్యాపారులు నష్టపోతారని పేర్కొన్నారు. డిజిటల్ డేటాను స్వేచ్ఛగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇటువంటి ప్రమాదకరమైన నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తెచ్చేదిశగా కార్యాచరణ చేపట్టాలని సిపిఎం నిర్ణయించిందని వివరించారు.

### పవన్ యోగనిద్రలో ఉన్నారు

రాజ్యాంగం ప్రకారం అన్ని భాషలూ సమానమని బి.వి.రాఘవులు తెలిపారు. హిందీని అనుసంధాన భాషగా ప్రోత్సహించాలేగానీ బలవంతంగా రుద్దకూడదని పేర్కొన్నారు. పవన్ బిజెపికి లొంగిపోయి ఎలా చెప్పాలో అర్థంగాక భాషలను చిన్నమ్మ, పెద్దమ్మగా వర్ణించారని పేర్కొన్నారు. మాతృభాషలో చదువు లేకుండా ఏ దేశమూ ముందుకు పోలేదని తెలిపారు. అన్ని భాషలూ పెట్టి ఏ ఒక్కభాష రాకుండా విజ్ఞానం నేర్చుకోలేని విధంగా రాష్ట్రం తయారవుతోందని తెలిపారు. గతంలో పవన్ దక్షిణాదిపై హిందీ రుద్దితే ఖబడ్దార్ అన్నారని, ఇప్పుడు ఆయనే హిందీని రుద్దాలంటున్నారని అన్నారు.

## రియల్ ఎస్టేట్ల కోసం ప్రభుత్వమా? : వి. శ్రీనివాసరావు

కరేడులో ఇండోసోల్‌కు భూములు తీసుకోవడాన్ని రైతులు పార్టీలకు అతీతంగా వ్యతిరేకిస్తున్నారని, తెలుగుదేశం ఎమ్మెల్యే ప్రజలను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కి భూములు తీసుకుంటామంటే తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. నిర్బంధంగా భూములు సేకరించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తోందని తెలిపారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబులిస్తూ ఏజెన్సీలో గ్రామసభతో సంబంధం లేకుండా భూములు తీసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే అభివృద్ధి పేరుతో 1.60 లక్షల ఎకరాలు తీసుకున్నారని, కృష్ణపట్నంలో 6000 ఎకరాలు, ప్రకాశంలో నిమ్జ్ కోసం తీసుకున్న 2500, దొనకొండలో 20 వేల ఎకరాలు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. కాకినాడ సెజ్‌లో పదివేల ఎకరాలు ఖాళీగా ఉందని, అక్కడ ఉన్న బిపిసిఎల్‌ను రామాయపట్నం తీసుకెళ్లి అక్కడున్న ఇండోసోల్‌ను కరేడులో పెడుతున్నారని తెలిపారు.

### గాడి తప్పిన విద్యా వ్యవస్థ

రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఇప్పటి వరకూ డిగ్రీ అడ్మిషన్లు చేపట్ట లేదని శ్రీనివాస రావు చెప్పారు. మంత్రి లోకేష్ విద్యావ్యస్థను గాడిలో పెట్టానంటున్నాడని, కానీ ప్రైవేటు కాలేజీలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ తీరు ఉందన్నారు. ఇప్పటికే మూడు లక్షల మంది పాఠశాల విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలకు వెళ్లిపోయారని తెలిపారు. డిగ్రీ అడ్మిషన్లు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం విద్యారంగంలో 117 జిఒ తెచ్చి 9 చీలికలు చేస్తే ఈ ప్రభుత్వం దాన్నే అమలు చేస్తోందని అన్నారు.

### రాజధాని రైతుల్లో ఆందోళన

రాజధాని భూసమీకరణ విషయంలో గతంలో భూములు ఇచ్చిన రైతులకు ఇంతవరకు ప్లాట్లు ఇవ్వలేదని, మరలా తెచ్చిపెడితే తమ పరిస్థితి ఏమిటనే ఆందోళన రైతుల్లో ఉందని అన్నారు. కౌలు, పెన్షన్ల చెల్లింపు పెండింగ్ ఉందని వివరించారు. గతంలో భూములిచ్చిన రైతులకే న్యాయం లేదు, మాకెలా జరుగుతుందనే భయం కొత్త సమీకరణ ప్రాంత రైతుల్లో తీవ్రంగా ఉందని అన్నారు. రాజధానిపై చట్టం చేస్తే కొంత ఆశలు ఉంటాయని అన్నారు. రైతుల నుండి తీసుకున్న భూములను ప్రైవేటు కంపెనీలకు మార్కెట్‌రేటు ప్రకారం ఇవ్వాలని అన్నారు. మొత్తంగా రాజధాని రైతుల్లో అభద్రతాభావం ఉందని తెలిపారు.

### పోలవరం నిర్వాసితుల గుండెల్లో రైళ్లు

గోదావరికి వరద వస్తోందంటే పోలవరం నిర్వాసితుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు ఇప్పటి వరకూ మూడుసార్లు ధరలు పెంచిన ప్రభుత్వాలు పునరావాస పరిహార లెక్కలు మాత్రం మార్చడం లేదని అన్నారు. 2004లో నిర్ణయించిన కాంటూర్ లెక్కలనే ఇప్పటికీ కొనసాగిస్తు న్నారని అన్నారు. డయాఫ్రం వాల్ దెబ్బతింటే రాష్ట్రం ప్రభుత్వం రీయింబర్స్ చేసిందని, పునరావాసులకు మాత్రం న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. పోల వరంలో గతంలో సేకరించిన భూములను జనసేన ఎమ్మెల్యే తదితరులు లీజుకు ఇచ్చారని అన్నారు. నిర్వాసితుల పేరుతో అధికార పార్టీ నాయకుల భూ మాఫియా నడుస్తోందని వివరించారు.

## పోర్టుల రంగంలో పిపిపి

(మొదటి పేజీ తరువాయి)

పునర్నిర్మించేందుకు దోహదపడుతుందన్నారు. విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు కొత్త పోర్టుల అభివృద్ధి జరుగుతోందని, ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళికతో ఉన్నారని తెలిపారు. బిమ్స్‌టెక్ సెక్రటరీ జనరల్ ఇంద్రమణి పాండే మాట్లాడుతూ విశాఖలో బిమ్స్‌టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ మారిటైం ట్రాన్స్‌పోర్టు సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పోర్టుల్లో రియల్ టైమ్ కార్గో, ట్రాకింగ్ గ్రీన్ పోర్టు దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. షిప్పింగ్ కార్యదర్శి టికె రామచంద్రన్ (ఐఎఎస్) మాట్లాడుతూ కోస్టల్ షిప్పింగ్, క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సి ఉందని, గత పదేళ్ల కంటే పోర్టుల ద్వారా సరుకు రవాణా గణనీయంగా పెరిగిందని వివరించారు. కాన్‌క్లేవ్ వేదికపైకి విశాఖపట్నం పోర్టు అథారిటీ (విపిఎ) చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అతిథులను సాదరంగా ఆహ్వానించారు. తన పర్యటనలో మంత్రి సోనోవాల్ పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. పోర్టులో ఆయిల్ రిఫైనరీ బెర్త్-2ను, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న అజశర్మ

## పాడేరు ఆస్పత్రిలో వైద్య సిబ్బందిని నియమించండి : ఎ అజశర్మ

**ప్రజాశక్తి - పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)**

పాడేరులోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ అజశర్మ కోరారు. పాడేరులోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని సోమవారం ఆయన సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను కలిసి వైద్య సిబ్బంది, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పారిశుధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోగుల తాకిడికి తగ్గట్టుగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది జూన్‌కు పాడేరులో మెడికల్ కాలేజీ, ఆస్పత్రి విభాగాల నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ నేటికీ నిర్మాణాలు పూర్తి కాలేదన్నారు. శానిటేషన్ వర్కర్లకు, సెక్యూరిటీ సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా ఆస్పత్రికి సొంతంగా ఒక్క అంబులెన్స్ కూడా లేదన్నారు. వైద్యాధికారుల నివాసం కోసం క్వార్టర్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్కానింగ్ విభాగంలో అల్ట్రా సౌండ్ టెక్నీషియన్ లేరన్నారు. స్కానింగ్‌ల వద్ద రోగులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. జిల్లా ఆస్పత్రిలో మహాప్రస్థానం వాహనం లేకపోవడం శోచనీయమని తెలిపారు. మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే రోగులకు కొంతమేరకు మౌలిక వసతులు అందుతాయన్నారు. అజశర్మ వెంట ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్మాన పడాల్, బాలదేవ్, జిల్లా నాయకులు తిరుపతిరావు, సిఐటియు నాయకులు ఎల్ సుందరరావు ఉన్నారు.

# పోలవరం నిర్వాసితుల కోసం భూ సేకరణ

- రహస్యంగా రెడ్డిగణపవరంలో గిరిజనేతరులతో గ్రామసభ
- సమాచారం ఇవ్వకుండా ఎలా నిర్వహిస్తారని గిరిజనుల నిరసన
- అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

రెవెన్యూ అధికారులపై చర్యలు కోరుతూ నినదిస్తున్న గిరిజనులు

**ప్రజాశక్తి - బుట్టాయగూడెం (ఏలూరు జిల్లా)**

రెవెన్యూ అధికారులు ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరంలో రహస్యంగా గిరిజనేతరులతో సోమవారం గ్రామసభ నిర్వహించడానికి యత్నించడం చర్చనీయాంశమైంది. పంచాయతీ పాలకవర్గానికిగాని, గ్రామస్తులకుగాని ఎటువంటి సమాచారమూ ఇవ్వకుండా పోలవరం నిర్వాసితుల కోసం భూసేకరణ చేపట్టేందుకు సాక్షాత్తూ తహశీల్దార్ చలపతిరావు ఆధ్వర్యాన సర్వేయర్, విఆర్‌ఒ, విఆర్‌ఎలు రెడ్డిగణపవరం సచివాలయంలో అధికార పార్టీకి చెందిన ముగ్గురు గిరిజనేతరులతో గ్రామసభ ఫ్లెక్సీ పెట్టి కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలిసిన గిరిజనులు, సిపిఎం నేతలు అక్కడికి చేరుకొని గ్రామస్తులకు తెలియకుండా గ్రామసభ ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. వెంటనే ఫ్లెక్సీ తీసివేసి గ్రామసభ కాదని, ముగ్గురు గిరిజనేతరులు భూములు ఇస్తామని ముందుకొచ్చారని వారిని పిలిచి మాట్లాడుతున్నామని తహశీల్దార్ సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. గిరిజనులు దీనిపై అభ్యంతరం చెప్తూ రహస్యంగా గ్రామసభ నిర్వహించాల్సిన అవసరం ఏమిటని నిలదీశారు. కొద్దిసేపటికి బుట్టాయగూడెం పోలీసులు రంగప్రవేశం చేసి నేతలతో మాట్లాడారు. తహశీల్దార్, రెవెన్యూ సిబ్బందిని గుట్టుచప్పుడు కాకుండా అక్కడి నుంచి తరలించారు. దీంతో రెవెన్యూ, పోలీసు అధికారుల తీరును నిరసిస్తూ సచివాలయం వద్ద గిరిజనులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన చట్టాలకు విరుద్ధంగా గ్రామస్తుల ప్రమేయం లేకుండా గ్రామసభ పేరుతో భూ సేకరణ చేపట్టడం చట్టరీత్యా నేరమన్నారు.

పోలవరం నిర్వాసితులకు భూసేకరణ చేయడానికి తాము వ్యతిరేకం కాదని, వివాదాల్లో లేనటువంటి భూములను నిర్వాసితుల కోసం కొనుగోలు చేయాలని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.మంగరాజు మాట్లాడుతూ తాత, ముత్తాతల కాలం నుండి గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వకపోగా, ఆ భూములను గిరిజనేతరుల పేరుతో రికార్డులు తారుమారు చేస్తూ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో అమ్మకాలు చేపట్టాలని చూడడం అన్యాయమన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనుల సాగులో ఉన్నటు వంటి భూములను, ఎల్‌టిఆర్ భూములను రికార్డు పరిశీలన చేయాలని, టైటిల్ వెరిఫికేషన్ చేయాలని ఆయన కోరారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించిన తహశీల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు పోలోజు నాగేశ్వరరావు, కారం భాస్కర్, రెడ్డి గణపవరం గ్రామ మాజీ సర్పంచి కోర్సా జలపాలు, మాజీ ఎంపిటిసి పూనెం దుర్గారావు, గ్రామ గిరిజనులు నాయకత్వం వహించారు.

## విజయనగరం జిల్లాలో నాల్కో ఆధారిత అల్యూమినియం పరిశ్రమ

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరిన కొండపల్లి శ్రీనివాస్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

విజయనగరం జిల్లాలో నాల్కో ఆధారిత గ్రీన్‌ఫీల్డ్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి జి కిషన్‌రెడ్డిని రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. దీనిపై సోమవారం నాడు ఢిల్లీలో కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. విజయనగరంలో అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ఆ ప్రాంతం విశేష అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఒడిశాలోని ధమంజోడి నాల్కో దీనికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, త్వరితగతిన చేరుకునే రవాణా వ్యవస్థ అందుబాటులో ఉన్నందున ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో సమగ్ర పారిశ్రామిక వాతావరణాన్ని ఏర్పాటు చేయొచ్చని తెలిపారు. స్మెల్టర్ పరిశ్రమ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన విజయనగరం జిల్లాలో భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని, దీనివల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వివరించారు. ప్రాజెక్టు అమలుకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ ప్రతిపాదన రాష్ట్రంలో పారిశ్రామిక వికేంద్రీకరణ, వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడుల ప్రోత్సాహంలో ముందడుగు అవుతుందని మంత్రికి తెలిపారు.

**రైతులు, కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి**

గుంటూరు లోక్‌సభ నియోజకవర్గంలో అమరావతి, తాడికొండ మండలాల్లో సహా సిఆర్‌డిఎ గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు, కూలీలకు స్థిరమైన ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. జక్కంపూడిలో లఖ్‌పతిదీదీ ఇండస్ట్రియల్ పార్కు, గుంటూరు జిల్లా మోతడక గ్రామంలో మిర్చి, పచ్చళ్ల లైవ్లీహుడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పర్యటనలో సెర్ప్ సిఇఒ వాకాటి కరుణ, అదనపు సిఇఒ శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ప్రొఫెసర్ల నియామకం వాయిదా

- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కాంట్రాక్టు విధానంలో ప్రొఫెసర్ పోస్టుల నియామకాన్ని వాయిదా వేయాలని అధికారులను వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. అర్హత నిబంధన సడలింపు మేరకు అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించిన అనంతరం అవసరాల మేరకు ఈ నియామకాలను పరిశీలించాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ వైద్య సంఘం (ఎన్‌ఎంసి) నియమాల మేరకు నూతన, పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసేందుకు, అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పించేందుకు కనీస అర్హతల్లో మినహాయింపు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని వెల్లడించారు. ఏడాది బోధనానుభవం ఉన్న అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి వైద్య, విద్య ప్రవేశాలకు ఎన్‌ఎంసి అనుమతి పొందడానికి వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

## గంజాయి సాగును ప్రోత్సహించే కింగ్‌పిన్స్‌పై దృష్టి

- హోంమంత్రి అనిత

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో గంజాయి సాగును ప్రోత్సహించే కింగ్‌పిన్స్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇప్పటి వరకు ఏడుగురికి చెందిన రూ.7.75 కోట్ల ఆస్తులను కూడా సీజ్ చేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ఈగల్ ఐజి రవికృష్ణతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గతేడాది కాలంలో సుమారు 831 కేసులను బుక్‌చేసి, 2,114 మందిని అరెస్టు చేయడంతోపాటు 23,770 కేజీల గంజాయిని, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను సీజ్ చేశామన్నారు. వీటితోపాటు 293 వాహనాలను సీజ్ చేశామన్నారు. గంజాయి సాగు, అమ్మకాలను అరికట్టడంతో పాటు గిరిజనుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు విద్య, వైద్య, ఎక్సైజ్, గిరిజన సంక్షేమం, హోంమంత్రితో ప్రభుత్వం ఒక సబ్‌కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ నేతృత్వంలో అమరావతి హెడ్‌క్వార్టర్స్‌గా, రాజమహేంద్రవరం, విశాఖ కేంద్రాలుగా ఈగల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. అదే విధంగా 26 జిల్లాల్లో ఈగల్ సెల్స్‌ను ఏర్పాటు చేసి గంజాయి, డగ్స్ నియంత్రకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఆపరేషన్ గరుడలో భాగంగా 100 జాయింట్ టీమ్‌లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులపై కూడా దాడులు నిర్వహించి డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్-1940ని ఉల్లంఘించినట్లుగా 150 మెడికల్ షాపులను గుర్తించి సీజ్ చేశామన్నారు. గిరిజనుల జీవనోపాధికి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఏడాది కాలంలో 40 లక్షల మొక్కలను పంపిణీ చేయడంతో పాటు ఆర్థికసాయాన్ని కూడా ప్రభుత్వం అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు.


## ఫ్రీవరల్డ్ ఎక్స్‌పోర్ట్స్

ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) కొరకు
గోయింగ్ సన్‌సర్న్‌గా కంపెనీ లేదా అసెట్స్ బ్లాకుల అమ్మకం ప్రకటన

**నమోదిత కార్యాలయం: నెం.45, ఫస్ట్ మెయిన్ రోడ్, గాంధీ నగర్, అడయార్, చెన్నై తమిళనాడు-600 020.**
**CIN: U51420TN2004PTC052776**
**(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 కింద అమ్మకం)**

ఫ్రీవరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో) ('కార్పొరేట్ డెటార్') అమ్మకానికి బిడ్‌లను ఆహ్వానించడానికి లేదా కార్పొరేట్ రుణగ్రహీత యొక్క లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన దిగువ చరాస్తులు మరియు స్థిరాస్తుల అమ్మకానికి లేదా గోయింగ్ కన్‌సర్న్‌గా ఇ-వేలం ద్వారా **"ఎక్కడ ఎలావున్నది మరియు అక్కడ అలాగే మరియు రికోర్స్ లేకుండా ప్రాతిపదికన"** బిడ్‌లను ఆహ్వానించడానికి ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. అమ్మకం వెబ్‌సైట్: https://ibbi.baanknet.com/eauction-ibbi ద్వారా దిగువ సంతకందారు ద్వారా విక్రయం జరుగుతుంది.

**ఇ-వేలం కొరకు ముఖ్యమైన తేదీల షెడ్యూలు**

| | |
|---|---|
| బిడ్ పత్రాలు సమర్పించుటకు చివరి తేదీ | బుధవారం, 30 జూలై, 2025 |
| వేలం క్రింద ఆస్తులపై తగిన శ్రద్ధ మరియు తనిఖీ | బుధవారం, 30 జూలై, 2025 (శ్రీ.సుధాన్షు పాండే మొబైల్ నెంబరుకి ఒకరోజు ముందస్తు సమాచారంతో) ఉ.11:00గం.ల నుండి సా.5.30 గం.ల మధ్య ఆదివారాలు మరియు రాష్ట్ర సెలవులు మినహా) |
| ధరావత్తు చెల్లింపు చివరి తేదీ మరియు సమయం | శుక్రవారం, 01 ఆగష్టు, 2025 మ.12.00గం.లు |
| 7వ ఇ-వేలం తేదీ మరియు సమయం | సోమవారం, 04 ఆగష్టు, 2025 లాట్-1 కొరకు- మ.12.00గం.ల నుండి మ.2.00 గం.లు లాట్-2 కొరకు- మ.3.30గం.ల నుండి సా.5.30 గం.లు |
| అత్యధిక బిడ్డరుదారు డిక్లరేషన్ | మంగళవారం, 05 ఆగష్టు, 2025 |
| సఫలీకృత బిడ్డరుదారు డిక్లరేషన్ | శుక్రవారం, 8 ఆగష్టు, 2025 |

వేలం రెండు లాట్‌లను కలిగి ఉంటుంది మరియు నిర్దేశించిన ఫార్మాట్‌లో లిక్విడేటర్ (ఆన్‌లైన్ లేదా హార్డ్ కాపీ)కి బిడ్‌లు సమర్పించబడతాయి. లాట్-1 కోసం విజయవంతమైన బిడ్డర్ లేనప్పుడు మాత్రమే లాట్-2లోని బ్లాకుల వేలం ప్రారంభమవుతుంది. పూర్తి ఇ-వేలం యొక్క వివరణాత్మక నిబంధనలు & షరతులతో పాటు బిడ్ ఫారమ్‌ప్రక్రియను వెబ్‌సైట్: https://ibbi.baanknet.com/eauction-ibbi నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

| క్ర.సం. | వివరణ (ఆస్తులు) | రిజర్వ్ ధర (రూ.లక్షల్లో) | ఈఎండి (రిజర్వ్ ధరలో 5%) (రూ.లక్షల్లో) |
|---|---|---|---|
| లాట్ 1 | మొత్తంగా కార్పొరేట్ డెటార్ (గోయింగ్ కన్‌సర్న్ ప్రాతిపదికన) | 3249.54 | 162.48 |
| | **లాట్-2లోని బ్లాకుల వివరాలు** | | |
| క్ర.సం. | వివరణ (ఆస్తులు) | రిజర్వ్ ధర (రూ.లక్షల్లో) | ఈఎండి (రిజర్వ్ ధరలో 5%)(రూ.లక్షల్లో) |
| బ్లాక్ 1 | **మైనింగ్ లీజు భూమి-** కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో సర్వే నెం.552 మరియు 573 (18.269946ఎన్ మరియు 79.32707ఇ) లోని 1.80 హెక్టార్ల విస్తీర్ణంలోగల కలర్ గ్రానైట్ కోసం లీజుకు తీసుకున్న క్వారీ. | 276.22 | 13.81 |
| బ్లాక్ 2 | **మైనింగ్ లీజు భూమి-**కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో సర్వే నెం.499పి మరియు 551లోని 3.33 హెక్టార్ల విస్తీర్ణంలోగల కలర్ గ్రానైట్ కోసం లీజుకు తీసుకున్న క్వారీ. | 513.14 | 25.66 |
| బ్లాక్ 3 | **మైనింగ్ లీజు భూమి-** క్వారీని కలర్ గ్రానైట్ కోసం లీజుకు ఇది క్వారీలు 4.929 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి, మైనింగ్ అధికారి, బెర్హంపూర్, ఒడిశా రాష్ట్రం నుండి లీజుకు తీసుకున్నారు, గ్రామాలు బబన్‌పూర్ (నెం.186) మరియు పితాంబ్‌పూర్ (నెం.230) సంతోష్‌పూర్ పోస్ట్, పత్రపూర్ తహశీల్, ఒడిశా జిల్లా, గంజాం జిల్లా పిన్: 760104)లో కలదు. | 859.59 | 42.98 |
| బ్లాక్ 4 | బాబన్‌పూర్ గ్రామం, పాతపూర్ తాహసిల్, జిల్లా గంజాం, ఒడిషాలోని ఖాతా నెం.159/7 మరియు వివిధ ఒడిశా రాష్ట్రానికి చెందిన ఖాతా సంఖ్యలు (ఎసి. 6.886 డిసెంబరు)లో **ఫ్రీహోల్డ్ ల్యాండ్.** | 210.77 | 10.54 |
| బ్లాక్ 5 | చెమబరంబాక్కం గ్రామం, పూనమల్లె తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడులోని సర్వే నెం.184/1ఏ1 లోని 2.43 ఎకరాల **ఫ్రీహోల్డ్ భూమి.** | 849.07 | 42.45 |
| బ్లాక్ 6 | మజిగామ్ గ్రామం & మౌజా, తహసిల్ కోసిని, జిల్లా గంజాం, బెర్హమూర్, ఒడిషా (ఎక.2.130 డిఇసి)లోని సర్వే నెం.లు 119, 130, 155, 169, 181, 352 వివిధ ఖాతా నెం.లలోని ప్లాట్ నెం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840తో **ఫ్యాక్టరీ బిల్డింగ్‌తో కూడిన ఫ్రీహోల్డ్ భూమి.** | 128.40 | 6.42 |
| బ్లాక్ 7 | **ప్లాంట్ మరియు మెషినరీ ఇక్కడ ఉంది: ఎ)** కలర్ గ్రానైట్ క్వారీల కోసం క్వారీ లీజు విస్తరించింది ఇది 4.929 హెక్టార్ల విస్తీర్ణం, మైనింగ్ అధికారి నుండి లీజుకు తీసుకోబడింది, ఇది బెర్హంపూర్, ఒడిషా రాష్ట్రం బబన్‌పూర్ గ్రామాలలో (నెం.186) మరియు సంతోష్‌పూర్ పోస్ట్, పత్రాపూర్‌లోని పితాంబ్‌పూర్ (నెం.230), తహాసిల్, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం (పిన్: 760104) **బి)** బాబన్‌పూర్ గ్రామం, పాతపూర్ తహసిల్, జిల్లా గంజాం ఒడిషా, ఖట్టా నెం.159/7 మరియు వివిధ ఖట్టా నెం.లు (ఎసి 6.886 డిసెంబరు) ఒడిషా రాష్ట్రంలో కలదు. **సి)** మజిగామ్ గ్రామం & మౌజా, తహశిల్ కోసిని, జిల్లా గంజాం, బెర్హమూర్, ఒడిషా (ఎక.2.130 డిఇసి)లోని సర్వే నెం.లు 119, 130, 155, 169, 181, 352 భూమి & వివిధ ఖాతా నెం.లలోని భూమి & ఫ్యాక్టరీ బిల్డింగ్ ప్లాట్ నెం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840 లో గలదు. | 76.88 | 3.84 |
| బ్లాక్ 8 | **స్టాక్ / ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లను / క్వారీలోని బ్లాక్‌లు/ రాళ్లు కలిగియున్నది.** **ఎ)** కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.553 లోగల 1.44 హెక్టార్ల విస్తీర్ణంలోని కలర్ గ్రానైట్ కొరకు క్వారీ లీజు. **బి)** కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ తెలంగాణ రాష్ట్రంలో సర్వే నెం.552 మరియు 573 (18.269946ఎన్ మరియు 79.32 707ఇ) లోని 1.80 హెక్టార్ల మేరకు కలర్ గ్రానైట్ కోసం క్వారీ లీజు. **సి)** కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ తెలంగాణ రాష్ట్రంలో సర్వే నెం.499పి మరియు 551 లోని 3.33 హెక్టార్ల విస్తీర్ణంలో గల కలర్ గ్రానైట్ కోసం క్వారీ లీజు. | 271.79 | 13.59 |
| బ్లాక్ 9 | **స్టాక్/ ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లు/క్వారీలోని బ్లాక్‌లు/రాళ్లు కలిగియున్నది.** **ఎ)** కలర్ గ్రానైట్ క్వారీల కోసం క్వారీ లీజు 4.929 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి, ఇది మైనింగ్ ఆఫీసర్ నుండి బెర్హంపూర్, ఒడిశా రాష్ట్రం బబన్‌పూర్ (నెం 186) మరియు పితాంబ్‌పూర్ (నెం.230) గ్రామాలలో లీజుకు తీసుకోబడింది. సంతోష్‌పూర్ పోస్ట్, పత్రపూర్ తహశీల్, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం (పిన్: 760104)లో కలదు. **బి)** బాబన్‌పూర్ గ్రామం, పతాపూర్ తహసిల్, జిల్లా గంజం, ఒడిషా, ఖాతా నెం.159/7 మరియు వివిధా ఖాతా నెం.లు (ఎక 6.886 డిఇసి), ఒడిషా రాష్ట్రంలో కలదు. | 45.33 | 2.27 |
| బ్లాక్ 10 | **స్టాక్/ ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లు/బ్లాకులు/ రాళ్లను కలిగి ఉంటుంది)** హనకడపురా గ్రామం, కనకపుర తాలూకా, రామనగర జిల్లా, కర్ణాటక-562117 | 18.35 | 0.92 |

బిడ్డరుదారులు వివరణాత్మక నియమ& నిబంధనలు మరియు ఇ-వేలం ప్రక్రియ మెమోరాండంను చూడవచ్చు, వీటిని freeworldliquidation@gmail.com వద్ద దిగువ సంతకందారుకు ఇమెయిల్ చేయడం ద్వారా పొందవచ్చు మరియు అమ్మకపు వేలం నోటీసు కోసం www.ibbi.gov.in ని కూడా సందర్శించవచ్చు. బిడ్డరుదారులు శ్రీ.సుధాన్షు పాండే, మొబైల్ నెం.+91-9821916190ని కూడా సంప్రదించవచ్చు. ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఐబిబిఐ) ఆదేశించిన వెబ్‌సైట్: https://ibbi.baanknet.com/eauction-ibbi ను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్‌గా ఉపయోగించారు. ఆస్తుల అమ్మకాన్ని ఇ- వెబ్‌సైట్: https://ibbi.baanknet.com/eauction-ibbi లో కల్పించిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా విక్రేత తరపున నిర్వహించబడును మరియు చేపట్టబడును.
నిర్ణీత బిడ్డరుదారులు వర్తించే మేరకు సెక్షన్ 29 ఏ కింద ఎటువంటి అనర్హతకు గురికావడం లేదని హామీ ఇవ్వాలి మరియు ఏ దశలోనైనా అనర్హులుగా తేలితే, డిపాజిట్ చేసిన డబ్బును జప్తు చేయబడును.
అత్యధిక బిడ్డర్‌ను ప్రకటించిన 3 రోజుల్లోపు, లిక్విడేటర్ తగిన శ్రద్ధ వహించి, అత్యధిక బిడ్డర్ యొక్క అర్హతను ధృవీకరిస్తారు. అత్యధిక బిడ్డరుదారు అనర్హులుగా తేలితే, లిక్విడేటర్, ఎస్‌సిసితో సంప్రదించి, తదుపరి అత్యధిక బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించవచ్చు.
అమ్మకాన్ని ముగించడానికి విజయవంతమైన బిడ్డర్ ద్వారా రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర వర్తించే పన్నులు/ ఛార్జీలు అదనంగా చెల్లించాలి. లిక్విడేటర్ ద్వారా అమ్మకపు ధృవీకరణ పత్రం జారీచేయబడిన తేదీనాటికి, ప్రస్తుత ఆపరేషనల్ ఆస్తులు మరియు లయబిలిటీస్ ఇ-వేలం ప్రక్రియ పత్రాల నిబంధనలు మరియు షరతులకు లోబడి గోయింగ్ కన్‌సర్న్‌గా విక్రయించబడుతున్న కార్పొరేట్ డేటార్‌లో భాగంగా బదిలీ చేయబడతాయి/ బదిలీ చేయబడినట్లు పరిగణించబడతాయి. కంపెనీ ఆస్తులు, ఏవైనా భారాలు, ఆస్తుల టైటిల్ మరియు క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ ఆస్తులను ప్రభావితంచేసేవి మొదలైనవాటి గురించి బిడ్డర్(లు) స్వయంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి మరియు ఆస్తులు/ఆస్తులను వారి స్వంత ఖర్చుతో తనిఖీ చేయాలి.
వర్తించే విధంగా వడ్డీ, ఛార్జీలు లేదా పన్నులతో పాటు బిడ్ ధరను విజయవంతమైన బిడ్డర్ ఇ-వేలం అమ్మకపు ప్రక్రియ మెమోరాండంలో నిర్దేశించిన వ్యవధిలోపు పూర్తి చేయాలి మరియు అలా చేయడంలో విఫలమైతే డిపాజిట్ చేసిన మొత్తాలను జప్తు చేయడం మరియు అమ్మకాన్ని రద్దు చేయడంతో సహా శిక్షా చర్యలకు అతను బాధ్యత వహిస్తాడు. ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 31ఏ(1)(హెచ్) ప్రకారం, అనగా వాటాదారుల సంప్రదింపుల కమిటీతో సంప్రదించి, లిక్విడేటర్ తొంభై రోజులకు మించి సహేతుకమైన కాలానికి చెల్లింపు వ్యవధిని పొడిగించడాన్ని పరిగణించవచ్చు.
ఈ ఆహ్వానం నిర్ణీతబిడ్డర్లను ఆహ్వానించడానికి ఉద్దేశించబడింది మరియు అమ్మకాన్ని అమలు చేయడానికి లిక్విడేటర్ లేదా కార్పొరేట్ డైటార్ వైపు నుండి ఎలాంటి బంధన బాధ్యతను సృష్టించదు. లిక్విడేటర్‌కు ఏవైనా లేదా అన్ని ఆఫర్(లు)/ బిడ్‌లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా ఇ-వేలాన్ని వాయిదా వేయడానికి/ వాయిదా వేయడానికి/ రద్దు చేయడానికి లేదా ఏ దశలోనైనా వేలం ప్రక్రియ నుండి ఏదైనా ఆస్తి లేదా దాని భాగాన్ని ఉపసంహరించుకోవడానికి లేదా ఆసక్తిగల పార్టీ / పొటెన్షియల్ ఇన్వెస్టర్ / బిడ్డర్‌ను ఎటువంటి బాధ్యత లేకుండా అనర్హులుగా ప్రకటించడానికి పూర్తి హక్కు ఉంది. అమ్మకపు నోటీసులోని ఏదైనా సవరణ https://ibbi.baanknet.com/eauction-ibbi వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది. బిడ్డర్లందరూ దయచేసి వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా సందర్శించాలని అభ్యర్థించడమైనది.

సం/-
ఎం జి చంద్రశేఖరన్
లిక్విడేటర్ ఆఫ్ ఫ్రీవరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో)
IBBI Regn. No.: No: IBBI/IPA-003/00337/2021-2022/13620 - ఏఎఫ్ఏ 30.06.2026 వరకు చెల్లుతుంది.
సంప్రదించు చిరునామా: 31-ఇ, బికెసి సెంటర్, లక్ష్మి ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూ లింక్ రోడ్, అంధేరి (వెస్ట్), ముంబయి-400 053

ప్రదేశం: ముంబయి
తేదీ: 15.07.2025


# సమస్యలపై కదంతొక్కిన గీతకార్మికులు

మోకులు ధరించి నిరసన తెలుపుతున్న గీత కార్మికులు

**ప్రజాశక్తి - భీమవరం**

ఎపి కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో భీమవరం కలెక్టరేట్ వద్ద చేపట్టిన 'కలెక్టర్‌కు చెబుదాం రండి' కార్యక్రమానికి సోమవారం వందలాది మంది గీత కార్మికులు తరలొచ్చారు. మోకులు, ముస్తాదులు ధరించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ ఆందోళనకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి హాజరై సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. తాగడానికి సరైన తాగునీరు లేదుగానీ బెల్ట్‌షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతోందన్నా ప్రభుత్వ విధానాల వల్ల గీత వృత్తి మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. కల్లును కాఫీలా, పానీయంలా, తాటి బెల్లం వంటి ఉత్పత్తులను తయారు చేసి గీత వృత్తిని కేరళ ప్రభుత్వం కాపాడుతోందన్నారు. మన రాష్ట్రంలో మాత్రం ఈ వృత్తి లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన ఎక్సైజ్ పాలసీలో గీత కార్మికులను ఆదుకునే విధానాలను రూపొందించాలని కోరారు. రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి చొరవ తీసుకొని ముఖ్యమంత్రితో కల్లుగీత కార్మిక సంఘం నాయకులను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ప్రభుత్వాధికారులు విఫలమవుతున్నారన్నారు. తాటి చెట్లపై హక్కును గీత కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆగస్టులో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి, నేతలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్‌లో రాష్ట్రానికి 5 అవార్డులు

- మంత్రి నారాయణ

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో:** స్వచ్ఛ భారత్‌లో ఈ ఏడాది ఇచ్చే అవార్డుల్లో రాష్ట్రానికి ఐదు అవార్డులు వచ్చాయని మంత్రి నారాయణ తెలిపారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ, గుంటూరు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లకు స్వచ్ఛ సూపర్‌లీగ్, స్పెషల్ కేటగిరి కింద విశాఖపట్నం, స్టేట్ లెవెల్ అవార్డుకు రాజమండ్రిని ఎంపిక చేశారని తెలిపారు. వాటికోసం కష్టపడిన అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లోనూ మరిన్ని అవార్డులు పొందాలని సిఎం సూచించారని వివరించారు. మున్సిపాలిటీల్లో ప్రజలు కోరుకునేది తాగడానికి మంచినీరు, చెత్త నిర్వహణ మంత్రి పేర్కొన్నారు. చెత్త నిర్వహణ సరిగ్గా లేకపోతే రోగాలు వచ్చేందుకు ఆస్కారం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. 2014-19 మధ్యలో చెత్త నిర్వహణకు 10 ప్లాంట్లు అనుమతిస్తే 2 ప్లాంట్లు పూర్తి చేశారని తెలిపారు. ఎనిమిది ప్లాంట్లను ఇప్పుడు ప్రారంభించాలని సిఎం చెప్పారన్నారు. వాటిల్లో నెల్లూరు, కాకినాడ అవార్డు చేశామని, కర్నూలు, కడప త్వరలో టెండర్లు పూర్తి చేస్తామన్నారు. గుంటూరులో 1,400 టన్నుల చెత్త నిర్వహణకు ప్లాంటు పెట్టామని, ప్రస్తుతం అది చెత్తను స్వీకరించే స్థితి దాటిపోయిందని అన్నారు. దీంతో కృష్ణా జిల్లాలో ఒక ప్లాంటు పెడతామని అన్నారు. తిరుపతిలోనూ పెడతామని వివరించారు. 6,500 టన్నుల చెత్త వేస్ట్ ఎనర్జీ ప్లాంటు ద్వారా విద్యుదుత్పత్తి తయారవుతుందని వివరించారు. అలాగే చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ వంటివి ప్రధానంగా తీసుకున్నామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో తయారయ్యే చెత్తను నిర్వహించడమే ఈ ఏడాది అత్యంత కీలకంగా తీసుకున్నామని చెప్పారు.

సిఐటియులో చేరిన కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ

## సిఐటియులో చేరిన గరివిడి ఫేకర్ పర్మినెంట్ కార్మికులు

**ప్రజాశక్తి-గరివిడి రూరల్**

విజయనగరం జిల్లా గరివిడి ఫేకర్‌లో 2021 ఫిబ్రవరిలో పర్మినెంటైన 116 మంది కార్మికులు నేటి వరకు స్వతంత్ర సంఘంగా ఉండి సిఐటియు అనుబంధ సంఘమైన ఫేకర్ కార్మిక సంఘంలో చేరారు. ఫేకర్ గేటు ఎదురుగా కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ, టివి రమణ, ఫేకర్ కార్మిక సంఘం నాయకులు ఎ గౌరినాయుడు, జె విశ్వనాథరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ ఫేకర్ యాజమాన్యం 2023 నవంబర్‌లో 100 శాతం లే ఆఫ్ చేసిందని, నేటి వరకు తెరవలేదని అన్నారు. ఫలితంగా గడిచిన 20 నెలలుగా లే ఆఫ్ వేతనాలతో (సగం జీతాలతో) బతకటానికి కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులు మరింత దుర్భరమైన పరిస్థితి అనుభవిస్తున్నారని అన్నారు. ఫేకర్‌లో ఉపాధిని నమ్ముకొని బతుకుతున్న వీరంతా ఫేకర్‌ను ఎప్పుడు తెరుస్తారా అని ఎదురు చూస్తున్నారని, యాజమాన్యం వెంటనే పరిశ్రమను తెరిచి వీధిన పడిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని కార్మికులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా టివి రమణ, అధ్యక్షులుగా జె విశ్వనాథరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎ గౌరినాయుడు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ విజయ్ కృష్ణ, ఉపాధ్యక్షులుగా కె రామారావు, సిహెచ్ కూర్మారావు, సహాయ కార్యదర్శులుగా పి లక్మణ, కె అప్పారావు, కోశాధికారిగా ఎస్ రామునాయుడు, కమిటీ సభ్యులుగా ఎస్ సత్యం, ఎ కృష్ణమూర్తి, పి రమణ, వి గౌరి ఎన్నికయ్యారు.

ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

# హైడ్రో పవర్ ప్రాజెక్టులు వద్దు

- గిరిజనుల భారీ ర్యాలీ

**ప్రజాశక్తి- అనంతగిరి (అల్లూరి జిల్లా)**

గిరిజనులకు నష్టం చేకూర్చే హైడ్రో పవర్ ప్రాజెక్టులను ఏజెన్సీలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయొద్దంటూ అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గుమ్మకోట నాన్ షెడ్యూల్డ్ పంచాయతీ ప్రజలు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గుమ్మకోట గ్రామం నుంచి భీమవరం గ్రామ శివారు వరకూ నాలుగు కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించారు. గుమ్మకోట, చిప్పపల్లి, దెబ్బలపాడు, గుజ్జలి, బురద గెడ్డ ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు. వారినుద్దేశించి సర్పంచ్ పి.అప్పారావు. మాజీ ఎంపిటిసి సభ్యులు కొండమ్మ మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు వల్ల వేలాది ఎకరాల తమ పచ్చని పొలాలు కలుషితమై తమ జీవనాధారం కోల్పోతామని, పంచాయతీలోని పలు గ్రామాలను ఖాళీ చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జీడి, పనస, మామిడి, ఉసిరి తోటలు దెబ్బతింటాయన్నారు. ఇప్పటికే తాటిపూడి, ఆంధ్ర, రైవాడ జలాశయాలతో ముంపునకు గురైన గ్రామాల వారికి నేటికీ ఉపాధి కల్పించలేదని, నష్టపరిహారం చెల్లించలేదని గుర్తు చేశారు. పంచాయతీని బలవంతంగా ఖాళీ చేయాలని అధికారులు ఆదేశిస్తే ఆత్మహత్యలే శరణ్యమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్.కన్నయ్య, పెరుమాళ్ల అప్పలస్వామి, పెరుమాళ్ల మహేష్ పాల్గొన్నారు.

## ఆ నలుగురు ఉద్యోగులనూ తొలగించాలని సూచిస్తాం

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**ప్రజాశక్తి- కాకినాడ**

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురు ల్యాబ్ సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించేలా ప్రభుత్వానికి సూచిస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తెలిపారు. సోమవారం ఆమె కాకినాడలోని రంగరాయ కళాశాలను సందర్శించారు. కళాశాలలో లైంగిక వేధింపులకు గురైన విద్యార్థులతో ఏకాంతంగా మాట్లాడారు. వారి పట్ల జరిగిన అకృత్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఇలాంటి ఘటనల నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఆర్‌ఎంసి పారామెడికల్ విద్యార్థినులపై జరిగిన దురాగతాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరమన్నారు. కళాశాలలో పనిచేస్తున్న ల్యాబ్ అసిస్టెంట్, ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు లైంగిక వేధింపులకు గురి చేశారని, జిజిహెచ్‌కు వచ్చే మహిళా రోగుల పట్ల కూడా అసభ్యకరంగా ప్రవర్తించేవారని విద్యార్థినులు తనకు వివరించారని తెలిపారు. నిందితులు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారన్నారు. బాధితుల్లో మైనర్లు కూడా ఉన్నందున దోషులపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారని తెలిపారు. అనంతరం ఆమె కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలోని 'సఖీ వన్ స్టాప్ సెంటర్'ను సందర్శించారు. శైలజ వెంట జెసి రాహుల్ మీనా, అడిషనల్ ఎస్‌పి దేవరాజ్ పాటిల్, ఆర్‌ఎంసి ప్రిన్సిపల్ ఎ.విష్ణువర్ధన్, జిజిహెచ్ సూపరింటెండెంట్ ఎస్.లావణ్యకుమారి ఉన్నారు.

# వేటగాడి మంచి మనసు

సూర్యుడు పడమర దిక్కు అప్పుడే కొండల వెనుకకు జారుకుంటున్నాడు. ఆ ముదురుతున్న చీకట్లో దట్టమైన అడవిలో ఒక వేటగాడు అలసిపోయి నడుస్తున్నాడు. అతడి పేరు సోముడు. ఆ రోజు ఉదయం నుండి అడవిలో ఎంత తిరిగినా, ఒక్క జంతువు కూడా అతనకి వేటలో దొరకలేదు. కడుపు నిండా ఆకలి, మనసు నిండా నిరాశ. ఈ రోజు వేట దొరకకపోతే, ఇంట్లో ఎదురుచూస్తున్న చిన్న పిల్లలు ఆకలితో పడుకోవాల్సి వస్తుంది. ఆ ఆలోచన సోముడి గుండెను మెలిపెట్టింది.

కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్న సోముడికి, దూరంగా ఒక పెద్ద చెట్టు కనిపించింది. ఆ చెట్టుపై నుండి ఏదో కిచకిచమంటూ శబ్దం వినిపించింది. ఆశగా అటు చూశాడు. అక్కడ ఒక పావురం గూడు కట్టుకొని ఉంది. దానిలో రెక్కలు కూడా రాని కొన్ని పావురం పిల్లలున్నాయి. వాటి తల్లి పక్కనే ఉండి, వాటిని రెక్కల కింద దాచుకుంటూ ఉంది.

సోముడి కళ్ళల్లో ఒక్కసారిగా మెరుపు. 'ఆహా! ఇదే మంచి అవకాశం!' అనుకున్నాడు. మెల్లగా చెట్టు ఎక్కడం మొదలుపెట్టాడు. ఆకలితో ఉన్న రాముడికి ఆ పావురం పిల్లలు రుచికరమైన భోజనంగా కనిపించాయి. పైకి ఎక్కుతుండగా, పావురం తల్లి వేటగాడిని చూసింది. దాని గుండె వేగంగా కొట్టుకుంది. భయంతో రెక్కలు కొట్టుకుంటూ, తన పిల్లలను రక్షించుకోవడానికి నానా ప్రయత్నం చేసింది. కళ్ళల్లో నీళ్ళు నిండిపోయాయి. 'దయచేసి నా పిల్లల్ని వదిలేయ్. వాటికి ఇంకా రెక్కలు కూడా రాలేదు' అన్నట్లుగా దీనంగా చూసింది.

ఆ తల్లి పావురం అరుపులు, దాని కళ్ళల్లోని నిస్సహాయత సోముడి గుండెను తాకాయి. తన కడుపులో ఆకలి మంట అప్పుడే చల్లారినట్లయింది. తన పిల్లల కోసం అది పడుతున్న ఆరాటం సోముడి మనసును కదిలించింది. వేటగాడైనా, అతడిలోనూ మంచితనం, మానవత్వం ఉంది.

'వద్దు! వీటిని చంపకూడదు!' అనుకున్నాడు సోముడు. మెల్లగా చెట్టు దిగడం మొదలుపెట్టాడు. పావురం తల్లి ఆశ్చర్యంగా చూసింది. ఆ వేటగాడు వాటికి హాని చేయకుండానే వెళ్ళిపోవడం చూసి, దాని కళ్ళల్లో కృతజ్ఞత నిండింది. సోముడు ఆ రోజు వేట లేకుండానే ఇంటికి తిరిగి వెళ్ళాడు. అతడి చేతిలో ఏమీ లేకపోయినా, గుండె నిండా ఏదో తెలియని తృప్తి, సంతోషం. ఆ రాత్రి తన పిల్లలు ఆకలితో ఉన్నా కూడా, సోముడి మనసు ప్రశాంతంగా నిద్రపోయింది.

**- అడ్డూరి వెంకటరమణ,**
**91822 28179.**

## 'ట్టు' పట్టు పదాలు

చెట్టుది పెట్టే
గుణమది బాలా!
గట్టుది రక్షణ
గుణమది బాలా!
పిట్టది ఎగిరే
గుణమది బాలా!
పొట్టది ఆకలి
గుణమది బాలా!
మట్టిది పండే
గుణమది బాలా!
కట్టెది కాలే
గుణమది బాలా!
తెట్టుది తేలే
గుణమది బాలా!
కట్టుది కాచే
గుణమది బాలా!
చట్టుది నేర్చే
గుణమది బాలా!
తిట్టుది దూషణ
గుణమది బాలా!
జుట్టుది నల్లని
గుణమది బాలా!
జట్టు కట్ట మీ
గుణమది బాలా!

**- కిలపర్తి దాలినాయుడు**

## నేను గీసిన బొమ్మ

**సి. గగన,**
**9వ తరగతి,**
**భాష్యం హైస్కూలు,**
**సంకల్ బాగ్,**
**కర్నూలు.**

**పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com**

**ఈ తరం వారికి అసలు పరిచయం లేని నటి బి.సరోజాదేవి. పాత తరం ప్రేక్షకులకు మాత్రం ఆమె ఓ కలల రాణి. తెలుగు చిత్రసీమలో అలనాటి తారామణుల్లో తనకంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకున్న ఈ నటి ముద్దు ముద్దు మాటలతో, తేనెలూరే పలుకులతో విలక్షణంగా కనిపించేవారు. అందం, అభినయం ఒకే పాత్రలో పోసినట్లు ఉండే సరోజాదేవి పరభాషా నటి అంటే ఎవరూ నమ్మరు. అంతలా తెలుగువారి ఆదరాభిమానాలు ఆమె సంపాదించుకున్నారు .**

# అభినయ సరస్వతి..

**'పెళ్లిసందడి' (1959)లో తెలుగులో తొలి అవకాశం వచ్చినా, దీనికంటే ముందు పాండురంగ మహత్యం, భూకైలాస్ ముందుగా విడుదలై గుర్తింపునిచ్చాయి. సీతారామ కల్యాణం (1961), జగదేకవీరుని కథ (1961), శ్రీకృష్ణార్జున యుద్ధం (1963), దాగుడు మూతలు (1964), ఆత్మబలం (1964), శకుంతల (1966), దానవీర శూర కర్ణ (1978), అల్లుడు దిద్దిన కాపురం (1991) వంటి పలు తెలుగు సినిమాల్లో ఆమె నటించారు.**

**చిటచిట చినుకులు పడుతూ ఉంటే..**
**(ఆత్మబలం) (తెలుగు చిత్రాల్లో మొట్టమొదటి వర్షం డ్యూయెట్ సాంగ్ ఇదే.)**
**జలకాలాటలలో... ఏమి హాయిలే హల..(జగదేకవీరుడు కథ)**
**వాన కాదు వానా కాదు వరదారాజా..(భాగ్యచక్రం)**
**రేపంటి.. రూపం కంటి..(మంచీ చెడు)**
**మనసు పరిమళించినే.. (శ్రీకృష్ణార్జున యుద్ధం)**
**వంటి అనేక హిట్ సాంగ్స్‌లో సరోజాదేవి అభినయం చూస్తూ ప్రేక్షకులు మైమరిచిపోయేవారు.**

1950వ దశాబ్దం.. సావిత్రి, జమున, కృష్ణకుమారి, భానుమతి వంటి అనేక మంది తెలుగు మహా నటీమణులు రాజ్యమేలుతున్న కాలం. అలాంటి వారి పక్కన 1955లో చిత్రరంగంలో ప్రవేశించి, పరభాషా నటిగా స్టార్ హీరోలతో నటించడం అంత ఆషామాషీ కాదు. కానీ సరోజాదేవి దాన్ని సాధ్యం చేసి చూపించారు. 13 ఏళ్లకే చిత్రరంగం ప్రవేశం చేసిన ఆమె మొదటి చిత్రం కన్నడ సినిమా 'మహాకవి కాళిదాసు'. తొలి రెండేళ్ళ అతిథి పాత్రల్లో మెరిసినా 1957 నుండి ఆమె వెనక్కి తిరిగి చూసుకోలేదు. 3 దశాబ్దాల పాటు ప్రధాన పాత్రల్లో అలరించారు. కెరియర్‌లో దాదాపు 200 చిత్రాల్లో నటిస్తే వాటిలో 161 చిత్రాల్లో ప్రధాన పాత్రలే అంటే నమ్మశక్యం కాదు.

నాలుగు భాషల్లో సూపర్‌స్టార్ నటులతో స్క్రీన్ షేర్ చేసుకున్న ఆమె రోజుకు 20 గంటలు, మూడు షిఫ్టులు పనిచేసేవారు. ఒకేసారి రెండు భాషల్లో ఒకే పాత్ర, ఇద్దరు వేర్వేరు నటులతో నటించి మెప్పించారు. సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాలన్నింటిలో తనదైన నటనతో అభిమానులను సొంతం చేసుకున్నారు. పౌరాణికాల్లో సుభద్ర, మండోదరి, శకుంతల, సీత పాత్రలు ఆమెకు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయి.

తెలుగులో ఎన్‌టిఆర్, ఎఎన్‌ఆర్ సరసన, కన్నడలో రాజ్‌కుమార్, హిందీలో శశికుమార్, తమిళంలో ఎంజిఆర్, శివాజీగణేశన్ వంటి దిగ్గజ నటీనటులతో స్క్రీన్ పంచుకున్న ఆమెని అందానికి నిర్వచనంగా చెప్పేవారు. అభినయ సరస్వతి ఆమెకున్న మరోపేరు.

ఆంధ్రా క్లియోపాత్రా, ఆంధ్రా ఎలిజబెత్ టేలర్ అని అభిమానులు ప్రేమగా పిలుచుకునేవారు. ఎంజిఆర్‌తో ఏకబిగిన 26 సినిమాలు (1958 నుండి 67 వరకు) చేశారు. శివాజీ గణేశన్‌తో 22 సినిమాలో నటించారు.

**గాసిప్స్ లేని ఏకైక హీరోయిన్..**

గాసిప్ లేకుండా సినీ జీవితం కొనసాగించిన ఏకైక హీరోయిన్‌గా ఇండస్ట్రీలో ఆమెకి పేరుంది. చతుర్భాషా నటిగా పేరొందిన సరోజాదేవి తమిళం ఒక్కదాంట్లోనే 90 చిత్రాలు చేశారు. 1959లో జెమినీ గణేష్ సరసన 'కళ్యాణ పరిసు' చిత్రంలో నటించారు. ఆ సినిమా ఘన విజయం ఆమెని తెలుగు చిత్రసీమకి మరింత దగ్గర చేసింది. 'అదే చిత్రం 'పెళ్లి సందడి' పేరుతో విడుదలై మంచి విజయం సాధించింది. మొదటి హిందీ చిత్రం 'పైఘమ్'.

1960 నుండి ఏడేళ్ల పాటు ఏడాదికి 10 సినిమాలు తగ్గకుండా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా వెలుగొందారు. ఆమె సమకాలీనుల్లో ఎవరూ ఈ మైలురాయిని దాటలేదని కచ్చితంగా చెప్పొచ్చు. నాలుగు భాషల్లో టాప్ హీరోల సరసన, అత్యధిక రెమ్యునరేషన్ తీసుకున్న ఏకైక నటి కూడా ఈమెనే.

**టామ్ బాయ్‌గా..**

బి.సరోజాదేవి అని అందరికి సుపరిచితమైన ఆమె పూర్తి పేరు బెంగుళూరు సరోజాదేవి. ఊరి పేరునే ఇంటిపేరుగా చేసుకుని చలామణి అయిన నటి బహుశా సరోజాదేవినే అయ్యుంటారు. బెంగుళూరులో పుట్టిన సరోజాదేవి తండ్రి బైరప్ప పోలీసు శాఖలో ఉద్యోగి. తల్లి రుద్రమ్మ గృహిణి. ముగ్గురు ఆడబిడ్డల తరువాత పుట్టిన నాలుగో బిడ్డ సరోజాదేవి. 1938 జనవరి 7న జన్మించారు. నలుగురు ఆడపిల్లలని సాకడం కష్టమని, సరోజాదేవిని దత్తత ఇచ్చేయమని తాత చెప్పినా, తన తండ్రి 'నలుగురు బిడ్డలను పెంచడం మాకు భారం కాదులే' అని నచ్చచెప్పినట్లు ఆమె ఒక సందర్భంలో చెప్పారు. కాన్వెంట్ స్కూలుకి క్రాఫ్, నిక్కరు, చొక్కా వేసుకుని వెళ్లిన బాల్యం ఆమెది. మిషనరీ స్కూల్లో చదువుకోవడం వల్ల పెద్దయ్యాక నన్‌గా మారిపోయి సేవ చేయాలనుకున్నట్లు ఆమె చాలా ఇంటర్వ్యూల్లో చెప్పారు.

**సినిమాలంటే అసలు ఆసక్తి లేదు..**

చిన్నప్పటి నుండి సరోజాదేవికి సినిమాలంటే అసలు ఆసక్తి వుండేది కాదు. అయితే గ్రాంఫోన్‌లో వచ్చే సినిమా పాటలు పాడడం ఆమెకి అలవాటు. తన ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు కొన్ని రోజులు ఆమెతో వీణ సాధన చేయించారు. ఒకసారి పోలీసు అధికారుల సమావేశానికి పాటల ప్రోగ్రామ్ పెట్టినప్పుడు తండ్రి ప్రోత్సాహంతో సరోజాదేవి పాట పాడారు. హిందీ 'అనార్కలీ' చిత్రంలోని 'హే జిందగీ' పాటను ఆమె పాడిన తీరు చూసి తెగ ముచ్చటపడిపోయిన కన్నడ గాయకుడు, నటుడు అయిన హొన్నప్ప భాగవతార్ సరోజ ఇంటిని వెతుక్కుంటూ వెళ్లి మరీ ఆమెకి సినిమాలో అవకాశం ఇచ్చారు. అలా కన్నడలో 'మహాకవి కాళిదాసు' చిత్రం ఆమె మొదటి తెరంగేట్రం. అసలు సినిమాలంటే ఇష్టపడని 13 ఏళ్ల పిల్ల ఆ చిత్రంలో 'విద్యాధరి' అనే పెద్ద పాత్రను పోషించి తన నటనతో ఔరా అనిపించారు.

**సినిమానే జీవితంగా..**

సినిమాలంటేనే ఇష్టపడని సరోజాదేవి, ఆ తరువాత కాలంలో నటన పట్ల ఎంత మక్కువని పెంచుకున్నారో.. నటనని ఎంత నిబద్ధతగా చేయాలని తపించారో ఈ ఉదాహరణ చూస్తే సరిపోతుంది.

తెలుగు, కన్నడ భాషల్లో ఒకేసారి చిత్రీకరణ జరుపుకున్న 'అమరశిల్పి జక్కన్న' చిత్రంలో సరోజాదేవి నర్తకి పాత్రను పోషించారు. అందులో నటనకి గాను అప్పటి కర్నాటక ముఖ్యమంత్రి నిజ లింగప్ప సరోజాదేవికి 'అభినయ సరస్వతి' అన్న బిరుదుని ఇచ్చారు. ఆ బిరుదుని అందుకున్న ఆమె, కొన్ని నెలల పాటు వల్లూరు రామయ్య పిళ్లై దగ్గర భరతనాట్యంలో శిక్షణ తీసుకున్నారు. 'బిరుదుకి న్యాయం చేకూర్చలంటే ఇక నుండి డ్యాన్స్‌పై మరింత పట్టు సాధించాల'ని అనుకున్నట్లు ఆమె ఒక సందర్భంలో చెప్పారు.

**ఇంజినీర్‌తో పెళ్లి..**

1967లో ఇంజినీర్ శ్రీహర్షతో ఆమె వివాహమైంది. సూపర్‌స్టార్‌గా కొనసాగుతున్న సరోజదేవిని పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్న హర్ష 'మనస్సాక్షికి విరుద్ధంగా ఏ పనీ చేయొద్ద'ని పెళ్లికి ముందే చెప్పినట్లు ఆమె ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. భర్త ఇచ్చిన ప్రోత్సాహంతో పెళ్లి తరువాత కూడా ఆమె కెరియర్ కొనసాగించారు. 1986-87 మధ్య శ్రీహర్ష అనారోగ్యానికి గురై మరణించారు. ఆ షాక్ నుండి సరోజాదేవి కొన్నేళ్లపాటు కోలుకోలేదు. '20 సంవత్సరాల భర్త సాంగత్యం 5వ తరగతి వరకే చదివిన నన్ను ఎంతో తీర్చిదిద్దింది. ఆర్థిక విషయాలపై పట్టు సాధించడం, మనుషులను అర్థం చేసుకుని మసలుకోవడం ఆయన నేర్పిన పాఠాలే' అని ఒకానొక సందర్భంలో ఆమె భర్తని గుర్తుచేసుకున్నారు.


భర్త శ్రీహర్షతో సరోజాదేవి

పెళ్లికి ముందు వరకు అమ్మ చాటు బిడ్డగా ఎదిగిన సరోజాదేవి జీవితంలో విషాదాలు ఒకదాని తరువాత ఒకటి వరుసకట్టాయి. అమ్మ, భర్త చనిపోయి, పిల్లలే జీవితంగా గడుపుతున్న ఆమె ముగ్గురు సంతానంలో పెద్ద కూతురు భువనేశ్వరి మైగ్రేన్‌తో చిన్నవయసులోనే చనిపోయారు.

**సేవా కార్యక్రమాల్లో..**

అమ్మ, భర్త, బిడ్డ జ్ఞాపకార్థం ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు. అమ్మ పుట్టిన దశవర ఊరిలో ప్రైమరీ, సెకండరీ గ్రేడ్ పాఠశాలలను నిర్మించారు. బెంగుళూరు యూనివర్శిటీలో మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించారు. ట్రస్ట్ పెట్టి మరీ సేవలను విస్తృతం చేసిన గుణం ఆమెది.

**అవార్డులు.. రివార్డులు..**

1969లో పద్మశ్రీ, 1992లో పద్మభూషణ్ పురస్కారాలు ఆమెకి అందాయి. 1997లో జాతీయ చలనచిత్రోత్సవానికి మొట్టమొదటి మహిళా చైర్మన్‌గా నియమితులయ్యారు. పలు చిత్ర స్టూడియోస్‌లో కీలక పదవులు కొనసాగించారు.

# శరవేగంగా బందరు పోర్టు

- వచ్చే ఏడాది నవంబర్‌కు సిద్ధం
- ఇప్పటికే 49 శాతం పనులు పూర్తి

**ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి**

ఎట్టకేలకు మచిలీపట్నం ఓడరేవు త్వరలో అందుబాటులోకి రానుంది. వచ్చే ఏడాది నవంబర్ నాటికి ఫేజ్-1 పూర్తిచేయాలన్న ధ్యేయంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దాదాపు రెండు దశాబ్దాల తరువాత ఈ పోర్టుకు మోక్షం కలగనుంది. గ్రీన్‌ఫీల్డ్ పోర్టుగా సరుకు రవాణాకు ఎంతో కీలకంగా మారుతుందని పోర్టు అధికారులు చెబుతున్నారు. ఈ పోర్టు వల్ల రాష్ట్రానికే కాకుండా తెలంగాణకు కూడా ఎంతో మేలు కలగనుంది. గతంలో ఆంగ్లేయులు తమ అవసరాలకు ఓడరేవును నిర్మించుకున్నారు. ఆ తరువాత ఈ పోర్టులో రాకపోకలు దాదాపుగా నిలిచిపోయాయనే చెప్పొచ్చు. అయితే 2007 నుంచి ఈ ఓడరేవును కొత్తగా భారీ స్థాయిలో నిర్మించాలని ప్రభుత్వం భావించింది. ముందుగా మైటాస్ సంస్థకు ఈ బాధ్యతలు అప్పగించినప్పటికీ అనేక కారణాలతో పనులు ముందుకు సాగలేదు. ఆ తరువాత నవయుగ సంస్థకు నిర్మాణ బాధ్యతలు అప్పగించగా, గత ప్రభుత్వం ఆ టెండర్లను రద్దు చేసి కొత్తగా టెండర్లను ఆహ్వానించింది. చివరకు 2020లో మెగా ఇంజినీరింగ్ సంస్థకు టెండర్లు ఖరారు చేయగా, 2023లో పనులను ప్రారంభించారు. మొత్తం రూ.5,155 కోట్లతో పోర్టుకు టెండర్ ఖరారు చేయగా, అందులో భూసేకరణ, ఇతర పాలనా వ్యయం పోను పోర్టు నిర్మాణానికి రూ.3,670 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. మొత్తం 35 మిలియన్ టన్నుల సామర్థ్యంతో తొలి దశను నిర్మిస్తుండగా, భవిష్యత్తులో 116 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచే అవకాశాలున్నాయి.

తొలి దశలో నాలుగు బెర్తులతో పనులు చేపట్టగా, వాటి నిర్మాణ పనులు కూడా కొలిక్కి వస్తున్నాయి. బ్రేక్‌వాటర్, డ్రెడ్జింగ్ పనులు కూడా శరవేగంతో సాగుతున్నాయి. భారీ యంత్రాలతో జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు త్వరలోనే పూర్తవుతాయని, అధికారులు చెబుతున్నారు. మూడు కార్గో బెర్తులు, ఒక కోల్ బెర్త్ కలిపి పనులు నిర్వహిస్తున్నారు.

పోర్టు నిర్మాణ పనులను వివరిస్తున్న డిప్యూటీ జీఎస్ రాఘవేంద్ర

**వేగంగా డ్రెడ్జింగ్ పనులు : తులసీదాస్**

నౌకలు నిలిచేందుకు వీలుగా డ్రెడ్జింగ్ పనులు వేగంగా సాగుతున్నాయి. మొత్తం మీద 24 మిలియన్ క్యూబిక్ మీటర్ల డ్రెడ్జింగ్ నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 11.5 మిలియన్ క్యూబిక్ మీటర్ల పనులు జరిగినట్లు ప్రాజెక్టు మేనేజర్ జి తులసీదాస్ చెప్పారు. 17 మీటర్ల లోతుకు ఈ డ్రెడ్జింగ్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రాజెక్టుల వివరాలను వివరిస్తూ అప్రోచ్ ఛానల్‌ను నవంబర్ నుంచి ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. మొత్తం 49 శాతం పనులు పూర్తికాగా, అందులో 40 శాతం ఆన్ షోర్ పనులు, 85 శాతం గ్రౌండ్ పనులు, 50 శాతం భౌగోళిక అభివృద్ధి పనులు జరిగినట్లు వెల్లడించారు.

**బొగ్గు రవాణాకు ప్రయోజనాలు**

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు కావాల్సిన బొగ్గు రవాణాకు ఈ ఓడరేవు మేలు కలిగిస్తుంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక బెర్త్ కూడా నిర్మిస్తున్నారు. దీనికి అదనంగా ఎరువుల రవాణా, సిమెంట్, బైరటీస్, ఎడిబుల్ ఆయిల్, వ్యవసాయ ఉత్పత్తులు, ఇతర సరుకులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే సరుకును నిల్వ చేసేందుకు భారీ స్థాయిలో వేర్ హౌసింగ్ గోదాముల నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి దగ్గరలో ఉండే ఓడరేవు ఇదే కావడంతో ఆ రాష్ట్రానికి కూడా మేలు కలగనుందని అధికారులు చెబుతున్నారు.

**అదనంగా మరో 12 బెర్తులు**

ముందుగా నాలుగు బెర్తుల నిర్మాణమే జరుగుతుండగా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మరో 12 బెర్తులకు కూడా స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. రానున్న కాలంలో సరుకు రవాణా పెరిగితే అదనపు బెర్తుల నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే సుమారు 1,923 ఎకరాలను వినియోగిస్తుండగా, భవిష్యత్తులో అవసరాలకు మరో 1,700 ఎకరాలను కూడా సిద్ధం చేసుకుంటున్నారు.

## జడేజా పోరాడినా
# టీమిండియాకు తప్పని నిరాశ

- లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓటమి
- 2-1 ఆధిక్యతలో ఇంగ్లండ్

**లండన్:** లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 193పరుగుల ఛేదనలో భాగంగా 82 పరుగులకే 7వికెట్లు కోల్పోయి ఓటమి కోరల్లో నిలిచిన టీమిండియాకు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆపద్బాంధవుడిగా నిలిచాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సాయంతో ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ క్రమంలో ఆచి తూచి ఆడుతూ.. కొద్ది కొద్దిగా లక్ష్యాన్ని కుదిస్తూ.. ఒక్కో పరుగు జతచేస్తూ వచ్చాడు. కానీ అభిమానుల మదిలో ఎక్కడో నిరాశ.. జడేజా లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సాయంతో 8వ వికెట్‌కు 30 పరుగులు, 9వ వికెట్‌కు 35పరుగులు, చివరి వికెట్‌కు 33పరుగులు జతచేసిన తీరు అమోఘం. టీమిండియా విజయానికి 23 పరుగుల దగ్గర్లో ఉండగా ఇంగ్లండ్ స్పిన్నర్ బషీర్ వేసిన బంతి సిరాజ్ ఆడగా.. ఆ బంతి మైదానంలో దొర్లుతూ వెళ్లి బెల్‌ను గిరాటేయడంతో భారత అభిమానుల్లో నిరాశ.. ఇంగ్లండ్ ఆటగాళ్లలో సంబరాలు మిన్నంటాయి. ఛేదనలో భాగంగా రవీంద్ర జడేజా (61నాటౌట్), కేఎల్ రాహుల్ (39) మినహా ఎవరూ రాణించలేదు. జడేజా బుమ్రా, సిరాజ్‌తో కలిసి టీమిండియాను గెలిపించేందుకు కష్టపడ్డా అతని శ్రమ అంతా వృథా అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్-ఇంగ్లండ్ జట్లు 387పరుగులకు ఆలౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 192 పరుగులకు కుప్పకూలింది. దీంతో టీమిండియాకు 193 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ నిర్దేశించగా... భారత జట్టు కేవలం 170 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. ఈ గెలుపుతో ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో 2-1 తేడాతో ఆధిక్యంలో నిలువగా.. నాలుగో టెస్ట్ ఈ నెల 23 నుంచి మాంచెస్టర్‌లో ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరుగనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బెన్ స్టోక్స్‌కు దక్కింది.

**స్కోర్‌బోర్డు...**

**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 387పరుగులు**
**ఇండియా తొలి ఇన్నింగ్స్ : 387పరుగులు**
**ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ : 192పరుగులు**

**ఇండియా రెండో ఇన్నింగ్స్ :** జైస్వాల్ (సి)స్మిత్ (బి)ఆర్చర్ 0, కెఎల్ రాహుల్ (ఎల్‌బి)స్టోక్స్ 39, కరణ్ సాయర్ (ఎల్‌బి) కర్సే 14, గిల్ (ఎల్‌బి)కర్సే 6, ఆకాశ్ దీప్ (బి)స్టోక్స్ 1, పంత్ (బి)ఆర్చర్ 9, జడేజా (నాటౌట్) 61, సుందర్ (సి అండ్ బి)ఆర్చర్ 0, నితీశ్ రెడ్డి (సి)స్మిత్ (బి)వోక్స్ 13, బుమ్రా (సి)కుక్ (బి)స్టోక్స్ 5, సిరాజ్ (బి)బషీర్ 4, అదనం 18. (74.5ఓవర్లలో ఆలౌట్) 170పరుగులు.

**వికెట్ల పతనం:** 1/5, 2/41, 3/53, 4/58, 5/71, 6/81, 7/82, 8/112, 9/147, 10/170

**బౌలింగ్స్ :** వోక్స్ 12-5-21-1, ఆర్చర్ 16-1-55-3, స్టోక్స్ 24-4-48-3, కర్సే 16-2-30-2, రూట్ 1-0-1-0, బషీర్ 5.5-1-6-1.

# అవినాష్, గిరినాథ్‌కు అత్యధిక ధర

- ఆల్ రౌండర్స్‌కు డిమాండ్
- ముగిసిన ఎపిఎల్ సీజన్-4 వేలం

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ(విశాఖపట్నం)**

ఆంధ్ర ప్రిమియర్ లీగ్(ఎపిఎల్) సీజన్-4 కోసం సోమవారం విశాఖలో నిర్వహించిన ఆటగాళ్ల వేలంలో ఆల్ రౌండర్లను దక్కించుకొనేందుకు ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. వైజాగ్‌లోని ఎసిఎ-విడిసిఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆగస్టు 8 నుండి 23 వరకు జరిగే ఎపిఎల్ సీజన్ 4 కోసం సోమవారం విశాఖ నగరంలోని ఒక హోటల్‌లో ఆటగాళ్ల వేలం ప్రక్రియ నిర్వహించారు. వేలంలో రాయల్స్ ఆఫ్ రాయలసీమ (అక్షర ఎంటర్ ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), భీమవరం బుల్స్ (మార్లిన్ గ్లోబల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్), సింహాద్రి వైజాగ్ లయన్స్ (స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), తుంగభద్ర వారియర్స్ (విజేత సూపర్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్), విజయవాడ సన్‌షైనర్స్ (మైత్రి మూవీ మేకర్స్), కాకినాడ కింగ్స్ (ఆర్‌కె.స్పోర్ట్స్), అమరావతి రాయల్స్ (అపర్ణా మెరైన్ ఎక్స్‌పోర్ట్స్) పోటీ పడ్డాయి. ఈ వేలంలో దాదాపు 520 మంది క్రీడాకారులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ప్రతి జట్టు 18 మంది నుంచి గరిష్టంగా 20 మంది ప్లేయర్లను కొనుగోలు చేసేందుకు రూ.45 లక్షలు నగదుతో వేలం రేసులో నిలిచాయి. ఎపిఎల్ సీజన్-4లో మార్కీ ప్లేయర్లుగా అందుబాటులో ఉన్న పైలా అవినాష్‌ను రాయల్స్ ఆఫ్ రాయలసీమ రూ.11.05 లక్షలకు, పి.గిరినాథ్ రెడ్డిని రాయలసీమ రాయల్స్ రూ.10.05 లక్షలకు, పివి.సత్యనారాయణరాజును భీమవరం బుల్స్ రూ.9.80 లక్షలకు అత్యధిక ధర చెల్లించి దక్కించుకున్నాయి.

అవినాశ్(రూ.11.5లక్షలు)

గిరినాథ్(రూ.10.5లక్షలు)

**ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకున్న ఆటగాళ్లు**

ఈ వేలానికి ముందే ఏడు జట్లు మొత్తంగా ఎనిమిది మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వారిలో జి.హనుమ విహారి (రూ.10 లక్షలు-అమరావతి రాయల్స్), అశ్విన్ హెబ్బర్ (రూ.10 లక్షలు -విజయవాడ సన్ షైనర్స్), షైక్ రషీద్ (రూ.10 లక్షలు- రాయల్స్ ఆఫ్ రాయలసీమ), సిహెచ్.స్టీఫెన్ (రూ.7 లక్షలు -తుంగభద్ర వారియర్స్), కెవి.శశికాంత్ (రూ.5లక్షలు -తుంగభద్ర వారియర్స్), రికీ భుయ్ (రూ.10.26 లక్షలు -సింహాద్రి వైజాగ్ లయన్స్), కెఎస్.భరత్ (రూ.10 లక్షలు -కాకినాడ కింగ్స్), కె.నితీష్ కుమార్ రెడ్డి (రూ.10 లక్షలు-భీమవరం బుల్స్) వున్నారు.

# కోట శ్రీనివాసరావుకు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంతాపం

ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతి విచారకరమని, తెలుగు సినీ రంగానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఎఎం రత్నం, ప్రధాన కార్యదర్శి జె.వి.మోహన్‌గౌడ్ తీవ్ర సంతాపం తెలిపారు. తెలుగుతోపాటు, తమిళం, హిందీ, కన్నడ చిత్రాల్లో కూడా నటించి వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారని వారు పేర్కొన్నారు. నట జీవితంలో తొమ్మిది 'నంది' పురస్కారాలు కైవసం చేసుకున్నారనీ, నాలుగు దశాబ్దాల పాటు సినీ, నాటక రంగాలకు ఆయన విశేష సేవ చేశారని గుర్తుచేశారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో మధురమైన పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వత ముద్ర వేసుకున్నారన్నారు. ఛాంబర్ ఉపాధ్యక్షులు పి.విజయ వర్మ, కోశాధికారి ఎం.శ్రీనాథరావు, జాయింట్ సెక్రటరీ జంగా చైతన్య, ఎన్ఎస్ మూర్తి కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్ ఠాగూర్ బాబు, పిడిఆర్ ప్రసాద్‌రెడ్డి, రవీంద్ర గోపాల, వింజమూరి మధు, మిత్తాన ఈశ్వరరావు, ఉప్పల వెంకట్రావు, వరప్రసాద్, మేనగ శ్రీను సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు. కథానాయకుడు బాందేపురపు మూర్తి, దర్శకుడు అమ్మా రమేష్, నిర్మాత రావి సౌజన్య, క్యారెక్టర్ ఆర్టిస్టులు వీరంకి వెంకట నరసింహారావు, రంగనాయకులు పోలిదాసు కోట శ్రీనివాసరావు సేవలను గుర్తుచేశారు.



**84వ జయంతి స్మరణ**
నా భర్త గారు సూరా హనుమంతరావు గారి
84వ జయంతి స్మరణ
మీ జ్ఞాపకాలు మాకు మరపురానివి, మరువలేనివి..
మీ రూపము సదా చిరస్మరణీయం...
మీకు మా దివ్యనీరాజనాలు....
కీ॥శే॥ సూరా హనుమంతరావు గారు
Superintendent (Retd)
Chief Engineering Office
R & B Dept, Erramanzil, Hyderabad
జననం : 15-7-1941 మరణం : 22-3-2018
ఇట్లు మీ భార్య సూరా జానకీదేవి
మీ ఏకైక కుమారుడు సూరా కల్యాణ చక్రవర్తి M.A.LL.B
మీ తమ్ముడు - మరదలు
సూరా ఆదినారాయణ - సూరా రంగవల్లి
మరియు బంధుమిత్రులు



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68